ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 206 పేజీలు: 10+4 వెల: 6.50

హత్యాచారం కేసులో మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు 5లో

కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు సిబిఐకి అనుమతి

## మారిన సంక్షేమ పథకాల పేర్లు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాలకు ఉన్న పేర్లను మారుస్తూ వస్తోంది. ఇప్పటికే పలు పథకాల పేర్లు మారిపోగా తాజాగా రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో అమలు చేస్తున్న ఆరు పథకాల పేర్లలో మార్పులు చేర్పులు చేసింది ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 1అమ్మఒడి పథకానికి తల్లికి వందనంగా పేరు మార్పు చేసిన ప్రభుత్వం 2విద్యాకానుక పథకానికి సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్రగా పేరు మార్చింది. 3.గోరుముద్ద పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా పేరు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 4.పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమానికి మన బడి-మన భవిష్యత్ పేరిట కొత్త పేరు పెట్టారు. 5 స్వేచ్ఛపథకానికి బాలికా రక్షగా పేరు మా ర్పు చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొంది. 6జగనన్న ఆణిముత్యాలు పథకానికి అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారం కింద పేరు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా కొన్నిపథకాల పేర్లు మారుస్తూ రాగా తాజా గామరో ఆరుపథకాలు ఆ జాబితాలో చేరాయి.


2లో
శుక్రవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ ఆత్మీయ ఆలింగనం దృశ్యం

## ఉక్రెయిన్, రష్యా శాంతికి కదలండి

### భారత్ చేయూత ఇస్తుంది: ప్రధాని మోడీ

### కీవ్‌లో జెలెన్‌స్కీతో చర్చలు

# అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు

### వచ్చే ఐదేళ్లలో 17,500 కి.మీ రహదారి నిర్మాణం

### ఉపాధి హామీ దినసరి వేతనం పెంపు

### స్వచ్ఛాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

### స్వర్ణవానపల్లి గ్రామసభలో సిఎం చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్త_ంగా ఉన్న 13,226 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆ మేరకు శుక్రవారం గ్రామ సభలు నిర్వహించుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా స్వర్ణ వానపల్లి గ్రామ సభలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సింపుల్ గవర్నమెంట్, సింపుల్ గవరె ్నన్స్ విధానంలో పనిచేసే సాదాసీదా ప్రభుత్వం ఇది పేద ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఉపాధిహామీ పథకం నిధులతో 40/60 శాతం నిష్పత్తితో గ్రామాల అభివృద్ధి చేసుకునే దిశగా అడుగులు వేయడం జరుగుతోందన్నారు. 2014-19 రాష్ట్రంలో స్వర్ణ యుగమని, 2019-24 మధ్య చీకటి యుగమని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం నిధులతో 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి, తద్వారా 4500 కోట్ల రూపాయలతో పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో మన ప్రభుత్వం హయాంలో 40శాతం సిమెంటు రోడ్లు నిర్మించుకున్నామని, రాబోయే 5 ఏళ్ళల్లో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మిసా_్తమని, 17,500 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేపట్టం, 10వేల కిలో మీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం చేపట్ట_డం, 2500 కిలోమీటర్ల బిటి రహదారుల నిర్మాణం లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల ఇంకుడు గుంతలు నిర్మాణం, లక్షా యాభై వేల పశువుల షెడ్ల_ నిర్మాణం, ఉపాధిహామీ దినసరి వేతనం పెంచే దిశగా అడుగులు వేస్తామని, ప్రతీ ఇంటికి కొళాయి, గ్యాస్ కనెక్షన్, మరుగుదొడ్డి నిర్మించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ నా లక్ష్యం, మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 16,340 మంది యువతకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి ప్రోత్సాహకం పేదలను ప్రతీ నెలా 1వ తేదీన అధికారులు కలవాలని, పేదల ఇంటి వద్ద_నే పెన్షన్ల పంపిణీ చేశామని, వాలంటీర్‌లు లేకుంటా ఇంటింట పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా తొలిరోజే 99శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశామని చెప్పారు. నైపు ణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తు న్నామని తద్వారా యువతలోనూ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టనున్నామని చంద్రబాబు తెలిపారు.


శుక్రవారం స్వర్ణవానపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

### ఘన స్వాగతం

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టా_త్మకంగా చేపట్టి_న గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట >>2

# సీమలో 'స్కిల్' వర్సిటీ

### ప్రభుత్వ భూములు కాపాడేందుకు అవసరమైతే 'గూండా యాక్ట్'

### స్వయం పోషక పంచాయతీలే లక్ష్యం

### రైల్వేకోడూరును పండ్ల రాజధాని చేస్తా

### రాష్ట్రంలో గ్రామ సభలకు కోటి మంది

### మైసూరివారిపల్లె సభలో డి.సిఎం పవన్

**రాజంపేట అర్బన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ధైర్యం కోల్పోయిన సమాజంలో ప్రజాస్వామ్యం ఉండదు. ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్యానికి బలం. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఇక ప్రజాస్వామ్యం ఉండదేమో అన్న పరిస్థితిని ప్రజలు చూశారు. సేవ సన్నగిల్లిన సమాజంలో నారీ శక్తి రోడ్డుమీదికి వచ్చింది. యువత, నారీ శక్తే దేశానికి వెన్నెముకలు. అందుకే గ్రామ స్థాయి నుంచే చైతన్యం రావాలి. ఇక్కడే నాయకత్వం బలపడాలి. ఏమి కావాలో గ్రామ సభలో తీర్మానించాలి. గ్రామ పంచాయతీలే స్వయం పోషకాలుగా మారి అభివృద్ధిని సాధించాలి. అప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యమౌతుందని ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రజల అండదండలతోనే ఏ ప్రభుత్వం అయినా ఏమి చేసేందుకు అయినా సిద్ధ పడుతుంది. ప్రజలు బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా మారాలంటే బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. అందుకే కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీలుగా తీర్చి దిద్దాలని నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వ లక్షణాలు ప్రజాస్వామ్యానికి పట్టు కొమ్మలైన పంచాయతీల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడి అండదండలతోనే గ్రామ సభల్లో ప్రజలకు అవసరమైన వాటిని పరిష్కరించాలని నిర్ణయించామన్నారు. నిధులు లేకుండా గ్రామ సభలు ఎందుకు అంటారనే వైకాపా క్లాస్ వార్‌కు సమాధానం చెప్పేందుకే వారు కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.898కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల >>2





## మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ మంజూరు

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు,మాచర్ల మాజీ ఎంఎల్ఏ ఏపీ వైసీపీ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఎన్నికల రోజున పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసుతో పాటు పోలీసులపై దాడి కేసుల్లో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ సందర్భంగా పలు షరతులు విధించింది. రూ.50వేల విలువైన రెండు పూచికత్తులను సమర్పించాలని, పాస్ పోర్టును అప్పగించాలని, ప్రతివారం పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని ఆదేశించింది. >>2

# ఈ యేడాది 7లక్షల ఇళ్లు నిర్మిస్తాం

### మంత్రి కె.పార్థసారథి


పక్కా గృహాల లేఅవుట్లను పరిశీలిస్తున్నమంత్రి కె.పార్థసారథి

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న వంద రోజుల్లో 1.55 లక్షల ఇళ్ళు నిర్మించేందుకు చర్యలు. 2029నాటికీ ఇళ్లులేని ప్రతి పేదవానికి పక్కాగృహం నిర్మిస్తాం. కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు >>2

## రాష్ట్రంలో గోద్రెజ్ రూ.2,800 కోట్ల పెట్టుబడులు


గోద్రెజ్ ఎండీ నాదిర్‌తో సీఎం చంద్రబాబు

### సంస్థ ఎండి నాదిర్‌తో సిఎం చంద్రబాబు చర్చలు

### వివిధ పరిశ్రమల ఏర్పాటుకు గోద్రెజ్ సానుకూలం: సిఎం

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రూ.2800 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు గోద్రెజ్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసిందని, ఈ మేరకు కీలక చర్చలు జరిగాయని సీఎం చంద్రబాబు "ఎక్స్" వేదికలో పేర్కొన్నారు. తొలుత రూ.500 కోట్లు, మిగిలిన మొత్తాన్ని దశలవారీగా పెట్టుబడిగా పెట్ట నుందని తెలిపారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ ఎండీ నాదిర్ గోద్రెజ్ నేతృత్వంలోని బృందంతో సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలతో పాటు పలు అంశాలపై చర్చలు జరిగాయి. కేంద్ర ప్రాయోజిత పథకం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్-ఆయిల్ పామ్‌ను రాష్ట్రానికి వర్తింప చేయడంపై చర్చించాం. అమరావతి, విశాఖలో పురుగు మందుల తయారీ పరిశ్రమలు, రొయ్యల మేతపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన అంశాలపై చర్చించాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెంచేలా వ్యవసాయ ఆక్వా, రియల్‌ఎస్టేట్ రంగాల్లో ఉన్న అవకాశాలపై అభిప్రాయాలను పంచుకున్నాం అని సీఎం వెల్లడించారు. సమావేశానికి సంబందించిన ఫోటోలను ట్యాగ్ చేశారు. >>2

# జోగి రాజీవ్‌కు బెయిల్ మంజూరు

### జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై వచ్చే 3న తీర్పు

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌కు విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాజీవ్ అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు అంశంలో అనేక అవకతవకలకు,ఫోర్జరీ డాక్యుమెంటు సృష్టించడంతో పాటు ఆర్థిక అరాచకత్వానికి పాల్పడ్డారనే అభియోగాలున్నాయి.ఈ కేసులో ఆయనను ఏసీబీ ఇటీవల అరెస్ట్‌చేసింది.ప్రస్తుతం ఆయన విజయవాడజిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఈ నేపథ్యంలో రాజీవ్‌కు ఏసీబీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. ఇక రాజీవ్ తండ్రి మాజీ మంత్రి జోగి రమేష్ సీఎం >>2

## ప్రభుత్వ వైఫల్యం వల్లే వరుస ప్రమాదాలు

### బాధితులకు అండగా ఉంటాం

### అనకాపల్లిలో చికిత్సపొందుతున్న ఫార్మా బాధితులను పరామర్శించిన మాజీ సిఎం జగన్


శుక్రవారం అనకాపల్లి ఆసుపత్రిలో ఫార్మా బాధితులను పరామర్శిస్తున్న మాజీ సిఎం జగన్

**అనకాపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీరుతో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అనకాపల్లి ఉషా ప్రేమ్ ఆసుపత్రిలో అచ్చుతాపురం, ఫార్మా కంపెనీలో జరిగినప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. భాదితులకు తమ పార్టీ అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ వైఫల్యం కారణంగా కంపెనీ >>2

## టాప్ 5లో చంద్రబాబు

### దేశవ్యాప్త జనాదరణ అధికంగా గల సిఎం

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా జనాదరణ కలిగిన టాప్-5 ముఖ్యమంత్రుల జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి స్థానం దక్కింది. 'మూడ్ ఆఫ్ ది నేషన్'పేరుతో ఇండియా టుడే- సీ ఓటర్ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఈజాబితాలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు నాలుగవస్థానం దక్కింది. అత్యంత జనాదరణ పొందిన సీఎంగా ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తొలి స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్, మూడో స్థానంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఉన్నారు. సీఎంగా బాధ్యతలను చేపట్టిన రెండునెలల సమయంలోనే దేశంలోని ఐదుగురు అగ్రశ్రేణి సిఎంల జాబితాలోకి చంద్రబాబు వచ్చారు.

## రూ.4,500 కోట్లతో స్వర్ణ గ్రామ పంచాయతీలు

### మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 13326 గ్రామపంచాయతీలను రూ.4500 కోట్ల వ్యయంతో స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారిశాఖ మంత్రివర్యులు కొలు రవీంద్ర పేర్కొన్నారు.శుక్ర >>2


గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

## ప్రశ్నపత్రాలు లీకైతే కఠిన చర్యలు

### మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉంచాలని రాష్ట్రవిద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.పాఠశాల విద్యఉన్నతాధికారులతో మంత్రిలోకేష్ ఉండవల్లిన >>2


శుక్రవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్



పోలెండ్ నుంచి రైలులో వచ్చిన ప్రధాని మోడీకి కీవ్ స్టేషన్ వద్ద ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ఉక్రెయిన్, రష్యా శాంతికి కదలండి

**కీవ్, ఆగస్టు 23:** ఉక్రెయిన్ రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్యమార్గాల్లోనే పరిష్కరించుకోవాలని భారత్ వైఖరిని ప్రధానిమోడీ స్పష్టం చేసారు. ఇరుదేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఇందుకోసం అన్నివిధాలా సాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని వెల్లడించారు యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధానిమోడీ ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భాగస్వామ్య పక్షాలమధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించింది. మోడీ వెంట విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తోపాటు జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోవల్ కూడాఉన్నారు. ఉక్రెయిన్‌లో సాధ్యమైనంత సత్వరమే శాంతిని నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మోడీ స్పష్టంచేసారని తెలిపారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ఆహార ఇంధనభద్రతతోపాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురునేతలు సుదీర్ఘంగా చర్చించినట్లు విదేశాంగమంత్రి తెలిపారు. మరోవైపు గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యం కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరిందని విదేశాంగమంత్రి తెలిపారు. సమస్య పరిష్కారం కోసం ఇరుపక్షాలు పరస్పరం చర్చించుకోవాల్సిన అవసరం ఉందని భారత్ తన అభిప్రాయం చెప్పిందని జైశంకర్‌అన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకునేందుకు ఇరువురునేతలు తమ సంసిద్ధతను వ్యక్తంచేసారని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జులైలో మోడీ జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీకి వివరించారని అన్నారు.

**రెండుదేశాలమధ్య నాలుగు ఒప్పందాలు**

జెలెన్‌స్కీతో భేటీ క్రమంలో భారత్ ఉక్రెయిన్‌ల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. వ్యవసాయం, ఆరోగ్యం, సంస్కృతి, మానవతా సాయం అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలతోపాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య అంశాలపై ఇరువురునేతలమధ్య చర్చలు జరిగాయని యుద్ధానికి సంబంధించే ఎక్కువ మాట్లాడుకోవడంజరిగిందనివిదేశాంగశాఖ వెల్లడించింది.

# 10 గంటలు రైలుప్రయాణం

**కీవ్, ఆగస్టు 23:** పోలండ్‌లోపర్యటన ముగించిన ప్రధానిమోడీ అత్యంత భద్రతతో కూడిన ప్రత్యేక రైలులో సుమారు 10గంటలపాటు ప్రయాణించి కీవ్‌కు చేరుకున్నారు. కీవ్‌లోని భారత సంతతి ప్రజలు రైల్వేస్టేషన్‌వద్దమోడీకి భారత పతాకాలు చేతబూని స్వాగతం పలి కారు. ఉక్రెయిన్‌లోని ఇస్కాన్ బృందసభ్యులు కూడా మోడీ పర్యటనకు హాజరయ్యారు. అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మోడీకి స్వాగతం పలికారు. వారిద్దరూ ఆత్మీయ ఆలింగనంచేసుకున్నారు. 1991లో సోవియట్ యూనియన్‌నుంచి విడిపోయి ఉక్రెయిన్‌గా ఏర్పడితన తర్వాత భారత ప్రధాని ఆ దేశం సందర్శించడం ఇదే తొలిసారి. జెలెన్‌స్కీ స్వాగతం పలికి మోడీని తమ అధ్యక్షభవనం లోకి తోడ్కొని వెళ్లారు. తర్వాత చిన్నారుల గౌరవార్థం నిర్మించిన డాక్యుమెంటరీని జెలెన్ స్కీతో కలిసి ప్రధానిమోడీ వీక్షించారు. అలాగే రాజధాని నగరం క్యీవ్‌లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రధాని నివాళులర్పించారు. ఈసందర్భంగా భారత సంతతికి చెందిన కుటుంబాలు ప్రధాని మోడీతో కరచాలనంచేసేందుకు పోటీపడ్డారు. తమతమ మొబైల్ కెమేరాల్లోప్రధానితో విడియోలు తీసుకున్నారు. పోలెండ్‌నుంచి రెయిల్ ఫోర్స్ వన్‌లో ప్రధాని మోడీ కీవ్‌కు చేరారు. పదిగంటలపాటు ఆయన రైలులోప్రయాణించారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 23/08/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 078924
2nd Prize Rs.7000/- 80983
3rd Prize Rs.3500/-
06642 17958 19695 42016 46023
47429 56934 64012 76424 96133
4th Prize Rs.200/-
1481 1849 4332 4884 5850
6600 7377 8313 8654 9345
5th Prize Rs.100/-
0136 1355 1686 3716 4109
4695 4905 5464 5975 9351
6th Prize Rs.50/-
0137 1811 3613 4397 6332 8094
0315 1862 3617 4442 6366 8221
0421 2068 3661 4501 6417 8285
0480 2365 3775 4640 6541 8747
0522 2390 3848 4691 6547 8884
0663 2440 3859 4762 6645 9120
0669 2753 3948 5189 6669 9153
0766 2758 4059 5321 6721 9228
0771 2894 4084 5389 6793 9494
0800 2921 4124 5646 7038 9602
0847 2922 4201 5716 7052 9609
1015 2928 4212 5803 7363 9689
1194 2968 4273 5853 7535 9707
1418 3012 4274 5897 7767 9808
1428 3065 4296 5993 7793 9880
1541 3075 4324 6268 7901
1678 3126 4369 6329 8026

**SINGAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 915718
2nd Prize Rs.7000/- 50896
3rd Prize Rs.3500/-
00653 01171 08202 15181 24720
25052 34847 49701 57499 86103
4th Prize Rs.200/-
1810 2005 2916 4839 4947
5047 7388 7703 8691 9819
5th Prize Rs.100/-
2017 2765 3790 4775 6725
6831 7614 7804 9191 9198
6th Prize Rs.50/-
0048 1481 2697 4449 6248 8819
0170 1533 2971 4632 6306 8830
0231 1645 3010 4737 6553 8860
0331 1685 3031 4783 6566 8975
0388 1795 3051 4923 7620 9053
0448 1869 3224 4980 7808 9091
0496 1894 3558 5089 7924 9254
0526 1908 3587 5155 8058 9310
0709 1921 3773 5178 8099 9338
0792 1962 3801 5278 8140 9375
0864 2063 3884 5328 8258 9520
1045 2123 3909 5329 8316 9629
1129 2156 4073 5375 8351 9767
1196 2208 4087 5395 8389 9848
1202 2253 4101 5401 8439 9940
1228 2264 4106 5748 8568
1462 2377 4292 5865 8811

**KUIL SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 934175
2nd Prize Rs.7000/- 30640
3rd Prize Rs.3500/-
02146 14061 26209 29305 48183
52184 75933 87514 88302 95376
4th Prize Rs.200/-
0367 2481 3733 4362 4779
4879 5453 8753 8970 9141
5th Prize Rs.100/-
1483 1771 2271 2858 4158
6135 6362 8856 8868 9341
6th Prize Rs.50/-
0072 1336 2994 4377 6437 8415
0281 1411 3014 4503 6456 8516
0326 1751 3125 4557 6723 8571
0383 1839 3126 4661 6733 8583
0498 1876 3177 4678 6762 8632
0511 1901 3299 4921 6835 8641
0783 2045 3319 5191 7237 8780
0928 2059 3345 5304 7404 8894
0954 2087 3370 5331 7534 8921
0957 2243 3411 5440 7768 8996
1012 2253 3487 5932 7839 9268
1039 2306 3512 5970 7928 9286
1163 2368 3568 6064 7957 9428
1182 2648 3715 6082 7967 9512
1238 2650 3968 6218 7981 9660
1252 2719 4043 6230 8046
1316 2874 4206 6333 8055

**ROSA SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 425961
2nd Prize Rs.7000/- 21837
3rd Prize Rs.3500/-
12280 24801 27373 43772 63443
67569 67895 79618 91142 93603
4th Prize Rs.200/-
0469 1160 1295 1727 2747
2884 3134 4316 6075 9148
5th Prize Rs.100/-
2781 3243 3273 6035 6442
6648 7266 8218 9013 9609
6th Prize Rs.50/-
0039 1663 3399 5723 7051 8543
0138 1722 3427 5765 7067 8574
0232 1745 3583 5784 7147 8745
0311 1751 3645 5788 7292 8976
0365 1775 3807 5919 7441 9027
0428 1815 4282 5922 7670 9075
0763 1822 4431 6090 7697 9155
0816 1919 4563 6132 7706 9307
0866 1931 4600 6165 7767 9451
1043 2005 4610 6183 7814 9483
1121 2367 4887 6306 8057 9489
1172 2701 4891 6393 8078 9532
1240 2725 4981 6400 8119 9629
1399 2780 5126 6454 8294 9702
1547 2943 5268 6721 8367 9867
1561 3216 5341 6761 8431
1581 3334 5349 6954 8506

**DEAR SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 542737
2nd Prize Rs.7000/- 90975
3rd Prize Rs.3500/-
03939 09380 20066 40325 43034
47641 53851 67795 83908 86461
4th Prize Rs.200/-
2779 2792 3623 4746 5062
5524 5958 7462 7963 9507
5th Prize Rs.100/-
4467 4706 5355 5649 5947
6078 6251 8337 9182 9989
6th Prize Rs.50/-
0629 1986 4126 5232 7199 8726
0633 1992 4191 5245 7205 8746
0689 2238 4300 5349 7442 8759
0804 2291 4392 5358 7478 8768
1093 2321 4404 5455 7643 8794
1096 2346 4548 5680 7664 8855
1115 2588 4622 5713 7668 8952
1118 2677 4698 5790 7743 9173
1268 2705 4826 5817 8005 9273
1435 2961 4835 6148 8040 9418
1557 3196 5015 6215 8078 9740
1609 3211 5023 6369 8151 9797
1638 3348 5042 6662 8230 9934
1654 3507 5082 6715 8253 9956
1731 3543 5113 6755 8280 9983
1789 3736 5132 6822 8658
1860 4088 5231 7178 8677

**THANGAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 118664
2nd Prize Rs.7000/- 86036
3rd Prize Rs.3500/-
10399 10531 16232 31137 32244
32780 33408 57813 67500 86948
4th Prize Rs.200/-
0008 0177 2475 4648 5022
5039 5332 5995 6231 6937
5th Prize Rs.100/-
0022 0289 0310 1354 4256
4356 5225 5913 8999 9362
6th Prize Rs.50/-
0084 1797 3334 5322 7326 8470
0285 1818 3374 5419 7408 8722
0314 1929 3460 5547 7421 8960
0371 2124 3463 5729 7610 8965
0731 2157 3708 5738 7685 8990
1002 2275 3934 5816 7756 9007
1061 2432 3952 6053 7802 9011
1103 2457 4038 6355 7841 9104
1168 2497 4053 6640 7862 9318
1276 2546 4191 6728 7939 9342
1324 2641 4628 6871 7973 9409
1405 2710 4671 7045 8053 9652
1453 2758 4806 7071 8106 9720
1460 2874 4849 7109 8113 9887
1512 2934 4908 7133 8174 9935
1522 3225 4951 7205 8188
1597 3308 5237 7248 8428

## THE GOVERNMENT OF BODOLAND
Results of 23/08/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 264543
2nd Prize Rs.7000/- 20232
3rd Prize Rs.3500/-
07746 25969 27360 40026 46765
53820 58829 79729 85770 96282
4th Prize Rs.200/-
1964 2336 4511 4652 4764
6188 7754 8290 9472 9563
5th Prize Rs.100/-
1172 3137 4534 5024 5468
7221 7529 8266 8861 9930
6th Prize Rs.50/-
0020 2087 3858 5181 6754 8355
0055 2191 3866 5184 6790 8380
0093 2200 3939 5278 7190 8382
0154 2258 4176 5364 7194 8708
0581 2507 4224 5513 7248 8870
0762 2639 4308 5568 7297 8902
0816 2809 4381 5862 7298 8996
0831 2854 4454 5863 7451 9115
0852 2990 4725 6097 7484 9130
0979 3056 4749 6375 7625 9212
1027 3088 4785 6449 7627 9288
1086 3144 4802 6483 8138 9503
1228 3269 4903 6656 8151 9634
1311 3415 4923 6709 8154 9702
1525 3530 4962 6712 8187 9913
1640 3670 5061 6713 8335
1693 3677 5089 6747 8342

**NALLANERAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 579223
2nd Prize Rs.7000/- 86190
3rd Prize Rs.3500/-
14050 19174 45794 52032 65199
73345 76661 83728 88843 99045
4th Prize Rs.200/-
1179 1203 1789 2825 5309
6199 6260 6371 6444 6841
5th Prize Rs.100/-
1207 1905 2690 2766 3012
6848 7098 8845 9221 9331
6th Prize Rs.50/-
0167 1342 2984 4614 6741 8754
0354 1362 3089 4769 6964 8847
0373 1378 3182 4798 7017 8848
0389 1462 3261 4829 7104 8994
0429 1784 3292 4977 7291 9295
0478 1921 3548 5125 7446 9339
0644 1955 3710 5616 7679 9522
0672 2023 3763 5664 7707 9556
0688 2074 3776 5687 8025 9615
0699 2197 3799 5764 8052 9662
0857 2302 3818 5858 8063 9791
0943 2407 3884 5877 8141 9796
0963 2499 3992 5898 8158 9855
1011 2704 4165 6017 8217 9869
1018 2710 4249 6570 8417 9943
1247 2871 4443 6615 8654
1322 2941 4551 6692 8706

**KUMARAN SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 927596
2nd Prize Rs.7000/- 03415
3rd Prize Rs.3500/-
09928 11580 18045 22010 28354
41278 48226 48300 53095 79952
4th Prize Rs.200/-
0133 1535 4737 4743 4777
5291 6004 6506 7155 9177
5th Prize Rs.100/-
0490 6109 6866 7003 7921
8186 9056 9227 9510 9604
6th Prize Rs.50/-
0073 1712 3526 5293 7116 8457
0116 1809 3650 5333 7194 8493
0253 1812 3711 5579 7234 8594
0404 1930 4539 5665 7239 8782
0489 2023 4600 5678 7292 8790
0732 2057 4611 5737 7370 8821
0854 2165 4674 5758 7405 8914
0890 2172 4692 5788 7466 9048
1249 2176 4711 5799 7590 9075
1268 2303 4712 6009 7637 9094
1301 2664 4800 6022 7666 9110
1470 2891 4829 6184 7945 9309
1511 3021 4955 6196 8213 9496
1516 3057 5082 6237 8391 9515
1610 3365 5089 6254 8429 9933
1612 3373 5149 6443 8434
1672 3514 5224 6458 8446

**VISHNU SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 968439
2nd Prize Rs.7000/- 02787
3rd Prize Rs.3500/-
06145 24702 30704 35808 42677
57997 66581 75335 79527 83369
4th Prize Rs.200/-
1850 2496 3113 4280 5428
6201 7028 7116 8693 9862
5th Prize Rs.100/-
0411 2271 2455 4942 5382
5790 7222 7495 8209 9590
6th Prize Rs.50/-
0113 1643 3237 4590 6251 7890
0143 1801 3371 4592 6521 7953
0187 1889 3446 4686 6556 7991
0252 2055 3517 4734 6698 8039
0310 2339 3528 4906 6722 8269
0359 2374 3542 4908 6782 8289
0509 2465 3543 4938 6793 8423
0560 2552 3650 5032 6891 8528
0762 2618 3699 5219 6947 8716
0772 2685 3832 5387 7198 8821
0903 2849 4016 5465 7210 8971
0982 2895 4055 5748 7211 9044
1048 2916 4135 5749 7216 9057
1119 2944 4243 5755 7275 9241
1300 2960 4286 5803 7400 9484
1427 3161 4476 5999 7643
1601 3168 4589 6018 7686

**SWARNALAXMI SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 859305
2nd Prize Rs.7000/- 72818
3rd Prize Rs.3500/-
15959 26662 37733 48445 61221
61930 72457 83333 94305 94843
4th Prize Rs.200/-
0075 1453 4004 4064 6145
6716 7894 9240 9362 9894
5th Prize Rs.100/-
1164 3430 3617 3634 3920
6683 7085 7475 7533 9899
6th Prize Rs.50/-
0051 1702 3664 5183 7454 8620
0068 1707 3723 5289 7455 8642
0211 1849 3811 5364 7605 8673
0309 1940 3880 5409 7609 8697
0404 2052 4019 5441 7614 8732
0420 2057 4119 5515 7680 8867
0436 2153 4189 5516 7727 9026
0495 2333 4199 5522 7742 9079
0631 2580 4228 6128 7917 9235
1162 2639 4270 6275 8084 9521
1214 2720 4359 6401 8244 9526
1216 2851 4476 6591 8325 9529
1217 3025 4509 6744 8393 9626
1225 3036 4663 7135 8448 9884
1477 3135 4947 7182 8456 9886
1598 3431 5027 7244 8473
1680 3522 5171 7343 8583

**LION SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 558615
2nd Prize Rs.7000/- 69995
3rd Prize Rs.3500/-
14453 14950 25955 36661 47736
69383 71722 82679 93355 93808
4th Prize Rs.200/-
2690 2866 5076 6308 7768
8152 8336 8483 9313 9563
5th Prize Rs.100/-
0596 2734 3180 3815 6314
6395 6932 7136 9130 9206
6th Prize Rs.50/-
0052 1798 3446 5778 7752 8641
0123 1899 3486 5796 7763 8675
0184 2102 4073 6257 7790 8725
0486 2119 4100 6265 7807 8763
0635 2219 4303 6792 7869 8816
0709 2222 4355 6796 7981 8840
0875 2282 4412 6797 7996 8878
0926 2314 4567 6800 8063 9012
1073 2451 4573 6964 8089 9072
1116 2481 4629 7053 8136 9128
1195 2495 4948 7148 8284 9379
1226 2606 5307 7198 8323 9525
1347 2724 5328 7255 8389 9739
1445 3151 5476 7303 8449 9884
1476 3176 5578 7420 8474 9934
1707 3417 5624 7679 8477
1731 3428 5643 7685 8539

# రాష్ట్రంలో గోద్రెజ్ రూ.2,800కోట్ల పెట్టుబడులు

>> మరో ట్వీట్‌లో పీ4 ప్రాజెక్టుగా పేదరికమనే అంశం లేకుండా అందరికి సంక్షేమ వర్తింప చేయవచ్చునన్నారు. తొలి పదిశాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరికి నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తెబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్-2047 లక్ష్యసాధనకు అవసరమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి. పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపైకసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. అన్ని రంగాల్లో కృతిమమేథ (ఎఐ)నిను అనుసంధాం చేసామన్నారు. రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామన్నారు, అట్టడగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శనిక ఉండాలన్నారు. మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళికయుతంగా కార్యచరణ ఉండాలన్నారు. వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు గ్రోత్‌రేటు సాధిస్తే తలసరి ఆదాయం పెరుగుతుంది, పేదల జీవనం మెరుగవుతుందన్నారు. సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు. వికపిత ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంటర రూపకల్పనను రాష్ట్ర ప్రభు త్వం చేపట్టింది. పట్టిసీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వాదిస్తున్నారు. రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి. పబ్లిక్ పాలసీలతో దేశ గమనం మార్చవచ్చు. ప్రజల తలరాతలు మార్చవచ్చు అని నాడు చేసి చూపించాం. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1,19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ. విభజన కష్టాలు అధికమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20నుచి 20 ఏళ్ల వెనక్కు తీసుకువెళ్లాడు. రాష్ట్రంలో నేడు ప్రభుత్వ అత్యవసర ఖర్చులకూ నిధులులేవు. అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టాడు. పిఎఫ్‌వంటి ఉద్యోగుల సొమ్మునూ ఇతర విభాగాలకు తరలించాడు. వాళ్లు దాచు కున్న సొమ్మును లాగేశారు. రాష్ట్రంలో 1,75 లక్షల ఎకరాల భూమినికొట్టేశారు. 5ఏళ్లలో రూ.40 వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యంపాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ హస్తగతం చేసుకున్నారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం, జగన్ చేసిన పనులు చూస్తుంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులు కాస్త బెటర్‌ఏమో అనిపిస్తుంది. ఐదు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వ విధానాలు ఇప్పటి ఆర్థిక పరిస్థితులు, సంపద సృష్టి తదితరంశాలు చర్చించామన్నారు.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరుస ప్రమాదాలు

>>లలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయిని అన్నారు. ప్రమాదం జరిగాక ప్రభుత్వం ఆలస ్యంగా స్పందించడం వలన ప్రమాద తీవ్రత పెరిగిందని అన్నారు. కోటిరూపాయలు ఇవ్వా లని డిమాండ్ చేసేవరకూ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో తెల్లవారి 3.40గంటలకు ప్రమాదం జరిగితే 5గంటలకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అక్కడ ఉండి సహాయక చర్యలు మొదలెట్టారని అన్నారు. ముఖ ్యమంత్రిగా ఉన్నతాను ఉదయం 11గంటలకు అక్కడకు చేరుకుని బాధితులను పరామర్శించి అక్కడికక్కడే కోటి రూపాయలు ప్రకటించడం జరిగిందని అదీ పాలన అంటే అని వివరించారు. జగన్ బాధితులు వద్దకు వస్తున్నాడని తెలుసుకుని ఈముఖ్యమంత్రి కదిలివచ్చారని అన్నారు. ఏ ప్రభుత్వం లోనైనా ప్రమాదాలు జరగడం సహాజమని అయితే అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎంత వేగంగా స్పందించిందన్నదే ముఖ్యమని అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు కంపెనీల భద్రత విషయంలో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షలు జరిపే వాడినని వివరించారు. అంత చక్కని పాలన అందిస్తే గత ప్రభుత్వ వైఫల్యాల వలనే ఈ ప్రమాదాలంటూ చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# జోగి రాజీవ్‌కు బెయిల్ మంజూరు

>> చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన ఘటనలో హైకోర్టు ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసారు. ఆయన పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ ముగిసింది. పిటిషన్‌పై సెప్టెంబరు3న తీర్పు వెలువరిస్తామని హైకోర్టు ధర్మాసనం తెలిపింది. ఈ కేసులో ఇప్పటికి రెండు పర్యాయాలు జోగిరమేష్‌ను మంగళగిరి పోలీసులు న్యాయవాది సమక్షంలో రెండు పర్యాయాలు విచారించారు. ఆయన విచారణకు సహకరించడం లేదని పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే ఈ కేసులో హైకోర్టులో జోగి ముందస్తు బెయిల్‌కు మంజూరు చేసారు. నేడు విచారణ ముగిసింది.

# రూ.4,500 కోట్లతో స్వర్ణ గ్రామ పంచాయతీలు

>>వారం మచిలీపట్నం మండలంలోని భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ గ్రామసభల్లో మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి మంత్రివర్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు గారి 152 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ దార్శనిక నాయకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆశయ సాధకులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13326 గ్రామ పంచాయతీలలో గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభలు నిర్వహించిదేశంలోని చరిత్ర సృష్టించామన్నారు.

# సీమలో 'స్కిల్' వర్సిటీ

>> చేశారని మరో రూ.1500కోట్లు మరళా పంచాయతీలకు ఇస్తామని ప్రకటించారు. మైసూరి వారి పల్లె వేదికగా స్థానిక సర్పంచ్ సంయుక్త స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటి ఏర్పాటుచేయాలని కోరడం ఆశ్చర్యం వేసిందని తనకు కూడ ఈ ఆలోచనరాలేదన్నారు. కూటమి ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ గణాంకాలు సేకరించాలని నిర్ణయించామని యూనివర్సిటీ ఆలోచన తమకు రాలేదని పేర్కొన్నారు. ఏది ఏమైనా రాయలసీమలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముందుకు వెళతామని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. గ్రామ పంచాయతీల్లో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ భూమి లేదంటే ఆవేదన కలుగుతోందన్నారు. మైసూరివారి పల్లెలో పంచాయతీ కేంద్రం లేదని ప్రజలు, పిల్లల కోసం ప్లే గ్రౌండ్ కావాలని అడిగారని ప్రభుత్వ భూమే లేకపోతే ఇది ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. దాతల దయాదాక్షిన్యాలతో ఆధారపడాల్సిందేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు కాపాడేందుకు అవసరమైన 'గూండా యాక్ట్' తీసుకువస్తామని ప్రకటించారు. పదవి తనకు అలంకారం కాదని ప్రజల కోసం అహర్నిషలు పనిచేస్తా అన్నారు. సినిమా జీవితం వేరు, నిజజీవితం వేరు అని పేర్కొన్నారు. సినిమా, రాజకీయంపై తనకు స్పష్టత ఉందని ప్రకటించారు. గ్రామ సభలతో జవాబుదారితనం పెరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,376 గ్రామ సభల్లో కోటి మంది ప్రజలు పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రజల అండదండలు ఉంటే ఏమి చేసేందుకు అయినా కూటమి ప్రభుత్వం సిద్ధం అన్నారు. రైల్వేకోడూరును పండ్ల రాజధానిగా చేస్తానన్నారు. కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ప్రత్యేకంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అరకులో కాఫీ ఎలాగో, లేపాక్షిలో చేతి వృత్తులు ఎలాగో ఆ విధంగా పంచాయతీల్లో ఏదో ఒక ప్రత్యేకత ఏర్పరచుకోవాలని పండ్ల కేంద్రంగా రైల్వోకోడూరును అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల్లో మార్పు రాకపోతే నాలాంటి వారు 10వేల మంది వచ్చినా దేశం బాగుపడదని అన్నా హజారే స్ఫూర్తితో రేలే గావ్ అభివృద్ధి నినాదంతో రాష్ట్రంలో గ్రామ పంచాయతీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో పనిచేస్తామన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కోసం 8సెంట్ల స్థలాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చిన కారుమంచి నారాయణ అనే రైతుతో పవన్ కళ్యాణ్ సెల్ఫి దిగారు. నారాయణను ఆదర్శంగా తీసుకొని ప్రజల అవసరాలు తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కృష్ణ తేజ, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాబు, రైల్వేకోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కాటంశెట్టి నాగేంద్ర, స్థానిక సర్పంచ్ సంయుక్త, రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం స్వర్ణ వానపల్లి గ్రామసభ వద్ద సిఎం చంద్రబాబుకు సమస్యలు విన్నవిస్తున్న స్థానికులు

# అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు

>> మండలంలోని వానపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న గ్రామ సభలో పాలొ ్గన డానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కోసం పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లిలో కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆధ్వర్యంలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. తొలుత కొత్తపేటలో హెలిప్యాడ్ ను ఏర్పాటు చేసినప్పటికీ వర్షం కారణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌లో సైతం స్వల్ప మార్పులు చేశారు. కుంభవృష్టిగా కురుస్తు ్న వర్షానికి ముఖ్యమంత్రి వానపల్లి పర్యటన ఉంటుందా లేదా అనే డైలమాలో అధికార యంత్రాంగం అంతా ఉన్న పర్యటనలో స్వల్ప మార్పుతో చంద్రబాబు గ్రామసభకు చేరుకున్నారు. అయినవిల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, సుబ్బారాజు, టిడిపి పొలిటీబ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, చిక్కాల రామచంద్రరావు, నామన రాంబాబు తదితరులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు.

# ఈ యేడాది 7లక్షల ఇళ్లు నిర్మిస్తాం

>> పార్థసారథి. పేదలకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం బాధ్యత రాహిత్యం కారణంగా సుమారు 4 వేల 500 కోట్ల రూపాయల నిధులు ఇతర అవసరాలకు వినియోగించడం జరిగిందన్నారు. పేదవాని సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఈ ఏడాది ఏడు లక్షల ఇళ్లను నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తుందని కాలనీలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాజుల పేట లేఅవుట్, ఈలప్రోలు వద్దనిర్మిస్తున్న పక్కా గృహాలు లేఅవుట్, జి కొండూరు లేఅవుట్ మైలవరం మండలం పురాగుట్ట లేఅవుట్‌లను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్థానిక శాసనసభ్యులు వసంత సెక్రటరీ అజయ్ జైన్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ 2016 నుండి ఇప్పటివరకు పేదలకు 21 లక్షల గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలనీల ద్వారా నిర్మిస్తున్న గృహాలను 2025 నాటికి పూర్తి చేయాలన్నా సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గాజులపేటలో 33 ఎకరాలలో 1406 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈలప్రోలు సమీపంలో 12.97 ఎకరాలలో 709 గృహాలు జి కొండూరు సమీపంలో 12.42 ఎకరాలలో 360 గృహాలు మైలవరం సమీపంలోని పురాగుట్ట వద్ద 33.85 ఎకరాలలో 1147 గృహాలను ఒక వంతు మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన గృహాలనిర్మాణం చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

# ప్రశ్నపత్రాలు లీకైతే కఠిన చర్యలు

>> నివాసంలో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర ్భంగా లోకేష్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనకాపల్లి అనాధ శరణాలయంలో కలుషితాహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటనపై మంత్రి విచారం వ్యక్తంచేస్తూ ఆ సంఘటన పూర్వాపరాలపై ఆరాతీశారు. ఏజెన్సీ సూ ్కళ్ళతో పాటు ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆశ్రమాలు కూడా నిరంతరం ట్రాక్‌చేస్తూ పర్యవేక్షించాలన్నారు. పాఠశాలల్లో ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ ప్రశ్నాపత్రాలు ఏ స్థాయిలో లీకైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష ్టంచేశారు. సెప్టెంబర్ లో మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహిం చడానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో సైన్స్ ఫేయిర్, స్పోర్ట్ ్స మీట్స్ నిర్వహించాలని విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలను పెంపొందించేందుకు అవసరమైన స్పోర్ట్ ్స కిట్స్ అందజేయాలన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ మంజూరు

>> పిన్నెల్లి ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్నారు. హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. పిన్నెల్లి విడుదలవుతున్న నేపథ్యంలో నెల్లూరు జైలు వద్ద భద్రతను పెంచారు. జైలు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 24-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.7.52, షష్ఠి తె.5.30,
అశ్వని సా.6.05,
వర్జ్యం మ.2.23-3.52, 2) తె.3.09-4.40
దు.ఉ.6.00-7.38
శుభసమయం : ఉ.7.40-8.20
సా.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వారాఫలం

**మేషం :** ప్రత్యర్థులను సైతం అనుకూలంగా మార్చుకుంటారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం వల్ల కొంత ఊరట చెందుతారు.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు అరుదైన సత్కారాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు ఎదురైనా అధిగమిస్తారు. అకారణంగా వివాదాలు ఏర్పడుతాయి.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** కాంట్రాక్టుల కోసం చేసే యత్నాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితులు సాయం అందిస్తారు.

**వృశ్చికం:** నిరుద్యోగులకు వచ్చిన వార్త కొంత ఊరట కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**ధనుస్సు:** ఉద్యోగుల విధి నిర్వహణలో ఒత్తిడులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** ఎన్ని ఆటంకాలు ఎదురైనా పనుల నిదానంగా పూర్తి చేస్తారు. ఇతరుల విషయాల్లో జోక్యం తగదు.

**కుంభం:** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**మీనం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టంగుటూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం



ఆంధ్రకేసరి ప్రకాశం పంతులకు నివాళి అర్పిస్తున్న మంత్రి సవిత

**బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయ సాధనకు ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మాత్యులు ఎస్.సవిత పిలుపునిచ్చారు. టంగుటూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యోద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారన్నారు. తుపాకులు ఎక్కుపెట్టిన బ్రిటీష్ సైనికులకు తమ గుండెను చూపి, దమ్ముండే కాల్చండి అని ఎదురొడ్డి నిలిచిన ధీశాలి ప్రకాశం పంతులు అని ఆమె కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో మూడేళ్ల జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. తొలి భాషాప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రానికి ఆయన మొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీకి ప్రధాన మంత్రిగా కూడా పంతులు పనిచేశారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు ప్రకాశం జిల్లా ఒంగోలు వాసి కావడం ఎంతో గర్వకారణమాన్నరు. టంగుటూరి జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకం:సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సేవలు అందించిన ప్రకాశం పంతులు 153 వ జయంతి నేడు. రాజకీయాలలో ప్రకాశం పంతులు అనేక పదవులు చేపట్టారు. 1899లో రాజమహేంద్ర వరంలో హేమాహేమీలను ఓడించి పురపాలక కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం పుర పాలక సంఘం అధ్యక్షుడిగా, మద్రాస్ సౌత్ శాసనసభ ఎన్నికల్లో, కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పలు పదవులు చేపట్టారు. 1953 అక్టోబర్ 1న ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ప్రమాణ స్వీకారం చేశారు. న్యాయవాదిగా క్షణం తీరక లేకుండా గడిపే ప్రకాశం పంతులు మహాత్మా గాంధీ పిలుపుతో న్యాయవాద వృత్తికి స్వస్తి పలికి స్వాతంత్ర సంగ్రామం వైపు కదిలారు. ఉప్పు సత్యాగ్రహంలో కీలకపాత్ర పోషించారు. ఒంగోలు మండలం దేవరంపాడులోని తన నివాసాన్నే ఉద్యమానికి శిబిరంగా మార్చుకున్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్షను సైతం అనుభవించారు. స్వరాష్ట్ర సాధనలోనూ ప్రకాశం పంతులు కీలక పాత్ర పోషించారు. 1940లో ఏలూరు, విశాఖపట్టణం మహాసభల్లో ప్రత్యేక ఆంధ్ర ఆవశ్యకతపై ఆయన చేసిన ప్రసంగాలు తెలుగు ప్రజల హృదయాలను తాకాయి. కాంగ్రెస్ మహాసభల్లో ప్రత్యేక రాష్ట్ర తీర్మానానికి రాజగోపాలాచారి అంగీకరించుకుంటే ఈ విషయాన్ని అప్పటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి ప్రకాశం పంతులే తీసుకెళ్లారు. తుపాకీ గుండుకు ఎదురుగా గుండె పెట్టి పోరాడిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నిరాడంబరత, నిజాయతీ, పట్టుదల, క్రమశిక్షణ,నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతటి వారినైనా ఎదిరించడం ప్రకాశం పంతులు నైజమని ప్రశంసించారు. ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించిన ఆంధ్రకేసరి, తెలుగువారి సాహసానికి, పౌరుషానికి ప్రతీక అని కొనియాడారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతతి సందర్భంగా విశిష్ట వ్యక్తిత్వాన్ని, పోరాటాన్ని స్మరించుకుంటూ ఆయన స్మృతికి నివాళులు అర్పిద్దామన్నారు.

# త్వరలో జాతీయ, అంతర్జాతీయ మద్యం బ్రాండ్లు:మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో రాష్ట్రం నుంచి తరిమేసిన జాతీయ అంతర్జాతీయ మద్యం బ్రాండ్లను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజస్ కంపెనీలు,గ్రెయిన్ బేస్డ్ డిస్టలరీస్ అసోసియేషన్ ప్రతినిధులతో సచివాలయంలో గురువారం ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు కోరుకునే బ్రాండ్లన్నీ అందు బాటులో ఉంచుతామన్నారు. గ్రెయిన్ బేస్డ్ డిస్టలరీలు ఉత్పత్తి చేసే మద్యాన్ని విదేశాలకు ఎగుమతికి అవకాశం కల్పించాలని సంఘం ప్రతినిధులు కోరగా మంత్రి అంగీకరించారు.

# సంకట చతుర్థి హోమాలు, అభిషేకాలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద శుక్రవారం సంకట చతుర్థి సందర్బంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ముఖ్యఅతిదిగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ హాజరైన పూజల్లో గణపతి హోమాలను ఏర్పాటు చేసారు. గతంలో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో పలు సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపధ్యంలోనే సంకటహర చతుర్థశి ఏర్పాటు చేసారు.ప్రతి కుటుంబం గణపతి హోమాలు జరుపుకునే రీతిలో ఏర్పాట్లు చేసారు.ఆయన ఈ సేవను అర్జిత సేవగా మార్చారు. ఆలయంలోని మహిమాన్వితుడై అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు నిర్వహించారు.ఆలయార్చకులు, వేదపండితులు కలశ స్థాపన గావించారు. శాస్త్రోక్తంగా గణపతి హోమాన్ని నిర్వహించారు. స్వామి వారికి విశిష్ట అలంకారం నిర్వహించారు. ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పూజలు నిర్వహించారు. ఎఇఓ లోకేష్‌రెడ్డి ఆలయ ఇన్సెపెక్టర్ నాగభూషణం, ఆలయ ఇన్సెపెక్టర్ సుదర్శనంనాయుడు వేదపండితులు శ్రీవత్సవ, అర్చకులు అనిల్‌శర్మ, పరిచారకులు రాజేశ్ శర్మ,ధర్మకర్తల పాల్గొన్నారు. ఆలయంలోనిర్వహించేసేవలకు భక్తుల నుంచి ప్రత్యేక గుర్తింపు వస్తుంది.శుక్రవారం నాటి కార్యక్రమాల్లో పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రూ.2547 కోట్ల సర్దుబాటు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ తరపున ఆంధ్రప్రదేశ్ చెల్లిస్తూ వచ్చిన అప్పు మొత్తం రూ.2547 కోట్ల నిధులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఆ నిధులను తెలంగాణ ఖాతా నుంచి ఏపీకి సర్దుబాటు చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ ఆర్థిక సాయంతో అనేక పథకాలు చేపట్టారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన రుణాలను ఏపీ చెల్లిస్తూ వస్తోంది. ప్రాజెక్టులు తెలంగాణలో ఉన్నా అప్పుల విభజన జరగకపోవడంతో ఏపీ ఖాతా నుంచే వాటి చెల్లింపులు సాగిపోతున్నాయి. ఎప్పటి నుంచో ఈ నిధులను సర్దుబాటు చేయాటంటూ రాష్ట్రం పట్టుపడుతోంది. అనేక వేదికలపై ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం రూ.2547 కోట్ల నిధులను ఏపీకి సర్దుబాటు చేసింది.

# వారధిలో భూములు ఆరోగ్య సమస్యలపై అర్జీలు ఎక్కువ : మంత్రి సత్యకుమార్




**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీమ జనతా పార్టీ నిర్వహిస్తున్న వారధి కార్యక్రమంలో ప్రజల నుంచి భూములు, ఆరోగ్య సంబంధ సమస్యలపై ఎక్కువగా వినతులు వస్తున్నాయని వైద్య ఆరగ్యో శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలతో పాటు వైద్య ఆరగ్యో శాఖలో బదిలీలు, డిప్యుటేషన్లు కోరుతూ పలువురు ఉద్యోగులు వినతిపత్రాలు అందజేశారు. సీఎం సహాయ నిధికి సంబంధించి 15 వినతులు వచ్చాయి. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాం. మూడు కేటగిరీలుగా సమస్యల్ని విభజించి, తక్షణం పరిష్కరించాల్సిన వాటిని ముందుగా చేపడతున్నాం అని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న ఎండోమెట్రియాసిస్ సమస్యపై తాను ప్రపంచమంతా తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నానని లండన్‌కు చెందిన ఓ అంకుర సంస్థ సీఈఓ నాటలీ మంత్రికి వివరించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని ఆమె వినతిపత్రం అందజేశారు. జూనియర్ డాక్టర్ల సమ్మె విరమించడం సంతోషకరమని మంత్రి సత్యకుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. వైద్యులు రక్షణపై సుప్రీంకోర్టు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి హామీ లభించిందని తెలిపారు. పని ప్రదేశాల్లో వైద్యుల భద్రతకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. వైద్యుల డిమాండ్లు పరిశీలించి చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోనూ వైద్యుల రక్షణకు సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని సత్యకుమార్ చెప్పారు.

# నేషనల్ స్పేస్‌డేలో మురిసిన జాతీయ జెండా

**- చంద్రయాన్‌కి వాడవాడలా జేజేలు - ఇండియా స్పేస్ సాగా పేరుతో ముగిసిన తొలి ఉత్సవాలు**



భారత అంతరిక్ష దినోత్సవంలో మాట్లాడుతున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 23 ప్రభాతవార్త** ప్రపంచంలో తొలిసారి చంద్రుని దక్షిణ ధ్రువంపైకి ఉపగ్రహాన్ని పంపించి చరిత్ర సృష్టించిన ఇస్రో శాస్త్రవేత్తలు ఇక ముందు చంద్రునిపైకి మనిషిని కూడా పంపిస్తామని సగర్వంగా ప్రకటించారు. చంద్రునిపై మట్టిని సేకరించి భూమికి తీసుకురావడం కూడా తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. శుక్రవారం అంతరిక్ష స్పేస్ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రయాన్-3 విజయం సరిగ్గా ఏడాది పూర్తి చేసుకున్న సమయాన ప్రధానమంత్రి ప్రకటించినట్లు ఆ రోజును దేశం గర్వంగా గుర్తుంచుకుంటూ నేషనల్ స్పేస్‌డేగా ప్రకటించారు. ఈ ప్రథమ ఉత్సవంలో ఒకవైపు సైన్స్ ప్రాధాన్యత తెలియజేస్తూ మరోవైపు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ ఈ కార్యక్రమాన్ని జరిపారు. భారత మండపంలో జరిగిన కార్యక్రమంలో దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్‌తో పాటు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తదితరులు ద్రౌపది ముర్ముతో కలిసి ప్రసంగించారు. ప్రత్యేకించి షార్ శాస్త్రవేత్తలు, అధికారులు ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో హాజరయ్యారు. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌తో పాటు క ౦ ( ట ౦ ల ౦ ఎం.శ్రీనివాసులురెడ్డి, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు హాజరయ్యారు. చంద్రయాన్-3 ప్రయోగ విజయంలో కీలకపాత్ర పోషించిన ఎంతోమందికి ఈ సందర్భంగా ద్రౌపదిముర్ము చేతులు మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. వారిలో శ్రీహరికోటలో రేంజ్ ఆపరేషనల్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న గ్రహందొరై ఉన్నారు. యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో పనిచేసే మహిళా శాస్త్రవేత్త కల్పన, చంద్రయాన్-3తో దేశ వ్యాప్త ప్రచారం పొందిన యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ శాస్త్రవేత్త వీరముత్తువేల్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో అంతరిక్ష విజయాల మీద శాస్త్రవేత్తలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు పలువురు శాస్త్రవేత్తలను అభినందించారు. శ్రీహరికోటతో పాటు వివిధ ఇస్రో కేంద్రాల్లోను శాస్త్రవేత్తలు పరస్పరం నేషనల్ స్పేస్‌డే శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాలు, దక్షిణాది రాష్ట్రాల్లోను పలు విద్యాలయాల్లో ఉత్సవాలు నిర్వహించి భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగంపై భవిష్యత్ ప్రభావాన్ని చర్చించుకున్నారు. అదే రీతిలో న్యూఢిల్లీలోను వివిధ అంశాల మీద సీనియర్ అధికారులు, శాస్త్రవేత్తలతో చర్చలు నిర్వహించారు. ఇకపై జరిగే ప్రతి రాకెట్ ప్రయోగం, ఉపగ్రహాల వల్ల జరిగే ఉపయోగాల గురించి ఇస్రో తీసుకుంటున్న నిర్ణయాల్లో సాధ్యాసాధ్యాల గురించి ప్రైవేటు రంగం పెట్టుబడులు, విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలు వంటి వాటిని ఈ చర్చలలో ప్రధాన అంశాలుగా ఉన్నాయి.

# వేర్వేరు కేసుల్లో 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## 33 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం



**తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త** అన్నమయ్య జిల్లా బాలపల్లి అటవీ ప్రాంతంలోనూ, తిరుపతి జిల్లా చంద్రగిరి టవునులో 33 ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకుని, 8 మంది స్మగ్లర్లను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్సు ఇన్చార్జి తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్సు ఎస్పి కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రెండు టీమ్‌లను ఆపరేషన్‌లో భాగంగా అన్నమయ్య జిల్లా బాలపల్లి, భాకరాపేట అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె. అల్లిభాషా టీమ్ స్థానిక అటవీ అధికారులతో కలిసి సిద్దలేరు నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు శుక్రవారం ఉదయం రాజంపేట డివిజన్ బాలపల్లి బీటు పరిధిలో దాట్లు సమీపానికి చేరుకునే సరికి కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని టాస్క్‌ఫోర్స్ టీమ్ చుట్టుముట్టే సరికి దుంగలను పడేసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వీరిలో ఆరుగురికి అదుపులోకి తీసుకోగలిగారు. వీరిని తమిళనాడు కల్లకురుచ్చి జిల్లాకు చెందిన చంద్రశేఖర్ (22), శంకర్ (29), వెంగటేశన్ (34), ఎంజీఆర్(46), లక్ష్మణన్(57), సెల్వరసు (21)లుగా గుర్తించారు. ఆ ప్రాంతంలో పడి వున్న 25 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఆర్ఐ కె. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ః కేఎస్‌కే లింగాధర్ టీమ్ తిరుపతి జిల్లా చంద్రగిరి వైపు కల అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టింది. కల్యాణి డ్యాం నుంచి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేపట్టారు. భాకరా పేట రేంజి, నాగపట్ల సెక్షన్ పరిధిలోని నరసింగాపురం రైల్వే బ్రిడ్జి కింద కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలను లోడింగ్ చేస్తూ కనిపించారు. వీరిని సమీపించడంతో గుర్తించిన స్మగ్లర్లను కారు నడుపుకుంటూ వేగంగా వెళ్లిపోయారు. వీరిని లింగాధర్ టీమ్ మోటారు సైకిళ్ల పై చేజ్ చేసి, చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అడ్డుకున్నారు. కారు డ్రైవరు సహా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కారులో ఏడు ఎర్రచందనం దుంగలు లభించగా రైల్వే బ్రిడ్జి కింద ఒక ఎర్రచందనం దుంగ లభించింది. వీరిద్దరిని తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన హరిస్టాటిల్ రవి (30), రంజిత్ చిన్న పయ్యన్ (30)లుగా గుర్తించారు.

కారు. 8 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని రెండు కేసులను తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసు స్టేషన్‌లో నమోదు చేసారు. సిఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి: ఆర్‌పిఐ

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** రాష్ట్ర రాజధాని విజయవాడ నడిబొడ్డులో వున్న భారతరాజ్యాంగ నిర్మాత డా బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ఇండియా (ఆర్‌పిఐ అథవాలే) జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహంపై అసాంఘిక శక్తులు దాడి చేస్తే దానిపై ముఖ్యమంత్రి, రాష్ట్ర డిజిపిలు మౌనం వహిస్తున్నారని నిందితులను వెంటనే పట్టుకుని కఠిన శిక్ష విధించాలని లేకుంటే నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ దృష్టికి తీసుకెళతామని హెచ్చరించారు. సిఎం చంద్రబాబు నిందితులపై చర్యలు తీసుకోకుంటే నిరాహారదీక్షలకు సిద్ధమంటూ ఆయన అన్నారు. అదేవిధంగా ఇటీవల తుంగభద్ర 19వ గేట్ కొట్టుకుపోవడం, కృష్ణానదిపై ప్రకాశంబ్యారేజ్ వద్ద లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలో కలిసి పోతోతందని, అచ్యుతాపురం ఫార్మాఫ్యాక్టరీ సంఘటనలపై విచారం వ్యక్తంచేశారు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని దర్శించిన 'బంగారు' భక్తులు!



**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు అత్యంత సంపన్న వంతమైన దేవుడు... బంగారు దేవుడుగా కీర్తింపబడు తున్నాడు. అలాంటిది ఏకంగా స్వామివారి భక్తులు ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి దర్శనానికి వస్తే సామాన్యభక్తులు వారిని చూసి నోటిన వేలువేసుకుని ఆశ్చర్యపోవడం కనిపించింది. అయితే ఈ బంగారుభక్తులు తిరుమల ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివరాల్లోకి వెళితే...మహారాష్ట్ర పూణెకు చెందిన గోల్డ్‌మాన్‌లు సన్నీనవవాగ్చోరీ, సంజయ్‌దత్తాత్రయ గుజార్, ప్రీతిసోనిలు మెడలో, చేతులకు అమూల్యమైన బంగారు కడియాలు, బ్రాస్‌లెట్లు, వ్రేళ్ళకు ఉంగరాలు,మెడలో అంతకుమించి పెద్దపెద్ద బంగారు ఆభరణాలు ధరించి మొత్తం 25కిలోలపైగా నగలు ధరించి తిరుమలకు వచ్చారు. శుక్రవారం ఉదయం శ్రీవాణి విఐపి బ్రేక్‌లో దర్శనానికి ఆలయంలోనికి చేరుకున్నారు. దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు రావడంతో అక్కడ ఉన్న భక్తుల దృష్టిని ఆకర్షించారు. ఒంటినిండా బంగారంతో బంగారుదేవుడు ఏడుకొండల స్వామిని దర్శించు కున్నారు. అయితే ఇంత భారీమొత్తంలో బంగారునగలు ధరించిన వీళ్ళకు 15మంది భద్రత సిబ్బంది కాపలాగా రావడం మరో విశేషం. చివరకు భక్తులు బంగారు భక్తులతో ఫోటోలు దిగడానికి ఉత్సాహం చూపారు. ఇదిలా ఉండగా ఈ భక్తులు వచ్చిన కారుకు కూడా బంగారు కోటింగ్‌తోనే ఉండటం ఆశ్చర్యం. వాళ్ళు కారెక్కి వెళ్ళేవరకు భక్తులు అలానే చూస్తూ నిల్చుండిపోయారు.

## శ్రీవారి దర్శనంతో సంతోషం - ప్రముఖులు







**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలేశుని ఆలయం వద్దకు వివిఐపిలు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్, తెలంగాణా ఎమ్మెల్యే నారాయణగుప్త, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలకు స్వాగతం పలికారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

## తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలి

**- ఎన్నికల కమిషనర్ పార్థసారథి**



**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడిలో కెమెరాలు, రాగిరేకులు వేలం




**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు స్థానిక ఆలయాల్లో భక్తులు తమ మొక్కుల్లో బాగంగా హుండీ ద్వారా కానుకగా సమర్పించిన ఉపయోగించిన,పాక్షికంగా దెబ్బతిన్న 06లాట్లు కెమెరాలను ఈనెల 28వతేదీ టెండర్ కమ్ వేలం వేయనుంది. అలాగే కానుకగా హుండీ ద్వారా సమర్పించిన కాపర్-2 ,సిల్వర్‌కోటెడ్ రాగిరేకులు ఈనెల 30,31వతేదీల్లో ఆఫ్‌లైన్‌లో వేలం వేయనున్నారు. సిల్వర్‌కోటెడ్ రాగిరేకులు 12 లాట్లు 2,400కిలోలు, కాపర్ 15లాట్లు 3వేల కిలోలు వేలం వేయనుంది. ఆసక్తిగల వారు టిటిడి మార్కెటింగ్ కార్యాలయం (వేలం)0877-226442 నెంబర్‌కుగానీ, "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జిని" సంప్రదించాలని టిటిడి తెలిపింది.

# దర్శనం కోసం దళారులను నమ్మి మోసపోకండి

**- దర్శనం టిక్కెట్లతో వ్యాపారంచేస్తే కఠిన చర్యలు - టిటిడి హెచ్చరిక**

**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతి నిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు దళారులను నమ్మిమోసపోవద్దని, పలురకాల దర్శనాల పేరుతో మోసగాళ్ళు వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరించింది. ఇప్పటికే తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు అన్నాదురై పాస్‌పోర్ట్‌లోని చివరినంబర్లు మార్పుచేసి ఆన్‌లైన్‌లో అధిక ధరలకు విక్రయించినట్లు టిటిడి తెలిపింది.

**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 3rd September 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on date 19.08.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| | KURNOOL | | | | |
| 1 | GADE INDIRAMMA | 7597178 | 1 | 93068.98 | 23.25 |
| 2 | MERIGA KHANNA SUKUMAR | 7865127 | 1 | 431581.52 | 85.1 |
| 3 | SHAIK NIRANJAN BASHA | 7862733 | 1 | 244006.07 | 48 |
| 4 | POREDDY VENGALAREDDY | 7852009 | 1 | 876083.49 | 174 |
| 5 | SAMOOJI AHAMADULLA KHAN | 7870321 | 1 | 644492.68 | 126.4 |
| 6 | H VAMSI | 4782498 | 1 | 27486.82 | 5.5 |
| 7 | GADIGE THRINATH | 7574569 | 2 | 125921.91 | 24.7 |
| 8 | SHAIK RAHIMUNISSA | 4786167 | 1 | 105198.07 | 20.7 |
| 9 | D SAI KUMAR | 4783776 | 1 | 33327.66 | 6.6 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

KURNOOL | 24 August 2024

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం,
ఒక లక్ష్యం ఉంటేగాని
అది జీవితం అనిపించుకోదు.

-రాఛెల్

# అప్పల సాగులో అన్నీ తిప్పలే!

గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ, మరో పక్క తోటిమనిషి చేస్తున్న దోపిడీతో అన్నదాతలు కుదేలైపోతున్నారు. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు గురవుతున్నాడు. మరో జీవనం లేక,రాక, ఏ అవకాశం లేక విధిలేని పరిస్థితుల్లో గ్రామాల్లోనే ఉంటున్నారు.ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్నిపుట్టిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాలబాట పట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాలబాట పట్టారు. అందుకే నగరాలు ఊహాకందకుండా విస్తరిస్తుంటే గ్రామాలలో జనాభా తగ్గిపోతున్నది.కరోనా ఉధృత సమయంలో ఎన్ని కోట్లమంది వ్యవసాయ కూలీల రైతులు వలసలు వెళ్లారో బయటపడింది. మరొకపక్క ప్రకృతి కూడా రైతులపై పగపట్టినట్లు వ్యవహరిస్తున్నది. అతివృష్టి అనావృష్టితో రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నది. కురిస్తే కుంభవృష్టి, లేకపోతే అనావృష్టి అన్నట్లుగా ఉంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతులకు చేయూతనిచ్చేందుకు వారి అభ్యున్నతికిలక్షలాది కోట్ల రూపాయలతో ఎన్నోపథకాలు చేపట్టారు, చేపడుతున్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ భారం తగ్గించేందుకు రెండు లక్షల రూపాయల వరకు ఉన్న అప్పులను మాఫీచేస్తున్నది.అయితే ఇందులో కొన్ని ఆంక్షలు పెట్టడంతో కొందరు ఈ మాఫీకి దూరమవుతున్నారు. ఇక సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. విద్యుత్ వ్యవసాయానికి ఉచితంగానే ఇస్తున్నారు. ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు.రోజురోజకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది. మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు. అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏ మేరకు అందుతున్నాయి? తదితర విషయాల జోలికి వెళ్తున్నట్లు కన్పించడంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. బ్యాంకర్లకు, అధికారులకు మధ్య సమన్వయం లేకపోవడంవల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ వ్యాపారుల వద్దకు అప్పుకోసం వెళ్లాల్సిన పరిస్థితుల నుండి రైతులను బయటవేయలేక పోతున్నారు. ఇప్పటికీ రైతులు చేస్తున్న ప్రతి వెయ్యిరూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీవ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల గురించి చెప్పాల్సిన పనిలేదు.నలభైశాతం మందికి పైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పు లభిస్తుండగా పదిశాతం, ముప్పైశాతం మంది వరకు చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నా రు. ఇదంతా ఒక ఎత్తయితే వ్యవసాయ రంగాన్ని నకిలీ, నాసిరకం విత్తనాలు సంక్షోభంలో నెట్టివేస్తున్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు,ఎరువులను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఈ యేడాది కూడా నాసిరకం, నకిలీ విత్తనాలతో ఎందరో రైతులు దగాపడ్డారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. విత్తనాలు కల్తీ జరిగో, నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో పెట్టుబడిపెట్టి నెలల తరబడి ఇంటిల్లిపాది కాయాకష్టం చేసి పంట నోటికందుతున్న దశలో తాము మోసపోయామని తెలిస్తే ఆ రైతే కాదు ఆ కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. ఏంచేయాలో దిక్కుతోచదు. ఎవరు ఆదుకుంటారో అర్థంకాదు.పంటకోసం చేసే అప్పులు ఎలా తీర్చాలో ఆలోచనలకు అందని పరిస్థితి ఇంకొక పక్క అప్పుల వాళ్ల ముందు ఆత్మాభిమానం చంపుకొని తలవంచుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. గిట్టుబాటు ధర కూడా సమస్యే. ఆటుపోట్లు తట్టుకొని పంట చేతికి వచ్చిన తర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల కాలంలో గగనమైపోతున్నది. ఈ సమస్యలన్నీ ఇప్ప టికిప్పుడు పుట్టుకొచ్చినవి కావు. మూడు, నాలుగు దశా బ్దాలుగా వ్యవసాయరంగానికి పాలకులు నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. మనదేశంలో మొత్తం భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతం మించిలేదు. పారి శ్రామికంగా సాఫ్ట్‌వేర్ వంటి రంగాలు ఎంతటి అభివృద్ధి సాధించినా ఇప్పటికీ భారత్‌లో నూటికి అరవైశాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ మన పాలకపెద్దలు అగ్రభాగంలో ఉన్న అధికశాతాన్ని విస్మరించి ముప్పైనలభై శాతం ఉన్న ప్రజల మీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందుకే నగరాల్లో, పట్టణాల్లో లక్షీపతుల సంఖ్య ఎంత పెరిగిపోతున్న దో గ్రామాల్లో నిరుపేదల సంఖ్య అంతకు పదిరెట్లుగా పెరుగుతున్నది. ఇక పొరుగునున్న చైనా, తైవాన్, కొరియా, జపాన్ వంటి దేశాలు వ్యవసాయ రంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడి పెంచడమే కాక వ్యవసాయరంగాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు పరుగు లీడుతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను దాదాపు ఒకమూలకు పెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దు పుచ్చుతున్నాం. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలోకి కూరు కుపోతున్నది. ఖర్చులు పెరిగి రాబడి తగ్గి అన్నదాతలు అప్పులపాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.



ప్రతి వ్యక్తి గొప్పవాడు కావడానికి ప్రయత్నించవచ్చు. కాని అది ఇతరుల పతనం ద్వారా మాత్రం కాకూడదు.

జాన్సన్



బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం, బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం.

లోవెల్

## ప్రజావాక్కు



### అవినీతి అంతం కావాలంటే..

నేడు దేశమంతా అవినీతి పెచ్చుమీరడంతో అన్ని రంగాలలోనూఅవినీతి జలగలు పాతుకుపోయాయి. సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం వెళ్లినప్పుడు అక్కడ అవినీతిపరులతో తీవ్ర ఇబ్బందులకు గురవడం చూస్తున్నాం. వారి చేయి తడపకపోతే ఏదొక సమస్యను సృష్టించి, వాయిదా వేస్తుంటారు. నాయకులు అవినీతిని అరికడతామని చెబుతారేకాని,అవినీతి పరుల ఆగడాలను అదుపు చేయలేకపోతున్నారు.ప్రజలు చేసేదేమీలేక వారు అడిగినంత ఇచ్చి తమ పనులను చేయించుకుంటున్నారు. ఈ అవినీతి భూతాన్ని అంతంచేయడానికి ఒకబలమైన స్వయం ప్రతిపత్తిగల చట్టంరావాలి. ఆచట్టాన్ని చిత్తశుద్ధితో అమలుపరిచేవారు కావాలి. అవినీతి లేని సమాజాన్ని చూడాలం టే ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీగా ఉండాలి.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### కాలుష్యాన్ని నివారించాలి

పర్యావరణ పరిరక్షణ కొరకు నీటి కాలుష్యం నుండి మనం కాపాడుకోవాలి, మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా కలర్స్ లేని పెద్ద వినాయక విగ్రహాలు మట్టితో చేసి నీటిలో కరిగేవిధంగా విగ్రహాలు తయారు చేయడానికి తయారీదారులను చైతన్యపరచాలి. ఇప్పటికే వాతావరణం అంతా కలుషితమైనది. ఈ కలుషితమైన వాతావరణాన్ని నిర్మూలించడం చాలా అవసరం.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

### ప్రజలపై పన్నుల భారం

రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయపార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటించాయి.ఏప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి అన్నది నీతి ఆయోగ్ మూల సిద్ధాంతం.అయితే ఈ జనాకర్షక పథకాల భారం పన్నుల రూపంలో మధ్యతరగతి ప్రజానీకంపై భారం పెరుగుతూపోతోంది. అంతేకాక బడ్జెట్‌లోటును పూడ్చేందుకు విద్యుత్ ఇంధన ధరలు, ఇంటి పన్నులు, బస్సు చార్జీల వంటివి భారీగా పెంచుతూపోతున్నాయి. ఈ జనాకర్షక పథకాలను పొందని, ఆశించని సామాన్యులు ఈ అదనపు భారాలు మోయలేకపోతున్నారు. పిల్లల చదువుల కోసం పెట్టే ఖర్చు గతంతో పోలిస్తే చాలా వరకు పెరిగింది.

-ఎం. నాగరాజు, నల్గొండజిల్లా

### పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

వర్షాకాల నేపథ్యంలో మురుగునీరునిల్వ ఉండటం వలన దోమలు, ఈగలు పెరిగి మలేరియా,టైఫాయిడ్,డెంగీ, చికెన్‌గున్యా, అతిసారంవంటి విషజ్వరాలు వస్తున్నాయి. ప్రజలు నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ పూల మొక్కల కుండీలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. అదే విధంగా సంబంధిత అధికారులు రోడ్లు, డ్రైనేజీ, క్లీన్‌గా ఉండేలా చూస్తూ దోమల మందు కొడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### సరైన నిర్ణయం

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సినీ అవార్డ్స్ ప్రకటించేందుకు సిద్ధం అయింది. గతంలో నంది అవార్డులను గద్దర్ పేర్న ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. మొదట్లో దీనికి సినీ రంగం నుండి అంత ఉత్సాహం రాలేదు. దానికి స్వయంగా ముఖ్యమంత్రి సినీ పెద్దలకు తెలిపారు. వారిని ఒక కమిటీ వేయమని కోరారు. వెంటనే మనసు మార్చుకున్న సినీ పెద్దలు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దాన్ని ఆమోదించారు ముఖ్యమంత్రి. ఇది శుభ తరుణం. గత ప్రభుత్వం సినీఅవార్డ్స్ పై దృష్టి పెట్టలేదని కొంద రు సినీ నటీనటులు విమర్శలు చేశారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### చేనేతను ప్రోత్సహించాలి

అవును నిజమే. మళ్లీ తెలంగాణ అభివృద్ధి మంత్రం అంతా భాగ్యనగరం చుట్టూ పరిభ్రమనం చేయబోతుంది. ఇది నిజంగా విచారకరం. ఇప్పటికీ హైదరాబాద్ సైబరాబాద్ లాంటి అభివృద్ధి జోన్స్ ఉండగా మరింతఒత్తిడి అక్కడే ఎందుకో అర్థం కాదు. సిరిసిల్ల లాంటి ప్రాంతాలు ఉపయోగకరంగా ఎందుకు లేవు. వాటి మీద పాలకుల దృష్టి పెట్టకపోవడం వల్లే కదు. కేంద్రమే ఎందుకు సహాయం చేయాలి. సిరిసిల్లలో దుబ్బాకలో నారాయణపేట కొడకండ్ల లాంటి ప్రాంతాలలో ఎందుకు చేనేత క్లస్టర్లును అభివృద్ధి చేయకూడదు. ఎందుకు చేనేత హబ్‌గా తెలంగాణ మారకూడదు. చేనేత రంగంలో పద్మశ్రీలు అందుకున్న నేపథ్యం మనది. నూతన ఆర్థిక సంస్కరణల రూపంలో తెలంగాణలో చేతి వృత్తులు గిడుసబారిపోయిన నేపథ్యంలో ఇప్పుడు వికేంద్రీకరణ ప్రక్రియ ద్వారా నూతన మార్పులకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే చేనేత బాగుపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఈ అఘాయిత్యాలకు అంతమెప్పుడు?

**మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు కానీ, దాడులు కానీ నిందితుల్లో అధికశాతం మత్తులో ఉండే ఈ దురాగతాలకు పాల్పడుతున్నట్లు పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలకు సంబంధించి తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేసి నేరస్తులకు శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనేందుకు శిక్షల శాతమే అద్దంపడుతున్నది. కొత్త చట్టాలు తెస్తే మంచిదే. కానీ ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా వ్యవహరించగలిగిన సత్తా, సమర్థత ఉన్న అధికారులు కావాలి. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఈ దారుణాలు ఇలానే నిరాటంకంగా సాగిపోతాయి. మరెందరో మహిళలు సమిధలు కాకతప్పదు.**

దామెర్ల సాయిబాబ

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎన్ని సార్లు ఎందరు నేతలు హెచ్చరించినా మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వికృత రూపం దాలుస్తున్నాయి. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోదాం అన్నట్టుగా చట్టాలన్నా, అధికారులన్నా పాలకులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. యావత్ దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యాచార సంఘటనలో ఒక్కొక్కటి వెలుగు చూస్తున్న విషయాలు గుండెలను పిండేస్తున్నాయి. చదువు సంధ్యలు పెరిగేకొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నామనిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా అత్యంత పాశవికంగా చేసిన ఈ హత్యను ఆత్మహత్యగా బయట ప్రపంచానికి చెప్పేందుకు బెంగాల్ పోలీసులు చేసిన ప్రయత్నాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానంతోసహా సమాజం మొత్తం తప్పుపడుతున్నది. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయపై జరిగిన అత్యాచార సంఘటన ఒక్క భారత్‌లోనేకాదు అప్పట్లో యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది.స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా యువత ముందుకువచ్చి ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో దిగివచ్చిన ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. ఏకంగా భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించారు.ఆ చట్టానికి 'నిర్భయ' చట్టంగా నామకరణం చేశారు. నేరం రుజువైతే జీవితకాలంతోపాటు, నేర తీవ్రతను బట్టి మరణశిక్ష విధించే విధంగా చట్టానికి పదును పెట్టారు. దీని తర్వాత అయినా కొంతమేరకు మహిళలపై నేరాలు తగ్గుతాయని ఆశించారు. కానీ ఆ తర్వాత కూడా ఏమాత్రం తగ్గలేదు కదా పెరిగిపోతున్నాయి. మాతృమూర్తిగా, అర్ధాంగిగా, సోదరిగా, కన్న కూతురిగా, సమున్నత గౌరవ మర్యాద,మన్ననలను అందుకోవాల్సిన మహిళలపై హింస పెరిగిపోతున్నది. బాలికలపై లైంగిక హింస, వేధింపులు, అత్యాచారం సైబర్ నేరాలు లాంటి దాష్టీకాలు ఎన్నో జరుగుతున్నాయి. ఆ వేధింపులు, బాధలు భరించలేక మరోదారి లేక దేశవ్యాప్తంగా యేటా వేలాది మంది బాలికలు, మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరోపక్క ఎన్నో నేరాలు వెలుగు చూడడం లేదు. అందుకు రకరకాల కారణాలున్నాయి. పోలీసు స్టేషన్‌ల్లో నమోదైన కేసుల్లో కూడా అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. మరికొన్ని యేళ్లతరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. తాజాగా కోల్‌కతా ఆర్జికర్ వైద్యకళాశాలలో జరిగిన సంఘటన దేశాన్ని ఒక్కసారిగా నివ్వెరపరిచింది. దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. దేశవ్యాప్తంగా వైద్యం అందించాల్సి వైద్యులు రోడ్లపైకి వచ్చి పది రోజులకు పైగా ఆందోళనలు చేసి రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సుప్రీం ధర్మాసనంచేసిన సూచనమేరకు గురువారం సమ్మె విరమించారు. ఈ దారుణ సంఘటన చోటు చేసుకున్న తర్వాత అక్కడ స్థానిక పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఘోరాన్ని సుమోటోగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం మంగళవారం విచారణ చేపట్టడంతో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. న్యాయస్థానం ఆదేశం మేరకు విచారణ చేపట్టిన సిబిఐ బుధవారం వరకు దర్యాప్తులో తమకు అందిన సమాచార నివేదికను సుప్రీం కోర్టు ముందు పెట్టడంతో బెంగాల్ పోలీసులు ఈ కేసును


**ఒక్క మాట**

పక్కతోవ పట్టించడానికి ఎంత బరితెగించిపోయారో వెలుగు చూసింది. ఆగస్టు 9వతేది అర్థరాత్రి జరిగిన ఈ సంఘటన గూర్చి ఉదయం స్థానిక పోలీసులకు వైద్యురాలు అపస్మారక స్థితిలో ఉందని ఆస్పత్రి వర్గాలు సమాచారం ఇచ్చాయి. వాస్తవానికి ఆమె అంతకు ముందే చనిపోయింది. ఆ తరువాత అక్కడికి చేరుకొన్న పోలీసులు మృతదేహం దజనుకు పైగా గాయాలున్నా, ఆమె పెనుగులాడినట్లు సీన్‌లో కన్పిస్తున్నా ఆత్మహత్య అంటూ తల్లితండ్రులకు చెప్పారు.కనీసం తమ కుమార్తె శవాన్ని చూడడానికి కూడా అనుమతించకుండా మూడుగంటలకు పైగా వేచి చూసేలా చేశారు. అటు విద్యార్థులు, ఇటు ప్రజలు పెద్దఎత్తున గుమికూడడంతో విధిలేని పరిస్థితుల్లో సాయంత్రం ఆరుగంటల నుండి ఏడు గంటల వరకు పోస్టుమార్టం చేయించారు. అంటే అప్పటి వరకు వారు ప్రచారం చేస్తున్న ఆత్మహత్య కాదని అసహజ మరణమని తేలిపోయింది. పోస్టుమార్టాన్ని వీడియో తీయాల్సిందేనని ఆ వైద్యురాలి సహచరులు, సీనియర్ డాక్టర్లు పట్టుపడితే తప్ప తీయించలేదు. అంతదాకా ఎఫ్ఐఆర్ చేయలేదు. ఎట్టకేలకు రాత్రి పదకొండున్నర గంటలకు అంత్యక్రియలు పూర్తయిన తరువాత ఎఫ్ఐఆర్ చేశారు. ఇందులో పోలీసులతోపాటు ఆ కాలేజి ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తున్నది. సంఘటనా స్థలంలో సీన్ మొత్తం మార్చేశారని, ఈ కేసు తమకు సవాలుగా మారిందని దర్యాప్తు చేస్తున్న సిబిఐ గురువారం సుప్రీంకు తెలిపింది. మొత్తం మీద ఈ కేసులో బెంగాల్ పోలీసులు వ్యవహరించిన తీరు తమ ముప్పైయేళ్ల సర్వీసులో ఎన్నడూ చూడలేదని ఈకేసును విచారిస్తున్న ధర్మాసనం వ్యాఖ్యానించింది.యావత్ దేశాన్ని కదిలించిన యువ వైద్యురాలి పాశవిక హత్యోదంతంలో ఎందుకో ఏమో కానీ, వెనుక ఎవరు ఉన్నారో కానీ సంఘటన జరిగినప్పటి నుంచి పోలీసులు వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తున్నది. దారుణ ఘోరానికి గురైన వైద్యురాలి మృతదేహం కళ్లముందు ఒంటినిండా గాయాలతో కన్పిస్తున్నా దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ఎందుకు ప్రయత్నం చేశారు? మొత్తంమీద ఈ కిరాతకం వెనుక మరి కొందరి హస్తం ఉండ వచ్చుననే వాదనలు వినిపిస్తున్నాయి. నిందితుడు సంజయ్ రాయ్‌ను తప్పించేందుకే ఇంతపెద్ద ఎత్తున ప్రయ త్నాలు జరిగాయంటే నమ్మశక్యంగా లేదు. ఆ ఆస్పత్రిలో అవినీతి రాజ్యం ఏలుతున్నట్లు మందులే కాదు, శవాలను కూడా అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అవి నీతిని హత్యకు గురైన యువ డాక్టర్ ప్రశ్నించేదని, అందుకే కొందరు పెద్దలు ఒక వ్యూహం ప్రకారం మట్టు పెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మానసిక రోగి అయిన ఒక కిరాతకుడిని ఈ కేసులో ముద్దాయిని చేసి తాము బయట పడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకు బెంగాల్ పోలీసుల వ్యవహారశైలి బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా సిబిఐ దర్యాప్తులోనైనా వాస్తవాలు వెలుగుచూస్తాయని ప్రజాస్వామ్యవాదులు ఆశా భావం వ్యక్తం చేస్తు న్నారు. ఇకపోతే అభంశుభం తెలియని మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు బాలికలను బాత్ రూమ్‌కి వెళ్లినప్పుడు టాయిలెట్ శుభ్రం చేసే వంకతో వారి వద్దకు వెళ్లి దారుణంగా ఒక స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. మహారాష్ట్రలోని థానే జిల్లాలోని బద్లాపూర్ పట్టణంలో ఒకపాఠశాలలో ఈ ఘోరం జరిగింది. పెద్దఎత్తున ప్రజలు వీధుల్లోకి రావడంతో ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. ఏదిఏమైనా మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. దీన్ని అడ్డుకునేందు కు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. మహిళలపై జరు గుతున్న అత్యాచారాలు కానీ, దాడులుకానీ నిందితుల్లో అధికశాతం మత్తులో ఉండే ఈ దురాగతాలకు పాల్పడుతున్నట్లు పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలకు సంబంధించి తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేసి నేరస్తులకు శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు అంత సమర్థవంతంగా వ్యవహరించ లేకపోతున్నారనేందుకు శిక్షల శాతమే అద్దంపడుతున్నది. కొత్తచట్టాలు తెస్తేమంచిదే. కానీ ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా, రాజకీయ ఒత్తిడిలకు లొంగ కుండా వ్యవహరించగలిగిన సత్తా, సమర్థత ఉన్న అధికారులు కావాలి. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఈ దారుణాలు ఇలానే నిరాటంకంగా సాగిపోతాయి. మరెందరో మహిళలు సమిధలు కాకతప్పదు. ●

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగనభట్ల

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరులేకపోతే పచ్చని చెట్లు,పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టిగడ్డలా ఉంటుంది భూమి. భూమి మీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. నీరు ఘన ద్రవ, వాయురూపంలో ఉంటుంది. భూ మండలంపై 71 శాతానికిపైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థాలతోను, విషపూరిత రసాయన పదార్థాలతోనూ నీరు కలుషిత మవుతున్నది.అలా కలుషితమైన జలం, జలచక్రం ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థాలను, అనగా రసాయన పదార్థాలను కూడా కలుపుకొని వాయురూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్షరూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినప్పుడు రంగులలో వర్షం కురవడం, ఆమ్లవర్షాలు కురవడం సర్వ సాధారణం.దాంతో ప్రకృతికి అపార నష్టం జరుగుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి. ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త ద్రావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవరసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్ల నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలున్నారు. మంచి నీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగుమురికి నీటినే




తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలాచోట్ల నీటికొరత మూలంగా, కనీసం తాగునీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహుదూరం కిలోమీటర్ల వరకు నడిచివెళ్లి తాగునీటి ని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరుచాలా ఎక్కువ పరిమా ణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99శాతంఉన్నది ఉప్పు నీరే. ఇది 97 శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి పనికొచ్చే నీరు ఒకశాతం మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86శాతం, నదుల్లో 0.02 శాతం ఉండగా మిగిలినవి భూగర్భజలాలు. ప్రపంచవ్యాప్తంగా తాగడానికి ఉపయోగపడే నీరు 0.3శాతం మాత్రమే.ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. ఇవన్నీ తెలిసినా,నీటిని వృధా చేస్తున్నాం.నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరులేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ,దేశ సరిహద్దులో కాపలాకా యాల్సిన సైనికులు నీటి వనరులచుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని తలంటుకోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడిగుండుతో జీవిస్తారనీ, స్త్రీ, పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు.భారత చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది.నీటిసంరక్షణ చర్యల్లో భాగంగాఉన్న నీటినిసద్వినియోగం చేసుకోవడం,వృధాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి. ●

# నిరుద్యోగ పెరుగుదలను కట్టడి చేయాలి



డాక్టర్ ఏనుగొండ
నాగరాజు నాయుడు

దేశంలో నిరుద్యోగిత 3.2 శాతానికి తగ్గిపోయినట్లు పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వెల్లడించిందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2014-23 సంవత్సరాల మధ్యకాలంలో 125 మిలియన్ ఉద్యోగాలను సృష్టించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధక విభాగం నివేదిక వెల్లడించిందని ఆర్థికమంత్రి తెలిపారు. అవి రెండు ప్రభుత్వ నివేదికలే. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ (సిఎంఐ) ఈ డేటా ఆ నివేదికల వివరాలకు విరుద్ధంగా ఉన్నది. దేశంలో నిరుద్యోగిత ప్రస్తుతం9.2 శాతంగా ఉన్నదని ఆ ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ పేర్కొంది. భారత్‌లో నిరుద్యోగులుగా ఉన్నవారిలో 83 శాతం మంది యువజనులేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ వెల్లడించింది. 2030నాటికి దేశంలో 14.8 కోట్ల ఉద్యోగాలు అవసరమట. ఇవి ఎవరికి? నిరుద్యోగులకా? పెట్టుబడిదారులకా? ఉద్యోగ అవకాశాలు పెరిగిపోతున్నాయని ఒకవైపు చెబుతూనే కోట్లకుకోట్ల నిరుద్యోగులు ఉన్నారని చెప్పడం పాలకుల మాటల చాతుర్యమే కదా. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు అనుబంధంగా ఉన్న అంతర్జాతీయ శ్రామిక సంస్థ ప్రకారం మనదేశంలో నిరుద్యోగం ముఖ్యంగా యువతల్లో ఉందని చెప్పడం చూస్తుంటే పాలకులు చెప్పే మాటలకు అధికారిక గణాంకవివరాలు తెలియచేసే సంస్థలకు పొంతన లేకుండాపోయింది. రాజకీయ లెక్కలేగాని అధికారిక సంఖ్యాపరమైన సమాచారం నిరుద్యోగంపై ప్రభుత్వాలు ఎందుకు దృష్టిపెట్టలేకపోతున్నాయి? ఉద్యోగాల కల్పన విషయంలో భారత్ జి20 సభ్యదేశాలన్నిటికంటే వెనుకబడిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు. దేశంలో 2030 నాటికి 14.8 కోట్ల అదనపు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2010లో ప్రారంభమైన దశాబ్దంలో భారత్ సగటున 6.6శాతం జిడిపి వృద్ధిని నమోదు చేయగా ఈ కాలానికి ఉద్యోగాల కల్పన రేటు మాత్రం రెండు శాతానికి పరిమితమైంది. జి20లోని ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోఉద్యోగాల కల్పన చాలా తక్కువగా ఉంది. అయితే మన రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రచురించిన కెలమ్స్ డేటా ప్రకారం మనదేశంలో 2017-18లో 47.5 కోట్ల ఉద్యోగాల నుండి 2023-24లో 64.33 కోట్లకు పెరిగారని చెబుతున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఆర్థిక శాస్త్రవేత్తలు కరోనా కాలంలో వలస కూలీలందరూ తమ ఊర్లకు వచ్చి వ్యవసాయరంగంలో పనిచేయడంకూడా ఉద్యోగకల్పన జరిగినట్లుగా భావించి 2017-18లో 47.5 కోట్ల నుంచి 2023-24 నాటికి 64.33 కోట్లకు పెరిగిందని చెప్పడం ఇది ఏ కొలబద్ధ ప్రకారమని అది ఉద్యోగిత కాదని గత్యంత



రం లేని బతుకుతెరువు మాత్రమేనని అంటున్నారు. 2010-20 మధ్యకాలంలో దేశంలో వృద్ధిరేటు 6.6 శాతం మాత్రమే ఉండగా ఉద్యోగ కల్పనరేటు రెండు శాతం మాత్రమే నమోదైంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇన్ని కోట్ల మందికి ఉద్యోగ కల్పన ఎలా జరిగిందనేది సందేహమే. 1980లో 14 శాతం జిడిపి పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు రాగా తద్వారా 1990-2000 మధ్యకాలంలో ఉద్యోగాలు పెరుగుదల రేటు జిడిపి పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000-2010 మధ్యకాలంలో ఒకశాతం జిడిపి పెరుగుదల రేటుకి 52,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చాయి.ఇలా వరుసగా సగానికి సగం ఉద్యోగాల పెరుగుదల రేటు తగ్గిపోతున్నది కాబట్టి జిడిపి పెరుగుదల రేటు ఉద్యోగ కల్పన సూచిక కాదు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామిక్ ప్రకారం 2020-24 సంవత్సరాల వయసు వారిలో 63శాతం నిరుద్యోగులున్నారు. యువతలో ప్రతి పదిమందిలో ఆరుగురు నిరుద్యోగులు సెప్టెంబర్ 2021లో 19యేళ్ల వయసు వాళ్లలో 67.21శాతం, 20-24 సంవత్సరాల వారిలో 46.28శాతం,25-29 వయసు వాళ్లలో 13.24 శాతం నిరుద్యోగులున్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది. పనిచేసే వయసులో ఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారే. అటువంటి వారే నిరాశనిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఎలా? 1991 నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్‌పరం చేయడం జరుగుతున్నది. 2021 నాటికి ప్రభుత్వరంగ సంస్థలు 365కు చేరాయి. ఆ మేరకు ఉద్యోగాల కల్పన జరిగింది. 2013లో కేంద్రప్రభుత్వరంగ సంస్థల్లో 17.3 లక్షల ఉద్యోగాలు ఉండగా, 2022లో ఉద్యోగాలు పది లక్షలు తగ్గిపోయాయి.అందులోనూ కాంట్రాక్ట్ కార్మికులుగా 43 శాతం మందికి నియామకాలు జరిగాయి. ఇలా దేశంలో మెల్లగా ప్రైవేట్‌రంగం విస్తరించి కార్పొరేట్ రంగానికి పునాదులు బలంగా ఏర్పడడంతో ఉద్యోగ కల్పన లేక నిరుద్యోగులు గిగ్ వర్కర్లుగా జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2011నుంచి నేటివరకు 16లక్షల మంది భారత దేశ పౌరసత్వం వదులుకున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రెయిన్ అంటారు. మరొకపక్క విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యాఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి 1.8 మిలియన్ భారతీయులు 85 బిలియన్ డాలర్లను విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే ఈ ఆదాయం ఎటుపోతున్నదో అర్థం చేసుకోవచ్చు. గిగ్ ఎకనామీ పెరిగిపోయిన నేపథ్యంలో ఉపాధి అవకాశాలు జీతభత్యాలు పర్మెనెంట్‌గా లభించకపోవడంతో వాటికి చట్టబద్ధత కూడా లేకపోవడంతో నిరాశవాదంతో యువత వలసబాటపడుతున్నారు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృత్తి కాదనిగాంధీజీ అన్నారు. దేశపు ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు. ప్రజలకు కనీస అవసరాలు తిండి, వసతి, విద్య,వైద్యం ఏ మేరకు జరుగుతున్నది అనేదిముఖ్యం. దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ●

# హత్యాచారం కేసులో మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు

## ప్రిన్సిపల్ అవినీతి విచారణ కేసు సిట్ నుంచి సిబిఐకి బదిలీ




**కోల్‌కత్తా, ఆగస్టు 23:** ఆర్జీకర్ ఆసుపత్రిలో జరిగిన వైద్యవిద్యార్థిని హత్యాచారం సంఘటనలో పొంతనలేని సమాధానాలు వస్తున్నందున సిబిఐ మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహిం చేందుకు అనుమతులు కోరుతోంది. ఇప్పటికే నిందితుడు సంజయ్‌రాయ్‌తోపాటు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ తోపాటు ఇపుడు ఇద్దరు మొదటి సంవత్సరం పిజి విద్యార్థులు, మరొక హౌస్ సర్జన్‌తోపాటు ఒక ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థిని కూడా పాలిగ్రాఫ్ టెస్టు చేస్తే తప్ప వాస్తవాలు వెలుగులోకి రావని సిబిఐ విశ్వసిస్తోంది. నలుగురు డాక్టర్లు ఈ సంఘటనలో భాగస్వాములయ్యారని చెప్పలేకపోయినా సాక్ష్యాలు తారుమారు చేయడంలో కుట్ర చేసినట్లు సిబిఐ అనుమానిస్తోంది. వైద్యురాలు లైంగిక దాడికి గురయి చనిపోయేముందు జరిగిన సంఘటనలను కూడా పరిగణనలోనికి తీసుకున్న సంస్థ దర్యాప్తును మరింత లోతుగా చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఉదయం 9.30 గంటలకు వైద్యురాలి శరీరం చూసినట్లు ఒక వైద్యుడు తెలిపాడు. అధికారులను అప్రమత్తం చేసాడని అంచనా. నలుగురు డాక్టర్లను నగర పోలీసులు ఇప్పటికే ప్రశ్నించారు. మూడో అంతస్తులోని సెమినార్ గదిలో ఈ నలుగురు డాక్టర్లనుంచి వేలిముద్రలు తీసుకుంది. సిసిటివి కేమేరా ఫుటేజి కూడా సాధించింది ఒక హౌస్ సర్జన్ మొదటి అంతస్తు నుంచి మూడో అంతస్తులోకి వెళుతుండటం గమనించారు. 2.45 గంటలకు తాను మూడో అంతస్తులోకి వెళ్లానని, ఇంటర్న్ మూడో అంతస్తులోనే బాధితురాలితో మాట్లాడినట్లు కూడా సిబిఐ గుర్తించింది. బాధితురాలితోపాటు ఇద్దరు మొదటి సంవత్సరం పిజి ట్రైనీలు అర్ధరాత్రి భోజనం చేసారు. ఆ తర్వాత సెమినార్ రూమ్‌కువెళ్లి నీరజ్ చోప్రా జావిలిన్ ఈవెంట్‌ను చూసారు. రాత్రి రెండు గంటలకు ఇద్దరు సహచరులు డాక్టర్లు రెస్ట్‌రూమ్‌లోకి వెళ్లిపోయారు. బాధితురాలు ఒక్కరే సెమినార్ గదిలో ఉంది. ఇన్‌టర్న్ కూడా తాను తమకు కేటాయించిన గదిలోనే ఉండిపోయానని చెప్పింది. ఈ గదులన్నీ కూడా సమీపంలోనే పక్క పక్కనే ఉన్నాయి. ఉదయం రాగానే పిజి సహచరులు ఆమె బాడీని గుర్తించి సీనియర్లను అప్రమత్తంచేసారని చెపుతున్నారు. వీటన్నింటికీ పొంతలేని జవాబులు వస్తుండటంతో సిబిఐ వీరందరికీ కూడా పాలిగ్రాఫ్ టెస్టుచేయాలని చూస్తోంది. నిజనిర్ధారణ పరీక్షలు కోర్టు అనుమతితోను, అనుమానితుని అభిప్రాయంతోను మాత్రమే చేయాల్సి ఉంటుంది.

**మాజీ ప్రిన్సిపాల్ అవినీతికేసు సిబిఐకి బదిలీ**

ఇదిలా ఉంటే ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయాలని కోల్‌కత్తా హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం ప్రిన్సిపల్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ దర్యాప్తుచేస్తోంది. ఇకపై ఈకేసు దర్యాప్తు సిబిఐకి అప్పగించాలని సిసిటివి ఫుటేజిలు, కేసు డైరీతో సహా అన్ని వివరాలను శనివారం ఉదయం పదిగంటల్లోపు సిబిఐకి అందించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రిన్సిపల్ తన పదవీకాలంలో అనేక అవినీతి చర్యలకు పాల్పడ్డారని అనాథ శవాలను అమ్ముకోవడం, వాడేసిన సిరంజులు, ఇతర సామగ్రిని రీసైక్లింగ్ చేసి సొమ్ముచేసుకునే వారని ఒక అధికారి స్వయంగా ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇపుడు కళాశాలలో విద్యార్థిని హత్యోదంతం కేసుతో పాటు అవినీతి కేసును కూడా సిబిఐ విచారణ చేస్తోంది. ఇప్పటికే నిజనిర్ధారణ పరీక్షకోసం సిబిఐకి ప్రత్యేక కోర్టు అనుమతినిచ్చింది.

ఇదిలా ఉంటే తీవ్ర నిరసనలు ఆందోళనలతో అట్టుడికి పోయిన ఆసుపత్రి ప్రాంగణం ఇపుడు నిర్మానుష్యంగా మారిపోయింది. విధుల్లోకి ఎవ్వరూ రాక పోవడం రోగులు కూడా అక్కడ లేకపోవడంతో ప్రస్తుతం ఆసుపత్రివద్ద జనసంచారమే లేకుండా పోయింది. ఇదిలా ఉంటే ఆసుపత్రికి కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ భద్రతను ఏర్పాటు చేయడంతో భద్రతా సిబ్బంది వచ్చి ఆసుపత్రిలో విధులకు ఉపక్రమించారు.



శుక్రవారం కీవ్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

## నేపాల్ నదిలో పడిన భారత్ ప్రయాణికుల బస్సు

# 18 మంది దుర్మరణం

### పొఖారా నుంచి కత్మాండుకు వెళ్తుండగా దుర్ఘటన

**కత్మాండు, ఆగస్టు 23:** నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భారత పర్యాటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటివరకు 16 మందిని కాపాడగా మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగు



ప్రమాదం సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 18 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్‌లోని పొఖారా నుంచి ఖాట్మండు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి 150 మీటర్ల లోతులో ఉన్న మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో తున్నాయి. యూపిలోని గోరఖ్‌పూర్ నుంచి ఈ బస్సు బయల్దేరినట్లు తెలిసింది. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ప్రమాదం కారణంగా బస్సు తీవ్రంగా ధ్వంసమైంది. ఈ యేడాది జూన్‌లో నేపాల్‌లో ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడడంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

# బోల్టు పనిచేయని సెమినార్ హాలు

### సిబిఐ విచారణలో వెలుగుచూస్తున్న నిజాలు, ప్రధాన నిందితుడు సంజయ్‌కి 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ

**కోల్‌కతా, ఆగస్టు 23:** యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో విచారణ చేస్తోన్న సిబిఐ పలు కీలక అంశాలు వెల్లడించింది. సెమినార్ హాల్ డోర్ బోల్ట్ పని చేయడం లేదని తమ విచారణలో బయటపడినట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాల్ లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవరికీ వినిపించకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. సెమినార్ హాల్ డోర్ బోల్ట్ విరిగిపోయింది. నేరం జరుగుతుండగా ఎవరూ లోనికి రాకుండా ఉండేందుకు హాల్ బయట నిలుచుని ఎవరైనా సహకరించాచా అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు సిబిఐ వెల్లడించింది. ఈ విషయాన్ని నిర్ధారించేందుకు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాలు లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవరికి వినిపించకపోవడం ఆశ్చర్యానికి కలిగించిందని తెలిపింది. గొళ్లెం పని చేయకపోవడం గురించి ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్ సిబ్బంది తమ విచారణలో బయటపెట్టినట్లు సిబిఐ వెల్లడించింది. దీంతో బోల్ట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఆగస్టు 9న తెల్లవారుజామున 2 నుండి 3 గంటల మధ్య హాలులోకి ప్రవేశించిందని



డ్యూటీలో ఉన్న వైద్యుడు చెప్పినట్లు అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను సిబిఐ ప్రశ్నించింది. మరోవైపు కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తాజాగా ఉత్తర్వులు జారి చేసింది.

**ఖాళీ అవుతున్న కోల్‌కతా ఆసుపత్రి**

కోల్‌కత్తా జూనియన్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన ఆర్‌జీ కర్ కాలేజీ ఆసుపత్రి క్యాంపస్ ప్రస్తుతం ఖాళీగా దర్శనమిస్తోంది. కోల్‌కత్తా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచార ఘటన అనంతరం విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనకు ముందు క్యాంపస్ హాస్టళ్లలో 160 మంది మహిళా జూనియర్ డాక్టర్లు ఉండేవారని, ప్రస్తుతం 17 మంది మాత్రమే ఉన్నారని విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలోని నర్సింగ్ హాస్టళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. 'ఆగస్టు 9 తర్వాత చాలా మంది క్యాంపస్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అర్ధరాత్రి దుండగులు ఆసుపత్రిపై దాడి చేసిన తర్వాత భయంతో మిగిలిన వారు కూడా క్యాంపస్‌ను వదిలి వెళ్లారు. ప్రస్తుతం 17 మందిని మాత్రమే ఉన్నాం. మాకు భయంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సి వస్తోంది. నైట్ డ్యూటీ చేస్తున్న ఒంటరిగా ఉన్నప్పుడు అభద్రతా అనిపిస్తోంది అంటూ విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీ ఆసుపత్రిలో దాదాపు 700 మంది వైద్యులు ఉండగా ప్రస్తుతం 110 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని, వారిలో 40 మంది మహిళా డాక్టర్లు ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హత్యాచార ఘటన అనంతరం కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆగస్టు 14వ తేదీన కొందరు విధ్వంసకారులు కర్రలు, ఇటుకలు, రాడ్లతో ఆసుపత్రి ఆవరణలోకి దూసుకొచ్చి దాడులు చేశారు. అత్యవసర గది, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం ,ఔట్ పేషంట్ విభాగంతో పాటు సీసీ టీవీలను ధ్వంసం చేశారు. ఈ సమయంలో పోలీసలు ప్రేక్షక పాత్ర వహించారని ఆ సమయంలో అక్కడే నిరసన తెలియజేస్తున్న వైద్య విద్యార్థులు, జూనియన్ డాక్టర్లు ఆరోపించారు. నగర పోలీసు కమిషనర్ వినీత్ కుమార్ గోయల్ సైతం తమ వైపు లోపాలున్నాయని అంగీకరించారు.



## మేనకోడలిని హత్యచేసిన భగ్నప్రేమికుడు

**హర్డోయి(యుపి), ఆగస్టు 23:** తనను కాదని వేరొకరిని పెళ్లిచేసుకుంటున్నదన్న కక్షతో 22 ఏళ్ల మేనకోడలిని హత్యచేసిన వ్యక్తిని యుపిలోని హర్డోయి జిల్లాలో పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడికి తన మేనకోడలితో వివాహేతర సంబంధం ఉన్నదని పెళ్లిచేసుకోవాలనుకుంటున్న తరుణంలో వేరొకరిని పెళ్లిచేసుకునేందుకు ఇష్టపడుతుండటంతో కక్షకట్టి హత్య చేసాడని పోలీసు విచారణలో తేలింది. రక్షాబంధన్ సందర్భంగా తన మేనత్త ఇంటికి వెళ్లింది. అక్కడినుంచి ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆమె తండ్రి రామ్‌సాగర్ పాండే మణికాంత్‌పై అనుమానం వచ్చి పోలీస్ ఫిర్యాదు చేసాడు. తన కుమార్తెను ఆతడే లేవదీసుకుని వెళ్లిపోయాడని ఫిర్యాదుచసాడు. పోలీసులు మణికాంత్‌ను కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా పోలీస్ చీఫ్ నీరజ్‌కుమార్ జదౌన్ మాట్లాడుతూ తన మేనకోడలితో తనకు సంబంధం ఉందని రెండేళ్లుగా కొనసాగుతోందని, ఇటీవలే ఆమె మరొకరిని పెళ్లిచేసుకుంటున్నట్లు చెప్పిందన్నారు. దీనితో కక్షకట్టిన మణికాంత్ ఆమెను హత్య చేసినట్లు అంగీకరించాడన్నారు. మణికాంత్ హతురాలి ఫోన్‌ను కదులుతున్న బస్సు నుంచి విసిరేసాడు. ఇక నిర్మాణంలో ఉన్న భవనం నుంచి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు పంపించామన్నారు. మృతురాలి తండ్రి రామ్‌సాగర్ పాండే మాట్లాడుతూ తన కుమార్తెను మణికాంత్ ఇంటిదగ్గర మధ్యాహ్నం మూడు గంటలవరకు దించివచ్చానని, తమ స్వగ్రామానికివెళ్లి ఆ తర్వాత లక్నోకు వెళ్లానన్నారు. రెండు రోజుల తర్వాత మణికాంత్ తనకు ఫోన్‌చేసి తన కుమార్తె ఆచూకీ తెలియడంలేదని, ఆమె ఫోన్ కూడా స్విచ్‌ఆఫ్‌లో ఉందని చెప్పాడన్నారు. ఎవరితోనో లేచిపోయిందని చెప్పడంతో తాను మణికాంత్‌పైనే అనుమానం వచ్చి ఫిర్యాదుచేసానన్నాడు. తనకుమార్తె పెళ్లిని నవంబరు 27వతేదీ నిర్ణయించామని, పెళ్లి చేసుకోవద్దంటూ ఒత్తిడిచేస్తున్నాడని తరచూతనతో చెప్పిందని, కానీఇలాహత్యచేస్తాడని భావించలేదన్నారు.

# నిరసనకారులపై కేసులు వెంటనే ఉపసంహరించాలి

### నేటి మహారాష్ట్ర బంద్‌కు అన్ని వర్గాల మద్దతు

### ప్రజాగ్రహం పెల్లుబికితే ఎలా ఉంటుందో షిండేకే తెలుసు..

### మాజీ సీఎం శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే

**ముంబయి, ఆగస్టు 23:** థాణెజిల్లాలోని బద్లాపూర్ సంఘటనపై నిరసన తెలిపన ఆందోళన కారులపై కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో నిరవధిక అందోళన జరుగుతుందని శివసేన ఉద్ధవ్‌బాలాసాహెబ్‌థాకరే అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే హెచ్చరించారు. అంతే కాకుండా శనివారం పిలుపు ఇచ్చిన మహారాష్ట్ర బంద్‌ను విజయవంతంచేయాలని, అయితే ఈ బంద్ ఎలాంటి రాజకీయ ప్రయోజనం కోసం కాదని, ఎంవిఎ ఆధ్వర్యంలోజరిగే బంద్ రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనంగా చేస్తున్నట్లు తెలిపారు. కులం మతరహితంగా



అందరూ ఈ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌ను మహారాష్ట్ర ప్రజలతరపున నిర్వహిసానతమన్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం బద్లాపూర్ సంఘటనపై ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని, బదులుగా ఆందోళన కారులను అరెస్టుచేస్తున్నారని, వెంటనే కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. బద్లాపూర్ పట్టణంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనను నిర్వహించారు. రైల్వేట్రాక్‌లపైకి నిరసనకారులు వచ్చి నాలుగేళ్ల ఇద్దరు చిన్నారులపై జరిగిన లైంగిక దాడికి తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. సుమారు 25 మంది పోలీసులు ఈ ఆందోళనలో గాయపడ్డారు. రైల్వేస్టేషన్‌లో రాళ్లు రువ్విన సంఘటనలో అనేక మంది గాయపడ్డారు. ఇప్పటివరకూ పోలీసులు 72 మందిని అరెస్టుచేసారు. నిందితుడిని ఆరోజే అరెస్టు చేసారు. 26వ తేదీవరకూ పోలీస్ కస్టడీకి ఇచ్చారు. మధ్యాహ్నం రెండు గంటలవరకూ బంద్‌ను నిక్కచ్చిగా అమలుచేస్తామని, అత్యవసర సర్వీసులకు మాత్రమే మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. కేవలం ఎన్నికల్లో మాత్రమే కాకుండా ఇపుడు ప్రజలు తమ కోపాగ్నిని వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్నిరోడ్లు మూసివేస్తే న్యాయం ప్రజాకోర్టులోనే తేలుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం విస్మరించిన బాధ్యతను గుర్తుచేసి విధినిర్వహణను కొనసాగించేందుకే ఈ బంద్ అని ఉద్ధవ్ థాకరే అన్నారు.

బాంబే హైకోర్టు కూడా సుమోటోగా తీసుకున్న ఈ కేసులో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసిందని అన్నారు. గురువారం ఈ కేసును విచారించిన హైకోర్టు మాట్లాడుతూ ప్రజాగ్రహం ఉంటే తప్ప అధికార యంత్రాంగంలో కదలిక ఉండదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు సిబిఐకి అనుమతి

### బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఢిల్లీమద్యం పాలసీ కేసులో అరెస్టు అయిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను విచారించేందుకు అనుమతి లభించినట్లుకేంద్ర దర్యాప్తుసంస్థ వెల్లడించింది. ఇదే కేసుకు సంబంధించి నమోదయిన అవినీతికేసులో ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్‌నూ విచారించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుప్రత్యేక న్యాయమూర్తికావేరి బావేజాకు సిబిఐ ఈ అంశాన్ని నివేదించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో కేజ్రీవాల్‌ను జూన్ 26న సిబిఐ అరెస్టు చేసింది. ఆయన జ్యుడీషియల్‌కస్టడీ ఈనెల 27తో ముగుస్తుంది. అదే సమయంలో కేజ్రీవాల్, పాఠక్‌లను ప్రశ్నించేందుకు అవసరమైన అనుమతులకోసం 15 రోజుల సమయం ఇస్తున్నట్లు ఈనెల 12న న్యాయస్థానం వెల్లడించింది. మరోవైపు సిబిఐ అరెస్టును సవాల్ చేయడం, బెయిల్ విజ్ఞప్తిపై దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబరు ఐదుకు వాయిదా వేసినసంగతి తెలిసిందే.



## యుపిలోని బారాబంకిలో స్కూలు పైకప్పకూలి

# 40 మంది విద్యార్థులకు గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం



**లక్నో ఆగస్టు 23:** ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలోని పాఠశాల మొదటి అంతస్తు బాల్కనీ కుప్పకూలింది. ఈప్రమాదంతో 40 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఐదుగురిపరిస్థితి విషమంగా ఉందని జిల్లా ఎస్పీ దినేశ్‌కుమార్ తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే విద్యార్థులను చికిత్స కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించామని తెలిపారు. ఆ తర్వాత మెరుగైన వైద్యసాయం కోసం వైద్యుల సూచనలమేరకు జిల్లా ఆసుపత్రికి తరలించామని చెప్పారు. స్థానిక అవద్ అకాడమీ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఉదయం మొదటి అంస్తునుంచి అసెంబ్లీలో పాల్గొనేందుకువచ్చే క్రమంలో ఈప్రమాదం చోటు చేసుకుందని వివరించారు. ఈ శిథిలాలకింద ఇంకా విద్యార్థులు చిక్కుకున్నారని వారినివెలికితీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వారికిసైతం మెడ, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. దేశవ్యాప్తంగా ఈ ఏడాది పలు ప్రాంతాల్లో ఈతరహా ఘటనలుచోటుచేసుకున్నాయి. గతనెల జులైలో గుజరాత్‌లోని వదోదరలో పాఠశాల గోడ కూలింది. ఈ ఘటనలో ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడ్డారు. భోజన సమయంలో ఈప్రమాదం జరిగింది. లేకపోతే మరింతమంది ఈ ప్రమాదంలో గాయపడి ఉండేవారని కథనాలు వెలువడ్డాయి.

## ట్రంప్‌ను చంపేస్తానని బెదరింపులు: ఒకరి అరెస్టు



**వాషింగ్టన్, ఆగస్టు 23:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దాడి జరిగిన అనంతరం సీక్రెట్ సర్వీసెస్ ఆయనకు భారీ భద్రతను పెంచింది. కాగా ఇటీవల సోషల్ మీడియాలో ట్రంప్‌ను చంపేస్తానని పోస్టులు పెడుతున్నాడు. వీటిని గమనించిన సీక్రెట్ సర్వీసెస్ తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టింది. అరిజోనాలో తీవ్రంగా గాలించి నిందితుడిని అరెస్టు చేసినట్లుగా పోలీసులు వెల్లడించారు. నిందితుడిపై అనేక ప్రాంతాల్లో హిట్ అండ్ రన్, లైంగిక వేధింపుల కేసులు ఉన్నాయన్నారు. కాగా గురువారం కౌంటిలో జరిగిన ర్యాలీలో ట్రంప్ పాల్గొన్నారు. అనంతరం అమెరికా, మెక్సికో సరిహద్దును సందర్శించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అమెరికాలోకి అక్రమ వలసదారులను అనుమతించినందుకు తన ప్రత్యర్థి, డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్‌పై మండిపడ్డారు. ఇందులో భాగంగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి గురించి మీడియా ఆయనను ప్రశ్నించారు. ఈ ర్యాలీలో పాల్గొనడం సురక్షితం కాదని నేను కూడా విన్నాను. కాని అరెస్టు గురించి నాకు తెలియదు. బహుశా ఈ విషయం నాకు తెలియకూడదని అధికారులు భావించి ఉంటారు అని పేర్కొన్నారు. కాగా అమెరికాలో ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. అప్పటి నుంచి ఎన్నికల్లో అభ్యర్థిత్వ రేసులో నిల్చొన్నవారికి సీక్రెట్ సర్వీసెస్ అధికారులు భద్రతను పెంచారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సైతం బెదిరింపులను ఎదుర్కొన్నారు. ఫ్లోరిడాకు చెందిన చెందిన జేసన్ పాట్రిక్ అనే వ్యక్తే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించిన భద్రతా సిబ్బంది అతడిని అరెస్టు చేశారు.

## తైవాన్ చుట్టూ ఉచ్చు బిగిస్తున్న చైనా..

### 41 యుద్ధ విమానాలు, ఏడు నౌకల మోహరింపు

**తైపేయి, ఆగస్టు 23 :** తాజా పరిణామాలు చూస్తుంటే తైవాన్ చుట్టూ చైనా మరింత ఉచ్చుబిగిస్తున్నట్లుగా ఉంది. తమ భూభాగానికి సమీపంలో 41 చైనా యుద్ధ విమానాలు, ఏడు నౌకలను గుర్తించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను ఇది మరింత పెంచింది చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవి తమ దేశం చుట్టూ మోహరించి ఉన్నట్లు పేర్కొన్నట్టు తైవాన్ రక్షణశాఖ.. 32 విమానాలు సున్నితమైన మధ్యస్థ రేఖను దాటి తమ ఈస్టర్న్ ఎయిర్‌డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్‌లోకి ప్రవేశించినట్లు పేర్కొంది. దీంతో అప్రమత్తమైన తైవాన్ సాయుధ దళాలు దీనిని నిశితంగా గమనిస్తున్నాయి. తమ గగన తలాన్ని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాయి. పీఎల్‌ఏకు చెందిన 8 విమానాలు, ఆరు నౌకలను తమ భూభాగ సమీపంలో తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ నిన్ననే గుర్తించింది. ఈ ఉదయం మరిన్ని విమానాలు, నౌకలు కనిపించడంతో అప్రమత్తమైంది. విమానాల్లో మూడు సున్నితమైన మధ్యస్థ రేఖను ఉల్లంఘించినట్లు తైవాన్ ఆరోపించింది. తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అంగీకరించేందుకు ఇష్టపడని చైనా దానిపై కన్నేయడంతో తరచూ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొంటూనే ఉన్నాయి. దీనికి తోడు తైవాన్‌పై అమెరికా దండేత్తేందుకు ప్రయత్నిస్తూ ఉంది.

## నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు కూలి ఐదుగురు మృతి

**ఇండోర్, ఆగస్టు 23:** నిర్మాణంలో ఉన్న ఒక కాటేజి పైకప్పు కూలిపడటంతో ఐదుగురు కార్మికులు స్పాట్‌లోనే చనిపోయారు. ఎంహౌ తహసీల్‌లోని చోరల్‌గ్రామంలో ఈసంఘటన జరిగింది. జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరం అని పోలీసులు తెలిపారు. రాత్రిపూట ఇదే బంగ్లాలో కార్మికులు నిద్రపోతుంటారని, ఆసమయంలోనే ఇలా జరిగిందని పోలీసులు తెలిపారు. ఇండోర్ రూరల్ ఎస్పిఇ హితికా వాసాల్‌మాట్లాడుతూ మృతదేహాలను పోస్టుమార్టంకోసం ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఉదయం ఆరున్నర గంటలకు ఈ సమాచారం తెలిపారని వెంటనే పోలీసులు ఆప్రాంతానికి వెళ్లారని ఐదు మృతదేహాలను స్వాధీనంచేసుకుని జరిగిన సంఘటనపై దర్యాప్తుప్రారంభించినట్లు తెలిపారు. ఉదయాన్నే మరో బ్యాచ్ కార్మికులు పనుల్లోకి రావడం, వచ్చీరావడంతోనే వారు కూలిన పైకప్పుప్రాంతాన్ని చూసి కార్మికులు చిక్కుకున్నట్లు గుర్తించారు. వెంటనే భవన యజమానికి తెలియజేసామని, అలాగే పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సిమ్రోల్ పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ అమిత్‌కుమార్ మాట్లాడుతూ ఒక కార్మికుడు చనిపోగా మరో ఐదుగురు శిథిలాల కింద చిక్కుకుని మరణించారన్నారు.



# ఇంద్రకీలాద్రిలో వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

## - ముచ్చటగా దుర్గమ్మ ఆలయం ముస్తాబు





బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి వేదాశీర్వచనాలు అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో శ్రావణమాసం 3వ శుక్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మి వ్రతాలు వేదోక్తంగా జరిగాయి. ఉదయం 7.30లకు ఆర్జితసేవగా, 10గంటల కు 500 మందికి ఉచితంగా దేవాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ వరలక్ష్మి వ్రతాల్లో ఆలయాధికారులు వ్రతానికి అవసరమయ్యే సామాగ్రిని ఉచితంగా అందించారు. అనంతరం వ్రతాల్లో పాల్గొన్న భక్తులను శ్రీ దుర్గమ్మవారి దర్శనానికి క్యూలైన్ల ద్వారా పంపారు.

**- రాష్ట్ర దేవదాయశాఖ మంత్రికి కంచి, శృంగేరీ పీఠాధిపతుల సూచనలు:** రాష్ట్ర దేవదాయ శాఖ నిర్వహణలో పాటించవలసిన విధులు, నిర్ణయాలను తెలుసుకోడానికి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జగద్గురు శృంగేరీ పీఠాధిపతి స్వామివార్లను,. కంచిలోని కామకోఠి సర్వజ్ఞపీఠం పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారిని దర్శించుకుని వారివద్ద సూచనలు అందుకున్నారు. ఆగమ నియమాలు, దేవాలయాలో పాటించాల్సిన ఆగమ విధానాలను వారివద్ద తెలుసుకుని పలుసూచనలనందుకున్నారు. శ్రీ కంచి పీఠాధిపతులకు పాదకానుక, వస్త్రంలను మంత్రి సమర్పించారు. అనంతరం కంచి పీఠాధిపతులు మంత్రికి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావుకు అనుగ్రహభాషణంతో పాటు తీర్థం, ప్రసాదం అందించారు.

**- దుర్గమ్మ సేవలో దగ్గుపాటి పురందేశ్వరి:** దుర్గమ్మను శుక్రవారం బిజెపి రాష్ట్రాధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు. ఈ సందర్భంగ పురందేశ్వరి శ్రీ అమ్మవారికి జరిగే ఖడ్గమాలార్చన, శ్రీ మల్లేశ్వర స్వామివార్ల అభిషేకసేవల్లో పాల్గొన్నారు.

**- అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మకు శుక్రవారం కాకినాడలోని శ్రీ జ్యోతి నృత్యకళాశాలకు చెందిన నాట్యాచార్యులు ఎం లక్ష్మి జ్యోతి మరియు వారి శిష్యబృందం సమర్పించిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. థిల్లానా, భరతనాట్యం, అలరింపు ఆంధ్రనాట్యం, గంగాధర ఆంధ్రనాట్యం, జతిస్వరం కూచిపూడి, రామాయణశబ్దం కూచిపూడి, వినాయకకౌతం కూచిపూడి, బ్రహ్మాంజలి కూచిపూడి, నటేశకౌతకు భరతనాట్య భంగిమల్లో నృత్యాన్ని సాగించారు. అలాగే మహిషాసుర మర్దిని, ఓం శర్వాణి, భావములోన, విన్నపాలు వినవలె, ముద్దుగారేయశోధ, అదివో అల్లదివో, అఖిలాండేశ్వరి, ఝణుతశబ్దం, అయిగిరి నందిని, నారాయణతే నమోనమో, మధురం మధురం, మహాకనకదుర్గ, శివపంచాక్షరి లకు వారందించిన భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్య విన్యాసాలు ఆహుతులనుమంత్రముగ్దులను చేశాయి.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శాశ్వత అన్నదాన పథకానికి విశాఖపట్నానికి చెందిన పేరిచర్ల జానకి రామరాజు రు.1,00,116లను పేరిచర్ల రూపవతి రాజు రు.1,01,116 లను విరాళంగా విరాళంగా శుక్రవారం నిత్యాన్నదాన పథకానికి అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలు ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



# స్కిల్ సర్వే మొక్కుబడిగా ఉండకూడదు

## - అనవసరమైన ప్రశ్నలతో అపోహలకు గురిచేయవద్దు
## - నైపుణ్య గణనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణన సర్వే మొక్కుబడిగా కాకుండా అర్థవంతంగా చేపట్టాలని ర్ప్రాష్ట ఐటి,విద్య,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.స్కిల్ సెన్సస్ సర్వే నిర్వహణపై స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్షించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ స్కిల్ సెన్సస్‌లో భాగంగా యువతకు చెందిన ఎడు ్యకేషన్, ఎంప్లాయ్‌మెంట్, స్కిల్ ప్రొఫైల్స్‌ను క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారుచేస్తుందన్నారు.స్కిల్ సెన్సస్ సర్వే అంతిమ లక్ష్యం యువతకు ఉద్యోగాల కల్పన మాత్రమేనని,ఆ దిశగా నైపుణ్య గణన జరగాలన్నారు.యువత తమకు ఉద్యోగాలు దొరకడం లేదని యువత అంటున్నారు.ప్రఖ్యాత కంపెనీలు నైపుణ్యం ఉన్న యువత దొరకడం లేదని ఆయా కంపెనీలు అంటున్నాయి.ఈ రెండు సమస్యలకు సమాధానంగా నైపుణ్య గణన జరగాలన్నారు.పరిశ్రమలు అవసరమైన నైపుణ్య శిక్షణ,యువతకు ఉద్యోగాల కల్పన.. ఈ రెండు అంశాలే నైపుణ్య గణన అంతిమ లక్ష్యమని చెప్పారు.పూర్తిసా ్థయి ప్రణాళిక సిద్ధమైన తర్వాత మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్టుగా స్కిల్ సెన్సస్ సర్వే చేపటా ్టలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు.స్కిల్ సెన్సస్ కోసం రూపొందించిన యాప్‌లో పొందుపర్చిన అంశాలను అధికారులు వివరించారు.యాప్‌లో పలు మార్పులు చేయాలిని లోకేష్ అధికారులకు సూచించారు.ఈ సమీక్షలో ఐటి శాఖ ముఖ్యకార ్యదర్శి సౌరబ్‌గౌర్,ఉన్నత విద్యాశాఖ ఇన్‌చార్జ్ చైర ్మన్ రామ్మోహనరావు,స్కిల్ డెవలప్‌మెంట్ ఎండి గుమ్మాల గణేష్‌కుమార్,నాక్ ఏడిజి కె.దినేష్ కుమార్,ఏపిసిఎఫ్ఎస్ఎస్ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**- న్యాయ వివాదాల్లేకుండా వర్సిటీల్లో పోస్టుల భర్తీకి చర్యలు** న్యాయపరమైన చిక్కులు తొలగించి రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు. యూనివర్సి

# వినూత్న పద్ధతిలో గోడకు వినతిపత్రం అందజేత

## - గోడలను తొలగించనిపక్షంలో ఉధృత పోరాటం - రైల్వేకు సిపిఎం అల్టిమేటం



డిఆర్‌ఎం కార్యాలయం గోడకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నేతలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 23 ప్రభాతవార్త** ప్రజాసమస్యలను రైల్వే అధికారులకు తెలియజేసేందుకు సిపిఎం చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో చేసేది లేక రైల్వే డిఆర్ఎం కార్యాలయం ముఖ ద్వారం గోడకు వినతిపత్రం సమర్పించారు సిపిఎం పార్టీ నేతలు. వినూత్నమైన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉ న్నాయి.. స్థానికులు, ప్రజలు రైల్వే ప్రాంతంలోకి ప్రవేశించకుండా రహదారికి, రైల్వే కాలనీవాసులు తమ తమ అవసరాలకై షాపింగ్‌లకు వెళ్లకుండా అడ్డంగా నిర్మించిన గోడలను తొలగించారని కోరుతూ ట్రావెల్స్ బంగ్లా నుంచి డిఆర్ఎం కార్యాలయం వరకు శుక్రవారం సిపిఎం పార్టీ ర్యాలీ నిర్వహించిన అనంతరం డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. ధర్నా అనంతరం ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తీసుకోవడానికి రైల్వే అధికారులు ఎవరూ ముందుకు రాలేక వెనుకడుగు వేయడం గమనార్హం. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. గుంతకల్లు పట్టణంలోని రైల్వే ప్రాతాలలోకి బయటి వారెవరూ ప్రవేశించకుండా రైల్వే అధికారులు కొన్ని దారులను మూసివేశారు. దీంతో రైల్వే స్టేషన్, రైల్వే ఆసుపత్రి డీజిల్ షెడ్ సహా విధులు నిమిత్తం పలు కార్యాలయాలకు వెళ్లే రైల్వే సిబ్బందికి, చందమామ స్కూలు, చర్చి స్కూల్స్, రైల్వే హై స్కూల్, సెంట్రల్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. అంతే కాకుండా రైల్వేలో పని చేసే అనేక మంది ఉద్యోగస్తులు బయట కాలనీలలో నిర్వ హిస్తున్నారని వారు కూడా తమ ఉద్యోగానికి వెళ్లడానికి, వారి పిల్లలు లేదా అనేక మంది విద్యార్థులు ఈ స్కూళ్లలో చదువుతు న్నారు. వీరితోపాటు మస్తాన్ పేట్, భాగ్యనగర్, ప్రశాంతి నగర్, బెంచ్ కొట్టాల, విద్యా నగర్, పోర్టర్ లైన్ కాలనీలో ఉంటున్నా ప్రజలు విద్యార్థులు, ఉద్యోగస్తులు అందరూ ఒకే రహదారిలో రావాలంటే చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదకరంగా ఉండడంతో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో విద్యార్థులకు తీవ్ర గాయాలకు గురికావడం జరిగిందన్నారు. రైల్వే కాలనీలైన అరవింద్‌నగర్, శాంతి నగర్ కాలనీ ప్రజలు మున్సిపల్ ప్రాంతంలోకి నూతనంగా, క్షేమంగా వెళ్లి సరుకులు తీసుకొని వచ్చేవారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అత్యవసర సమయంలో ఆటోలు తీసుకొని ఆసుపత్రికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లి వచ్చేవారు. విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు పోయి రావాలన్నా తక్కువ సమయంలో క్షేమంగావెళ్లి వచ్చే వారిని రైల్వే అధికారులు ఈ దారులను మూసి వేయడంతో రైల్వే కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయమై ప్రజాస్వామ్య పద్దతిలో మూడు రోజులప్రజల ను ంచి సంతకాల సేకరణ చేయించి డిఆర్‌ఎంకు వినతిపత్రం సమర్పిద్దామని వస్తే డిఆర్ఎం కాదు కదా ఏ అధికారులు కూడా అందుబాటులోకి రాకపోవడం శోచనీయమన్నారు. దీంతో చేసేదిలేక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్ఎం కార్యాలయం ముఖ ద్వారం గోడకు అతికించాల్సి వస్తుందని అన్నారు.



# టిటిడి జెఇఒ హోదాలో జైళ్లశాఖ డిఐజి రవికిరణ్ !?

## - డిప్యూటేషన్‌పై రెండురోజుల్లో పోస్టింగ్

**తిరుపతి,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** జైళ్లశాఖ డిఐజిగా ఉన్న రవికిరణ్‌ను డిప్యూటేషన్‌పై టిటిడి జెఇఒ హోదాలో ప్రభుత్వం పోస్టింగ్ కల్పించనుందనే సమాచారం ఉంది. ఇప్పటికే ఆయన టిటిడికి రావడానికి సుముఖత చూపుతూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి వద్ద దరఖాస్తు చేసుకోవడం, ఆయన సమ్మతించడం జరిగిందని తెలుస్తోంది. ఇప్పటికే టిటిడిలో ఇద్దరు ఐఏఎస్ అధికారులు జెఇఒలుగా వీరబ్రహ్మం, గౌతమి పనిచేస్తున్నారు. వీరిలో వీరబ్రహ్మం మూడేళ్ళు పూర్తిచేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బదిలీ తప్పదని , ఆయన స్థానంలో ప్రభుత్వం ఒక మంచి అధికారిని నియమించనుందనేది సమాచారం. ఇప్పటి వరకు టిటిడిలో జెఇఒలుగా ఐఏఎస్ అధికారులు మాత్రమే కొనసాగుతూ వచ్చారు.గత

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యోత్సవ సంబరాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిథుల తాకిడి అధికంగా ఉంటుంది. శుక్రవారం అమ్మవారిని దర్శించు కొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణా మూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించ బడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

# యు జీనియస్ జాతీయస్థాయికి ఎంపికైన సెయింట్‌జాన్స్ విద్యార్థులు




ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఆంధ్రాబ్యాంక్ జనరల్ మేనేజర్ సివిఎన్ భాస్కరరావు తదితరులు

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యు జీనియస్ జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో విజయవాడ గుణదలలోని సెయింట్‌జాన్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం విజయవాడ మేరీస్‌స్టెల్లా కళాశాలలో మొత్తం 450 పాఠశాలలకు చెందిన 1200 మంది విద్యార్థులు పాల్గొనగా 5 జట్లలో తమ ప్రతిభతో ఏపి లెవెల్లో తుది విజేతలుగా ఎంపికైన సెయింట్‌జాన్స్ విద్యార్థులు ముంబాయిలో జరిగే జాతీయ స్థాయి ఫైనల్స్‌లో పాల్గొనటానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ లక్ష్మిషా మాట్లాడుతూ ఇటువంటి క్విజ్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల మేథస్సుకు పదునుపెట్టి వారి ఆలోచనలను ఉన్నత శిఖరాలధిరోహించేలా రూపుదిద్దుతాయని,

ఇటువంటి క్విజ్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ కన్వీనర్ ఎస్ఎల్‌బిసి (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ) సివిఎన్ భాస్కరరావు, డిప్యూటి జోనల్ హెడ్ శారదమూర్తి, ఎం శ్రీధర్‌లు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటిన్ లో ఉపాధి కల్పించండి

## - నిషేధిత జాబితాలో భూమిని చేర్చారు, న్యాయం చేయండి, లోకేష్ 'ప్రజాదర్బార్' లో విన్నపాలు - సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి భరోసా

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** ఆపదలో ఉనన వారికి విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజా దర్బార్" అండగా నిలుస్తోంది.ఉండవల్లి నివాసంలో 30వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు.మంత్రి నారా లోకేష్‌ను నేరుగా కలసి తమ సమస్యలు విన్నవించారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి తాను అండగా ఉంటానని,వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని భాధితులకు భరోసా ఇచ్చారు. మంగళిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు. అన్న క్యాంటిన్‌లోఉపాధి కల్పించండి అనారోగ్యంతో బాధపడుతున్న తన భర్తకు పెన్షన్ మంజూరు చేయడంతోపాటు కుటుంబ పోషణ కోసం అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకు చెందిన షేక్ ఖాశింబి మంత్రి లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తాను డిగ్రీ పట్టభద్రుడినని,ఎలాంటి ఆధారం లేని తమ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన ఏ.రామారావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప ్తంగా వచ్చిన విన్నపాలు నిషేధిత జాబితాలో భూమిని చేర్చారు,న్యాయం చేయండి దశాబ్దాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని నిషేధిత భూముల జాబితాలో చేరా ్చరని,విచారించి ఎన్ఓసి జారీ చేయాలని శ్రీకాకుళం జిల్లా ఫాజుల్‌బాగ్ పేటకు చెందిన తిర్లంగి లక్ష్మి కోరారు. తెలుగు,సంస్కృత అకాడమిలో టైమ్ స్కేల్ ఉద్యోగులుగా పనిచేసు ్తన్న తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు హెచ్ఆర్ఏ,సీసీఏను కొనసాగించాలని సిబ్బంది కోరారు. ఏపి సాంకేతిక విద్యాశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని,పోస్టింగ్ ఆర్డర్స్ మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని తిరిగి ఇప్పించాలని నంద్యాల జిల్లా తమ్మరాజుపల్లెకు చెందిన పాణ్యం శివవిజ్ఞప్తి చేశారు. క్యాన ్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించాలని నెలూ ్లరుకు చెందిన ఏ.సుజాత విజ్ఞప్తి చేశారు. వంశపారంపర్యంగా సంక్రమించిన తమ 2.08ఎకరాల వ్యవసాయ భూమికి పట్టా,పాస్‌బుక్ మంజూరు చేయాలని తిరుపతి జిల్లా గాజులపెళ్ళూరుకు చెందిన ఎం.రజిత కోరారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా గ్రామ సభలు: కలెక్టర్ సృజన

**జగ్గయ్యపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామాల సర్వతోముఖాభివృది ్ధ లక్ష ్యంగా గ్రామ సభల నిర్వహణ జరుగుతుందని, ప్రజాభాగస్వామ్యంతోనే అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా సభలో ఆమె ప్రసంగిస్తూ సానుకూల వాతావరణంలో ఊరు బాగుకు సమిష్టి కృషి అవసరమని, క్రమశిక్షణతో నిధులు, ఇతర పనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారితనంతో అభివృద్ధి పనులు జరుగుతాయని, అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామాల్లో పనులు నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ ఆధారిత గ్రామాల్లో ఉపాధి హామీ పథకం వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాగా చిల్లకల్లు గ్రామసభలో రూ.70 లక్షల విలువైన మెటీరియల్ పనులు, రూ.26.15 లక్షల విలువైన లేబర్ కాంపొనెంట్ పనులకు గ్రామసభ ఆమోదం తెలిపింది. సభలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె సునీత, డిపిఓ ఎన్‌వి శివప్రసాద్‌యాదవ్, ఆర్‌డిఓ ఏ రవీంద్రరావు, ప్రతే ్యక అధికారి జి మహేశ్వరరావు, స్థానిక నేతలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తుంగభద్ర నుంచి అనంతకు సాగునీటిని అందించాలి

## సబ్సిడీతో రైతులకు విత్తనాలు, ఎరువులు అందించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

**అనంతపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో** .తుంగభద్ర జలాశయం నుంచి అనంతపురం జిల్లాకు అదనంగా సాగునీటిని అందించాలని, నూరు శాతం సబ్సిడితో ప్రత్యామ్నాయ పంటలకు సాగుకు విత్తనాలు, ఎరువులు అందించాలని సిపిఐ రా ష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జగదీష్‌తోపాటు జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శిలు పి. నారా యణస్వామి, సి.మల్లికార్జున విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం 105 టిఎంసీల సామర్థ్యంతో వున్న సమయంలో నీటి ఒత్తిడి కారణంగా కొట్టుకుపోయిన రేటును సీనియర్ ఇంజినీర్ కనకయ్యనాయుడు సార థ్యంలో సాగునీరు వృథాకాకుండా నివా రించినందుకు సిపిఐ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి నిపుణుల సేవలను మన రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవడం మంచిదేనన్నారు. వచ్చే సాగు, తాగునీటి హెచ్ఎల్‌సి కాలువను రాష్ట్ర సరిహద్దుల్లో ఆధునికరించేందుకు ప్రభుత్వం ఐదు వందల కోట్ల నిధులను మంజూరు చేయాలని జదీష్ డిమాండ్ చేశారు. హెచ్ఎల్‌సి కెనాల్ పిచ్చి మొక్కలతో చాలా భాగం పూడిపోయిందని, దీంతో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. దీంతో రాష్ట్ర రైతాంగానికి వచ్చే సాగునీరు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. అందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి హెచ్ ఎల్‌సి కెనాల్ పూడికతీతలు చేపట్టి కనీసం 4వేల క్యూసెకుక్కులు ప్రవహించే విధంగా కెనాల్ పనులు చేపట్టాలని ఆయన ప్రభు త్వాన్ని కోరారు. తుంగభద్ర డ్యామ్‌లో సుమారు 105 టీఎంసీల నీరు ఉన్నప్పుడు కొట్టుకు పోయిన 19 వ గేట్‌కు స్టాఫ్‌లాగ్ అమర్చడం కన్నయ్య నాయుడుని, ఇంజినీరింగ్ నిపుణుల బృందాన్ని జగదీష్ అభినందించారు. ఇరు రాష్ట్రాల రైతాంగాన్ని కరువులోకి నెట్టకుండా రైతుల ఆశలు ఆవిరి కాకుండా చేసిన కన్నయ్యనాయుడుని ప్రభుత్వం జలవనరుల సలహాదారునిగా నియమించడం పట్ల ఆయన స్వాగతిస్తూ, తుంగభద్ర డ్యామ్ బోర్డు కూడా కన్నయ్య నాయుడు సేవలు అవసరమని, కర్ణాటక, ఆంధ్ర ఇతర రాష్ట్రాలు ఆయన సేవలను, సలహాలను ఉ పయోగించుకోవాలని జగదీష్ సూచించారు. 2023లో సిపిఎం తుంగభద్ర డ్యామ్ ఎత్తు 1 అడుగు పెంచారని, తద్వారా 10 నుంచి 15 టీఎంసీల నీటి విస్తీర్ణం పెరిగిందని, ఆ వివరాలు బోర్డు వెల్లడించి, ఆంధ్రకు రావాల్సిన నీటి వాటాకు అణుగుణంగా పంటకాల సామర్థ్యం పెంచే విధంగా 2023లో సీఎంసి అనుమతితో తుంగభద్ర జలాశయం 1633 అడుగులు నుంచి 1 అడుగు పెంచారని, దీంతో డ్యామ్ సామర్థ్యం 1634 అడుగులు పెరిగిందని, ఒక అడుగు పెరగడంతో జలాశయం నీటి మట్టం 10 నుంచి 15 టీఎంసీల నీరు పెరుగుతుందన్నారు. నీటి సామర్థ్యం పెరిగిన టీఎంసీల అనుగుణంగా ఆంధ్రకు రావాల్సిన నీటి వాటాలు కూడా పెరుగుతాయని బోర్డు అధికారులు వాటిని అమలులోకి తీసుకుని నీటిని వాటా పెంచాలని జగదీష్ కోరారు. కర్ణాటక ప్రభుత్వ తుంగభద్రా డ్యాం నీటి మట్టాన్ని అడుగు పెంచిన విషయాన్ని గోప్యంగా పెట్టడం న్యాయ పద్దతులను కాదన్నారు.

తుంగభద్ర జలాశయం నుంచి వచ్చే ప్రధాన కాలువ (హెచ్ఎల్‌సి)ను రాష్ట్ర సరిహద్దుల్లో నీటి ప్రవాహం కేవలం 1500 క్యూసెక్కుల కూడా రావట్లేదన్నారు.



ప్రకాశం పంతులుకు ఘననివాళులర్పించిన తర్వాత మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. చిత్రంలో శ్రీహరి, కెవిపి, దైవజ్ఞశర్మ, రామచంద్రరావు తదితరులు

# ధైర్యసాహసాలు, త్యాగనిరతికి ప్రతిరూపం ప్రకాశం పంతులు

## మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అసమాన ధైర్యసాహసాలు, నిరుపమాన త్యాగనిరతి, పరిపాలనా దక్షతకు ప్రతిరూపం, చెరగని చిరునామా అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ప్రకాశం అభివృద్ధి, అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంత్యోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి కూడలిలో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలతో పుష్పాంజలి సమర్పించి ఘననివాళులర్పిస్తూ వెంకయ్యనాయుడు మాట్లాడారు. ప్రకాశం ఇటు నాయకులకు అటు నేటి యువతకు ఆదర్శప్రాయమని ఎన్. రామచంద్రరావు అన్నారు. కె.వి.పి.రామచంద్రరావు, గిడుగు రుద్రరాజులు పంతులు మాట్లాడుతూ నాటి నేటి రానున్న తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, ప్రకాశం మనవడు టంగుటూరి శ్రీహరి, ప్రకాష్, సంస్థ సభ్యులు డా. మోహన్‌రావు, నిరంజన దేశాయ్, సి.వి. రెడ్డి, రాజశేఖర్, సుబ్రహ్మణ్యశర్మ తదితరులు పాల్గొని ప్రకాశం పంతులుకు ఘననివాళులర్పించి ప్రసంగించారు.

## ఇండియా-మలేసియా స్టార్టప్ ఎకోసిస్టం బలోపేతానికి

# బియాండ్4తో టిహబ్ భాగస్వామ్యం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రముఖ స్టార్టప్ ఇంక్యుబేటర్ టి హబ్ మలేషియా ప్రీమియర్ యాక్సిలరేటర్ ఎకోసిస్టమ్ బియాండ్4తో ఒప్పందం చేసుకున్నాయి. ఇండియా, మలేషియా మధ్య సరిహద్దు ఆవిష్కరణ, మార్కెట్ యాక్సెస్ ప్రోత్సాహించడం, రెండు దేశాల నుంచి స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి ప్రీమియర్‌ను సృష్టించడం ఈ భాగస్వామ్య లక్ష్యం. ఈ ఒప్పంద సంతక కార్యక్రమంలో మలేషియా ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడ్, ఇండస్ట్రీ మంత్రి వైస్ సెనేటర్ తెంగ్కూ డాటుక్ సిరి ఉఫ్రూ జాఫ్రుల్ తెంగ్కూ అబ్దుల్ అజీజ్, టి హబ్ తరుపున సిఈఓ మహంకాళి శ్రీనివాసరావు, బియాండ్ 4 మలేషియా సిఈఓ ఎనేట్ రఘునేశ్వరాలు ఉన్నారు. టి హబ్ సీఈఓ శ్రీనివాస్‌రావులు మాట్లాడుతూ బియాండ్4తో మా భాగస్వామ్యం ఇండియా, మలేషియా స్టార్టప్‌ల కోసం ఒక పరివర్తనాత్మక క్షణాన్ని సూచిస్తుందన్నారు. మా ఎకోసిస్టంలను సమన్వయం చేయడం ద్వారా గ్లోబల్ వేదికను సృష్టించడానికి, ఉన్నత స్థాయిలో ఆవిష్కరణలను చేయడానికి శక్తివంతమైన వేదికను సృష్టిస్తున్నామన్నారు.

# ఎసిబికి చిక్కిన వాణిజ్యపన్నుల శాఖ అధికారి



ఎసిబికి చిక్కిన నారాయణగూడ సర్కిల్ ఉప వాణిజ్యపన్నుల శాఖ అధికారి బి.వసంత ఇందిర

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. రోజులోజుకు వివిధ శాఖల్లో అవినీతికి పాల్పడుతున్న అధికా రులు పట్టుపడుతూనే ఉన్నారు. శుక్రవారం ఏసీబీ దాడుల్లో నారాయణగూడ సర్కిల్ ఉప వాణిజ్యపన్నుల శాఖ అధి కారి బి.వసంత ఇందిర ఫిర్యాదుదారుడి నుంచి రూ.35వేల లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆమెను అదుపులోకి తీసుకున్న అధికారులు నాంపల్లిలోని ఎసిబి ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా, న్యాయ స్థానం ఆమెను జుడీషియల్ కస్టడికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

# పీర్జాదిగూడ రాఘవేంద్ర హోటల్‌లో దారుణం!

## దోశలో బొద్దింక దర్శనం

**బోడుప్పల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాఘవేంద్ర హోటల్‌లో దారుణం చోటు చేసు కుంది. వరంగల్ హైవే పీర్జాదిగూడలోని రాఘవేంద్ర హోటల్‌లోని టిఫిన్ చేయ డానికి వెళ్లిన ఓ కుటుంబానికి చేదుఅనుభవం ఎదురైంది. హోటల్‌లో దోశ ఆర్డర్ చేయగా అందులో బొద్దింక కనిపించింది. బిత్తరపోయిన కుటుంబసభ్యులు హోటల్ సిబ్బందిని నిలదీశారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు విచారణ చేపట్టారు. ఎన్ని తనిఖీలు నిర్వహించినా హోటల్ నిర్వాహకుల్లో మార్పు రావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేస్తుండటంతో హోటల్ నిర్వాహకుల్లో ఎలాంటి భయంలేదని స్థానికులు పేర్కొం టున్నారు. అధికారులు నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# రీల్స్ పేరిట వెర్రివేషాలు వేస్తే జైలుకే

## యూట్యూబర్లకు పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో ఆకతాయి వేషాలేస్తున్న కొందరు యూ ట్యూబర్లకు టి. పోలీసు ఘాటుగా హెచ్చరించింది. రీల్స్ పేరిట వెర్రి వేషాలు వేస్తే వెంటనే అరెస్టుచేసి జైలుకు పంపుతామని పేర్కొంది. సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం జీవితం కూకట్‌పల్లిలో ఓ యువకుడు రోడ్డుపై నోట్లు వెదజల్లుతూ రీల్స్ చేయగా దీనిపట్ల స్థానికుల తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారు. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు సదరు యూ ట్యూబర్‌ను అరెస్టు చేశారు. అంతకుముందు మరో యువకుడు ఇదే ప్రాంతంలో బురద ధరించి బైక్‌పై రోడ్డుమీద స్టంట్ చేయగా ఆతని కటకటాల్లో నెట్టారు. ఈ తరహా ఘటనలపై తెలంగాణ పోలీసు శాఖ శుక్రవారం ట్విటర్ ద్వారా స్పందించి యూ ట్యూబర్లను హెచ్చరించింది. పిచ్చి పిచ్చి వేషాలు వేయవద్దని బుద్ధిగా మసలుకోవాలని, ఇతరులకు ఎలాంటి ఇబ్బంది లు గురిచేయవద్దని పేర్కొంది.

# గంజాయి అమ్ముతున్న ఐదుగురు మహిళల అరెస్ట్

## 8 మందిపై కేసు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** అక్రమమార్గంలో డబ్బు సంపాదనకు ఆడ, మగ తేడా లేకుండాపోయింది. నిషేధిత మాదక ద్రవ్యాలు ఉన్న గంజాయిని అంగడి సరుకుగా అమ్మకానికి సిద్ధపడిన ఐదుగురు మహిళలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు మహిళల వద్ద 11.3 కేజీల గంజాయిని ధూల్‌పేట్ ఆపరేషన్ టీం లీడర్ అంజిరెడ్డి టీం సభ్యులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే...లోయర్ ధూల్‌పేట్ జుంగూర్ బస్తీలో కమలాబాయి అనే మహిళ అమ్మకాలు సాగిస్తుండగా ఆమెను పట్టుకున్నారు. గంజాయి అమ్మకాలు సాగిస్తూ పట్టుబడిన వారిలో కమలా బాయి, దుర్గా సింగ్, దివ్య సింగ్, దీక్ష సింగ్, నేహా సింగ్ ఉన్నారు. వీరికి గంజాయి సరఫరా చేసిన ప్రధాన నిందితులు దీపికా సింగ్, మహేశ్ సింగ్, సంగీతాసింగ్‌లు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. గంజాయిని పట్టుకున్న టీంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపర్ ఎస్ట్ ఎఫ్ టీంలీడర్ అంజిరెడ్డితోపాటు సిఐలు గోపాల్ కొమ్ము, ఎస్సైలు బాల గౌడ్, మధు, హెడ్‌కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# జూరాలకు పెరిగిన వరద

## 16 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

## నారాయణపూర్ జలాశయం నుంచి ఆరువేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** కృష్ణా పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులకు వరద పెరిగింది. ఎగువ నుంచి జూరాల డ్యాంకు వరద నీరు వచ్చి చేరుతున్నది. శుక్రవారం జూరాలకు సాయంత్రం 6గంటల వరకు అందిన సమాచారం మేరకు 89,000 క్యూసెక్కుల వరద చేరగా 16గేట్లు ఎత్తి స్పిల్‌వే ద్వారా 66,112 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 35,655 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 9.132టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగు తున్నది. మధ్యాహ్నం వరకు 20గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలారు. జూరాల ఎడమ కాలువకు 550క్యూసెక్కులు, కుడి కాలువకు 500, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 100, నెట్టెంపాడుకు 1500, కోయిల్‌సాగర్‌కు 630క్యూసెక్కులు విడు దల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 1,05,042 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమో దైంది. కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. సాయంత్రం 6 గంటల సమాచారం మేరకు ప్రాజెక్టుకు 30,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 6,000 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 491.88మీటర్లు, 31.59 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

# పాలమూరు డిసిసిబి 'హస్త'గతం

## చైర్మన్‌గా మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఏకగ్రీవం

## సిఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో కాంగ్రెస్ ఖాతాలోకి మరో పదవి



మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డికి ఏకగ్రీవ ధ్రువపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి టైటస్‌పాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో కాంగ్రెస్ ఖాతాలోకి మరో కీలక పదవి చేరింది. ఉమ్మడి మహబూబ 'నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత, పాన్‌గల్ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీసీసీబీ చైర్మన్ చిట్యాల నిజాం పాషా అనారోగ్యం కారణంగా గత నెల రాజీనామా చేయడంతో ప్రస్తుతం చైర్మన్ ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈక్రమంలో శుక్రవారం ఎన్నిక నిర్వ హించగా ఎవరు నా మినేషన్ వేయక పోవడంతో మామిళ్లపల్లి విష్ణు వర్ధన్‌రెడ్డి ఒక్కరే నామి నేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్, ఎన్నికల అధి కారి టైటాస్‌పాల్ ప్రకటిం చారు. నాలుగేండ్ల కిందట డీసీసీబీలో మొత్తం 15 మంది డైరెక్టర్లకుగానూ బీఆర్ఎస్ 13స్థానాలు గెలుచుకొని డీసీసీబీ చైర్మన్ పదవి కైవసం చేసుకున్నది. అనారోగ్యం కారణంగా నిజాంపాషా చైర్మన్ పదవికి రాజీనామా చేయ డంతో ఎన్నిక ఏర్పడిన సంగతి తెలిసిందే. అసెం బ్లీ ఎన్నికల అనంతరం చాలా మంది డైరెక్టర్లు కాంగ్రెస్ వైపు వెళ్లిపో యారు. ఈ క్రమంలో శుక్రవారం నిర్వ హించిన ఎన్నికలో మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం అయింది. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎవరూ నామినేషన్ వేయక పోవడంతో మామిళ్లపల్లి ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు అధికారి ప్రకటించారు. 11మంది డైరె క్టర్లు ఎన్నికల ప్రక్రియకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధు సూదన్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి, వాకిటి శ్రీహరి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 156 ఔషధాలపై కేంద్రం నిషేధం

## జాబితాలో జ్వరాలు, నొప్పులు, ఎలర్జీలకు వాడే మందులు

## నిషేధిత ఔషధాలకు మార్కెట్‌లో అధిక డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రోగులకు ముప్పు తెచ్చే అవకాశం ఉందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం 156 రకాల ఔషధాలను నిషేధించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

వీటిని ప్రధానంగా జ్వరం, జలు బు, నొప్పులు, ఎలర్జీలకు వాడుతుంటారు. స్థిర మోతాదులో రెండు, అంతకంటే ఎక్కువ క్రియా శీల ఔషధ పదార్థాలను కలిపి వాడే మందులను (కాక్‌టెయిల్ డ్రగ్స్) అని వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ప్రజలు ఎక్కువగా వాడే మందులు ఉండటం గమనార్హం. వీటిలో ఎసెక్లోఫెనాక్ 500 ఎంజి+పారా సెటమాల్ 125, మెఫెనమిక్ యాసిడ్+పారా సెటమాల్ ఇంజెక్షన్, సిట్రిజిన్ హెచ్‌సిఎల్+పారా సెటమాల్, ఫినైలెఫ్రెన్ హెచ్‌సిఎల్, లివోసిట్రిజిన్+ ఫినైలెఫ్రైన్ హెచ్‌సిఆర్+పారా సెటమాల్ వంటివి ఉన్నాయి. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మందులు ఉండగా, ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలను వాడటం ప్రమాదాన్ని ఆహ్వానించడమే అవుతుందని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. కాగా, కేంద్ర ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ఉన్న ఔషదాలకు ప్రస్తుతం అధిక డిమాండ్ ఉంది. ఈ మందులన్నీ ఇప్పటికే బహిరంగ మార్కెట్‌లో ఉన్నాయి. వీటిని ఎప్పటి లోగా ఉపసంహరించుకోవాలి ? ఇప్పుడు మార్కెట్లో ఉన్న మందులను నిషేధిస్తే ఆయా మందుల తయారీ కంపెనీలు వాటిని ఏం చేస్తాయన్నది ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగా మారింది.

# వర్గీకరణపై సుప్రీంతీర్పు అమలుకు సర్కారు కృషి చేయాలి

## డిప్యూటీ సిఎం, మంత్రులను కలిసిన కృష్ణ మాదిగ

## మంత్రి దామోదర నేతృత్వంలో మాదిగ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణలో త్వరితగతిన అమలు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ పలువురు మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును మందకృష్ణతో పాటు మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, సామాజిక వేత్తలు కలిసి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర మంత్రులను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల సామ్యేల్, ప్రొ.మల్లేశం, ప్రొ.ఖాసీం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి మల్లయ్య, విజయ్‌కుమార్, బాపిరాజుతో పాటు ఎమ్మార్పీఎస్ నేతలు పాపయ్య, గోవింద్, నరేశ్ ఉన్నారు.

# ప్రజలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్


**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆగమ్యగోచరంగా పాలన నడుస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా గాలికొది లేసిందని బిజెపి అధికార ప్రతినిధి డా.సోలంకి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల పాటు అవినీతి, వనరుల దోపిడి, అరాచకత్వం, కుటుంబ పాలన కొనసాగిందన్నారు. ఓట్లు, సీట్ల పరంగా మాత్రమే అధికారం కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ప్రజా మద్దతు బిజెపికి మాత్రమే ఉందన్నారు. గత బిఆర్ఎస్ తరహాలోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రుల వ్యవహారశైలికి, నేటి ప్రభుత్వంలో మంత్రుల శైలికి ఏ మాత్రం తేడా లేదన్నారు. కాంగ్రెస్ నుంచి మేలు జరుగుతుందని ఆశ పెట్టుకున్న ప్రజలకు మొండిచేయి మిగిలిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు పరచకుండా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేలా కొత్త విగ్రహాల సంస్కృతిని తెరపైకి తీసుకుని వచ్చా రన్నారు. అసలు తెలంగాణాకు, రాజీవ్‌గాంధీ కుటుం బానికి ఏం సంబంధం అన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం ఒత్తిడితోనే నాడు హైదరాబాద్ స్టేట్ ఆంధ్రాలో విలీనమైందన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థుల బలిదానానికి కారణం సోనియాగాంధీ కుటుంబ అన్నారు. రైతులకు రూ.2లక్షల రుణామల మాఫీ ఏమైందన్నారు. మహిళలపై దాడులు పెరిగిపోయా యన్నారు. వర్సిటీ కనీసం మౌలిక సదుపాయాలు లేవు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డిపై రాహుల్‌గాంధీ కుటుంబం ఒత్తిడి పెరిగిపోయిందన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పాలనను గాలికొదిలేదిలేసి కేవలం సోనియాగాంధీ కుటుంబాన్ని ప్రసన్నం చేసుకోవడానికి, వారికి ఊడిగం చేయడానికి వారానికి ఒకసారి ఢిల్లీ చుట్టూ తిరుగుతు న్నారన్నారు. ఆరుగ్యారంటీలు, 400పైగా హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు.

# ప్రజావాణికి భారీగా 1,150 దరఖాస్తులు

## 'దళితబంధు' బాధితుల ఆందోళన

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 23, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చి సమస్యలపై దరఖాస్తులు అందజేసారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో అత్యధికంగా 1,150 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 610 దరఖాస్తులు, విద్యుత్‌శాఖ, సింగరేణికి సంబంధించి 115 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 113 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్‌కు సంబంధించి 85 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 69 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి, ప్రజా పాలన ప్రత్యేక అధికారి దివ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు.



మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డా.జి.చిన్నారెడ్డి, దివ్య.

### న్యాయం చేయాలంటూ 'దళిత బంధు' బాధితులు ఆందోళన

రెండవ విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ప్రజావాణీలో భాగంగా ప్రజాభవన్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న బాధితులు పంజాగుట్ట నుంచి ప్రజాభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు న్యాయం చేసి ఆదుకోవాలంటూ నినాదాలు చేసారు.

అనంతరం ధర్నాకు దిగారు. రెండో విడత దళిత బంధుకు ఎంపికైన వారి ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని వారు డిమాండ్ చేసారు. లేదంటే ఉద్యమం ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వ తీరును వారు ఈ సందర్భంగా ఎండగట్టారు. దళితులపై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వివక్ష చూపుతున్నా రంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. తమకు కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్యించ్చిందంటూ విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో 500 మంది పాల్గొన్నారు.

# రుణమాఫీ బాధ్యత ప్రభుత్వానిదే

## టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రుణమాఫీ చేసే బాధ్యత ప్రభుత్వ మీద ఉందని టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం రేవంతరెడ్డి రైతులను, దేవుళ్లను మోసం చేశారని బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారన్నారు. పది సంవత్సరాలలో మీరు చేసిన రుణమాఫీ రైతులకు వడ్డీ కూడా సరిపోవడం లేదన్నారు. మేము ఇచ్చిన మాటల నిలబెట్టుకుని రుణమాఫీ చేశామన్నారు. రూ.2లక్షల రుణం ఉన్న రైతులకు కూడా పైన ఉన్న బకాయిలు కడితే రుణమాఫీ అవుతుందన్నారు. కొంత మందికి వివిధ కారణాల వల్ల రుణమాఫీ కాలేదన్నారు. అందుకు ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేయడం, రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు. రైతులకు రోడ్ల మీదకు తెచ్చి రెచ్చగొడితే రైతులకు లాబం జరుగుతుందా అంటూ ప్రశ్నించారు. ఇది రైతు ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. రైతులు బిఆర్ఎస్ నేతల ఉచ్చులో పడవద్దన్నారు. కెటిఆర్ తెలంగాణ ఉద్యమం మాదిరి ప్రభుత్వం మీద ఉద్యమం చేస్తాం అంటున్నాడు, కానీ రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకున్నరోజే తెలంగాణ పదం పలికే అర్హత కోల్పోయారన్నారు. వ్యవస్థలను నాశనం చేశారని, ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామన్నారు. రుణమాఫీ చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.



ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

# రెండు వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు


## కేన్స్ టెక్నాలజీ కేంద్రం ప్రారంభోత్సంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలం కొంగర కలాన్‌లో ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మాన్యుఫాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో 7 రాష్ట్రాల్లోని 10 పట్టణాల్లో కేన్స్ టెక్నాలజీ సంస్థ విస్తరించి ఉందని, ఇప్పుడు తెలంగాణలో ఏర్పాటు చేయడం శుభసూచకమన్నారు. 2,018 కోట్ల పెట్టుబడితో హై-ప్రెసిషన్ ఎలక్ట్రానిక్ అసెంబ్లీ, 3డి ఆప్టికల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్ అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు, లీడ్-ఫ్రీ ఆర్ఒ హెచ్ఎస్ కంప్లైంట్ ప్రాసెస్‌లతోసహా తాజా తయారీ సాంకేతికతలను సౌకర్యం కలిగి ఉంటుందని అన్నారు. ఈ ఎలక్ట్రానిక్ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతంలో రెండువేల మంది యువతి, యువకులకు ఉపాధి లభిస్తుం దని తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశములో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని యాజమాన్యాని కోరారు. ఇటీవలే ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయు టకు పనులు ప్రారంభించిందని దీనితో 4వ పట్టణంగా ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని త్వరలో హైదరాబాద్‌కు మరోక తలమణికంగా రిజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మాన్యు ఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ సంస్థను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఇక్కడి వారి అదృష్టమని అన్నారు. ఎలాంటి కాలుష్యంలేని సంస్థలని అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, కేన్స్ టెక్నాలజీ సంస్థ చైర్మన్ సబిత రమేష్, ఎండి రమేష్, కణ్ణన్, సిఇఒ రఘుపాణికర్, రాష్ట్ర మౌలిక, పారిశ్రామిక కల్పన సంస్థ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపిపి నిరంజన్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఇతర ప్రముఖ ప్రభుత్వం అధికారులు, పరిశ్రమల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో ప్రయాణిస్తూ దోపిడీచేస్తున్న అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠా అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఆటోలో ప్రయాణీకుల్లా ప్రయాణిస్తూ తమతో ప్రయాణించే వారి విలువైన వస్తువులను దొంగిలిస్తున్న అంతరాష్ట్ర నేరగాళ్ల ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 8.82 లక్షల రూపాయల విలువచేసే బంగారు నగలు, ఇతర వస్తువుల ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసి పి సుధీంద్ర శుక్రవారం మీడి యాకు వె ల్లడిం చారు. తూర్పు ఢిల్లీకి చెందిన ఇర్ఫాన్ (49) ఈ ముఠాకు నాయ కుడు. ఇతని ముఠాలో బోర బండకు చెందిన మహమ్మద్ ఫెరో జ్ (38) అతని భార్య ఢిల్లీ ఇంద్ర పురికి చెందిన రుబి (23), షకీర్ (30)లు స భ్యులుగా వున్నారు. వీరంతా కలిసి ఒక ఆటోలో వెళుతూ దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. ఇందులో ఫెరోజ్ ఆటో డ్రైవర్‌గా నటిస్తూ షేరింగ్ ఆటోను నడుపుతాడు. ఈ ఆటోలో మిగతా ముగ్గురు ప్రయాణీకు ల్లా ముందుగానే కుర్చుంటారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ల వద్ద ఆటోను ఆపుతూ షేరింగ్ ఆటోలలో వచ్చే వారి కోసం వీరు వాకబు చేస్తారు. దీని తరువాత తమ ఆటోలో వచ్చే వారిని ఎక్కించుకుంటారు. అనంతరం వారి సామాన్లను వెనకాల వుంచమని కోరు తూ ప్రయాణీకులను ముందర కూర్చోమంటారు. ఇదే సమయంలో ప్రయాణీకుల్లా వుండే మిగతా ముగ్గురు నేరగాళ్లు సాధారణ ప్రయాణీకుల లగేజి నుంచి బంగారు నగలతోపాటు ఇతర విలువైన వస్తువులను దోచేస్తుం టారు. కాగా ఆటో కొద్ది దూరం వెళ్లి జనం రద్దీ తక్కువగా వున్న చోటు లేదా నిర్జన ప్రాంతానికి రాగానే డ్రైవర్‌గా వుండే ఫెరోజ్ ఆటో పాడైందని చెబుతాడు. ప్రయాణీకులను కొద్దిదూరం నడిచి వెళ్లి మరో ఆటోలో వెళ్లాలని కోరతాడు. దీంతో సాధారణ ప్రయాణీకులు ఇది నిజమని నమ్మి ఆటో దిగగానే నేరగాళ్ల ముఠా ఆటోతో ఉడాయిస్తుంది.

# ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య



వరుణ్‌రావు (ఫైల్)

**హైదరాబాద్ (అల్వాల్) ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వెంకటాపురం సాయినగర్ అపార్ట్‌మెంట్లో నివాసం ఉండే వరుణ్ రావు ఉజ్బెకిస్తాన్ లో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. రెండు నెలల క్రితం వరుణ్ రావు సెలవులపై అల్వాల్‌కు వచ్చాడన్నారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెల్సుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న అల్వాల్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలి పారు. వరుణ్‌రావు మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో ఆరాతీస్తున్నారు. కుమారుడి ఆత్మహత్యతో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

# 141 అదనపు థియేటర్లలో 'తంగలాన్'



ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన 'తంగలాన్' సినిమా భారీ నిర్మాణ విలువలు, చియాన్ విక్రమ్ అద్భుత నటనతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించింది దర్శకుడు. దర్శకుడు పా రంజిత్ మరోసారి తన వెండితెర మాయాజాలం చేశాడు. ఈ పీరియాడిక్ యాక్షన్ మూవీ ఈ నెల 15న థియటర్స్‌లోకి వచ్చి బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది. అన్ని సెంటర్స్ నుంచి సక్సెస్ ఫుల్ టాక్‌తో పాటు మంచి కలెక్షన్స్ రాబడుతోంది. మొదటి వారంతో చూస్తే రెండో వారంలో 'తంగలాన్' సినిమాకు తెలంగాణ, ఏపీలో అదనంగా 141 థియేటర్స్ పెరిగాయి. నైజా ఏరియాలోనే 90 థియేటర్స్ జోడించారు. తెలుగ స్ట్రెట్ సినిమాలతో పాటు విడుదలైన 'తంగలాన్' గట్టి పోటీని తట్టుకుని బాక్సాఫీస్ వద్ద నిలబడింది. ఈ సినిమా దిగ్విజయానికి రెండో వారం లోనూ భారీగా పెరిగిన ఈ థియేటర్స్ నిదర్శనంగా నిలుస్తున్నాయి. 'తంగలాన్' చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా.. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కే ఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. పీరియాడిక్‌యాక్షన్ డ్రామా కథతో మ్యూజికల్ రియలిజం స్క్రీన్‌ప్లేతో తెరకెక్కిన 'తంగలాన్' అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుంది. నటీనటులు: చియాన్ విక్రమ్, మాళవికమోహనన్, పార్వతీతిరువోతు, పశుపతి, హరి కృష్ణన్, అన్బు దురై తదితరులు. టెక్నికల్ టీమ్: సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, ఎడిటింగ్: ఆర్కే సెల్వ, స్టంట్స్: స్టన్నర్ సామ్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా.

# ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో నాగ చైతన్య

**టాలీవుడ్ యువ సామ్రాట్**

అక్కినేని నాగచైతన్య, కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. చైతుకి ఆటోమొబైల్స్ అంటే చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి కారు రేసింగ్స్ అన్నా, ఫార్ములా వన్ అంటే చాలా చాలా ఇష్టం. ఈ విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో తెలియజేశారు. అలాగే ఆయన ఇప్పుడు తనకు ఎంతో ఇష్టమైన రేసింగ్ కార్లను మోటార్ సైకిల్స్‌ను కూడా సేకరిస్తుంటారు. అలాంటి ఇష్టమైన రంగంలోకి చైతన్య అడుగుపెట్టారు. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో పోటీ పడే హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజీని నాగచైతన్య సొంతం చేసుకున్నారు. దీని వల్ల ఆయన ఐఆర్ఎఫ్ నిర్వహించే ఫార్ములా 4లో భాగమయ్యారు. ఈ సందర్భంగా అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ 'నాకు చిన్నప్పటి నుంచి మోటార్ స్పోర్ట్స్ అంటే చాలా ఇష్టం. ఫార్ములా వన్‌ను ఎంతగానో ప్రేమిస్తాను. ఫార్ములా వన్‌లోని హైస్పీడ్ డ్రామా, వేగంగా కార్లు, బైక్స్, నడపడంలోని థ్రియల్ నన్నెంతగానో ఆకట్టుకుంటుంది.

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ నాకు కాంపిటేషన్ కంటే ఎక్కువ అని నేను భావిస్తాను. నా ఫ్యాషన్‌ను చూపించుకునే చక్కటి వేదిక ఇదని నేను భావిస్తున్నాను. హైదరాబాద్ బ్లాక్



బర్డ్స్‌ను సొంతం చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉంది. ఫ్యాన్స్‌కు ఐఆర్ఎఫ్ అనేది మరిచిపోలేదని అనుభూతినిస్తుందటంలో సందేహం లేదు. అలాగే దీంతో ఇండియన్ మోటార్ స్పోర్ట్స్ నెక్ట్స్ రేంజ్‌కు చేరుకుంటుంది. న్యూటాలెంట్ బయటకు వస్తుంది. అని అన్నారు. ఇండియన్ రేసింగ్ లీగ్‌లో పాల్గొంటున్న ఆరు టీమ్స్‌లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ ఒకటి. ఇందులో నాగచైతన్య భాగం కావడం అనేది స్పీడ్ గేమ్‌కి మరింత ఆకర్షణగా మారింది. ఇంకా ఇందులో అర్జున్ కంపూర్ జాన్ అబ్రహం, మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ భాగమయ్యారు.

# 'ఆయ్' చూసి ఎన్టీఆర్, బన్నీ మెచ్చుకున్నారు

**డైరెక్టర్ అంజి**



మ్యాడ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులు ఆకట్టుకున్న ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్.. తాజాగా ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. నయన్ సారిక హీరోయిన్ నటించిన ఈ సినిమాకి అంజి.కే. మణిపుత్ర దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా ఆగస్ట్ 15న విడుదలైంది. గోదావరి నేపథ్యంలో కామెడీ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. విడుదలకి ముందు నుంచి మంచి బజ్ అందుకున్న ఈ సినిమా విడుదలైన తరువాత బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్లు అందుకుంటూ బ్లాక్‌బస్టర్ దిశగా పరుగులు తీస్తోంది. తాజాగా ఈ సినిమా డైరెక్టర్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో ముచ్చటించారు.

**సినిమా చూశాక ఎన్టీఆర్, అల్లుఅర్జున్ ఎలా రియాక్ట్ అయ్యారు?**

– సినిమా చూశాక ఎన్టీఆర్ బావుంది. కామెడీని బాగా డీల్ చేశావు. క్లైమాక్స్ కూడా చాలా బాగా డీల్ చేశావు అన్నారు. అల్లు అర్జున్ మాటలు మీరు వినే ఉంటారు. అందరూ థియేటర్లకి రావడం లేదు అంటారు కానీ మంచి సినిమా వస్తే ఖచ్చితంగా థియేటర్లకు వస్తారని నిరూపించావు. సెకండ్ సినిమా ఎప్పుడు తీస్తున్నావు అని అన్నారు.

**ఇన్ని డబ్బులు వచ్చినందుకు ఎలా ఫీలవుతున్నారు?**

–నేను చాలా హ్యాపీ. పెద్దసినిమాలు ఆడట్లేదనుకున్న సమయంలో చిన్న సినిమా అయినా అందరూ వచ్చి చూశారు. డబ్బులు ఎక్కువ వచ్చినందుకు నిర్మాత హ్యాపీగా ఫీల్ అవుతారు.

**సినిమాలో అన్నీ నిజ జీవితంలో జరిగిన సంఘటనలేనా?**

–సినిమా అందరికీ నచ్చడానికి కారణం సినిమాలో అన్ని రియల్‌గా జరిగేవే. కొన్ని సీన్లు కూడా నిజంగా నాకు జరిగినవి నేను చూసివే. అందుకే సినిమా బాగా కనెక్ట్ అయింది.

**కథ నార్నే నితిన్ దగ్గరికి ఎలా వెళ్లింది?** ముందు చాలా మంది హీరోల దగ్గరికి వెళ్లాను. కానీ కొన్ని కారణాల వల్ల నితిన్ కలవాల్సి వచ్చింది. ఆయన లేకపోతే సినిమాలేదు. సినిమాలో కూడా చాలా బాగా నటించారు.

**అంకిత్, కసిరెడ్డి సినిమాలోకి ఎలా వచ్చారు?** కసిరెడ్డి కలెక్టివ్ డెసిషన్ కానీ అంకిత్ నా ఛాయిస్. అతను బాగా నటిస్తాడు అని తెలుసు. వాసు కూడా షూటింగ్ ముందు డౌట్ పడ్డారు. కానీ రష్ చూశాక ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు.

**క్యాస్ట్ అనేసెన్సిటివ్ టాపిక్ తెచ్చారు ఇబ్బంది అవ్వలేదా?**

లేదు.. సెన్సిటీవ్ టాపిక్ అయినా కామెడీతో నడుస్తుంది కాబట్టి అంత ఇబ్బంది అవ్వలేదు.

**ఈ మధ్యకామడీ సినిమాలు తీయడం కష్టం అయింది కదా?**

నేను డైలాగ్ కామెడీ కంటే ఎక్కువ సిచ్యువేషన్ కామెడీని నమ్ముతాను. నా సినిమాకి అది బాగా వర్కౌట్ అయింది.

**టైటిల్‌కు ముందు వెనక ఏమన్నా అనుకున్నారా?**

మేం ముందు ఈ సినిమాకు రామాలయం కలిసేట్టు టైటిల్ పెడదామనుకున్నాం. ఆయన్ అనే టైటిల్ కూడా నేనే చెప్పాను. కానీ లెన్త్‌ఎక్కువ ఉంటే బాగుండదని అల్లు అరవింద్ ఆయ్ టైటిల్ ఒకే చేశారు.

**ఓటీటీలో డిలీట్ చేసిన సీన్స్ యాడ్ చేస్తారా?**

లేదు. ఈ మధ్య ఏదో కొత్త రూల్ వచ్చింది అంట. సినిమా థియేటర్లో ఎంత రన్ టైం ఉంటే ఓటీటీలో కూడా అంతే ఉండాలి. కాబట్టి ఓటీటీలో అయితే యాడ్ చేయడం లేదు. కానీ కొన్ని సన్నివేశాలు మాత్రం వాసు విడిగా చేద్దాం అన్నారు.

**షూటింగ్ సమయంలో వాతావరణం కోసం ఇబ్బందులు పడ్డారట?**

అది నిజం. మీరు సినిమా చూసినంత సేపు వాతావరణం వర్షంతో తడిచినట్టు ఉంటుంది. లేదా అప్పుడే వర్షం పడి ఆరిపోయినట్టు ఉంటుంది. మధ్యలో ఎండలు వచ్చేవి. దాని కోసం మేము అనుకున్న దాని కంటే ఎక్కువ సమయం పట్టింది.

**పెద్ద సినిమాల మధ్య వచ్చిన చిన్న సినిమా మీది హిట్ అయినందుకు మీకు ఎలా అనిపిస్తుంది?**

ఒక డెబ్యుటెంట్‌గా నేను చాలా హ్యాపీ. నేను మీకు ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా చెప్పాను. జాతి రత్నాలు సినిమా నా ఇన్స్పిరేషన్. ఆసినిమా చూసేనేను డైరెక్టర్‌అయ్యాను.


**పెద్ద బ్యానర్‌లో బ్యాగ్రౌండ్ హీరోతో సినిమా మీకు ఎలా అనిపించింది?** పెద్ద బ్యానర్ అయినా షూటింగ్ సమయంలో ఒత్తిడికి గురవ్వలేదు. బన్నీవాసుగారు చాలా సపోర్టు చేశారు.

**మీరు రాసిన క్లైమాక్స్ మీకు నిజ జీవితంలో జరిగిందా?** నేనెప్పుడూ చూడలేదండీ. కానీ అలా అయితే బాగుంటుందనే ఉద్దేశంలో రాశాను. కానీ బన్నీ వాసు అలాంటిది ఒకటి చూశారట అందుకే ఆయన బాగా కనెక్ట్ అయిపోయారు.

**ఈ సినిమా హిట్ అయింది కదా..నెక్స్ట్ సినిమాకి అవకాశం ఇస్తారా?** అది మన చేతుల్లో ఉండదండి. మనం చెప్పే కథ వాళ్లకి నచ్చితే దాని మీద ఆధారపడి ఉంటుంది.

# 'మిరాయ్' పోస్టర్ రిలీజ్

**పాన్ ఇండియా** సక్సెస్ 'హను-మాన్'తో దూసుకుపోతున్న సూపర్ హీరో తేజ సజ్జా నెక్స్ట్ ఇండియా మూవీ 'మిరాయ్'లో అలరించనున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ - అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపిస్తారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. తేజ సజ్జ పుట్టినరోజు సందర్భంగా బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలెట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జ ముందుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్న ట్లు టెర్రిఫిక్‌గా కనిపించారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయినప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్‌డ్రాప్ వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. తేజా సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసిన సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారని బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. న్యూవరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం కనిపిస్తుంది. అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్‌గా టాప్ క్లాస్‌లో వుండబోతోంది. తేజ సజ్జ, మంచు మనోజ్ పాత్రలను పరిచయం చేసిన ఫస్ట్-లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్‌తో అంచనాలను నెలకొల్పాయి. ఈ కొత్త పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని సినిమా టోగ్రఫీతో పాటు డైలాగ్ రైటర్ మణిబాబు కరణంతో కలసి అందిస్తున్నారు. గౌరహరి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్. 'మిరాయ్'ని 8 భాషల్లో ఏప్రిల్ 18, 2025న వేసవిలో 2డి వెర్షన్‌లలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: సూపర్ హీరో తేజసజ్జ, మనోజ్‌మంచు, రితికా నాయక్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడయా ఫ్యాక్టరీ: క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్‌కుమార్ కొల్లి, సంగీతం: గౌర హరి, ఆర్ట్‌డైరెక్టర్: శ్రీనాగేంద్ర తంగాల, రైటర్: మణిబాబు కరణం: పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.



# 'ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్' డబ్బింగ్ షురూ

**మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్,** ఈషా రెబ్బ లీడ్ రోల్స్‌లో ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్ స్టూడియోస్ కలిసి నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నాయి. తాజాగా పూజా కార్యక్రమాలతో ఈ సినిమా డబ్బింగ్ పనులు



మొదలు పెట్టారు. కొత్త దర్శకుడు ఏఆర్‌సజీవ్ ఏ మూవీ ద్వారా పరిచయం అవుతున్నారు. సృజన్ యబోలు, వివేక్‌కృష్ణాని, సాధిక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్రహ్మాజీ బ్రహ్మానందం శివన్నారాయణ, గోపరాజు విజయ్, సురభి ప్రభావతి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం జయ్ క్రిష్. దీపక్ ఎరగరా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. నందకిషోర్ ఈమని డైలాగ్స్ అందిస్తున్నారు. నటీనటులు: తరుణ్ భాస్కర్, ఈషారెబ్బ, బ్రహ్మాజీ, శివన్నారాయణ, సురభి ప్రభావతి, బిందు చంద్రమౌళి, గోపరాజు విజయ్. సాంకేతిక నిపుణులు: దర్శకత్వం: సజీవ్ ఏఆర్, బ్యానర్: ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్, నిర్మాతలు: సృజన్ యరబోలు, వివేక్‌కృష్ణాని, సాధిక్, సంగీతం: జయ్‌క్రిష్, డీవోపీ: దీపక్ ఎరగెరా, కాస్ట్యూమ్ డిజైనర్: ప్రిన్సి వైద్, మాటలు: నంద కిషోర్ ఈమని, ఫైట్స్: మల్లేష్, అంజి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ -నవీన్, అనూప్‌చంద్రశేఖరన్, పీఆర్వో: వంశీ-శేఖర్ తదితరులు.


# 'మర్దానీ' 10వ వార్షికోత్సవం

**రాణి ముఖర్జీ** ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం 'మర్దానీ'. ఈ సినిమా విడుదలై 10 యేళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్‌ను రూపొందించారు. ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాలకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. మర్దానీ సినిమా మూడో భాగానికి సంబంధించి ఆకట్టుకునే వీడియోను మేకర్స్ విడుదల చేశారు. మర్దానీలో శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాణి ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడే పాత్ర ఇది. తనదైన నటనతో రాణిముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తనపాత్రను సమర్థవంతంగా ఎలా పోషించిదనేది ఈ సినిమాతో నిరూపణ అయ్యింది. కష్టాల్లో ఉన్న వారిని కాపాడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు. మర్దానీలో శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాని ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడేపాత్ర ఇది. తనదైన నటనలో రాణి ముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తన పాత్రను సమర్థవంతంగా ఎలా పోషించారనేది. ఈ సినిమాతో నిరూపణ అయ్యింది. కష్టాల్లో ఉన్న వారిని కాపడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు. శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాణి ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడే పాత్ర ఇది. తనదైన నటనతో రాణి ముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తన పాత్రను సమర్థవంతంగా ఎలా పోషించిందనేది ఈ సినిమా నిరూపణ అయింది. కష్టాల్లో ఉన్న వారిని కాపాడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు.



# '35 - చిన్నకథ కాదు' వింతలోకం సాంగ్

**నివేదా థామస్,** ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్.'35- చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ చిన్నా ఇది వింతలోకం సాంగ్ చేశారు. చిల్డ్రన్స్, ఇన్నోసెంట్ హార్ట్స్‌ని బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఈ పాటని వివేక్ సాగర్ సూపర్బ్‌గా కంపోజ్ చేశారు. భరద్వాజ్ గాలి రాసిన లిరిక్స్ అందరూ రిలేట్ చేసుకునేలా వున్నాయి. సింగర్ విజయ్‌ప్రకాష్ లైవ్లీగా పాడిన ఈ పాట మళ్లీ వినాలనిపించేలా వుంది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఎంటర్ టైన్‌మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమా టోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టిసిప్రసన్న ఎడిటర్. '35- చిన్న కథ కాదు' తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది.





# చినుకుల్లో కురులు జాగ్రత్త !



**వేడి తగ్గి చల్లదనం వస్తుంది, చుట్టూ పచ్చని వాతావరణం పరుచుకుంటుంది అని వానాకాలాన్ని ఇష్టపడతం. చిటపట చినుకుల్లో తడిస్తే తెలియని ఆనందం కూడా. కానీ అది మన కురులకు తెచ్చే తిప్పలు అంతాఇంతా కాదని తెలుసా?**

వర్షమంటే కేవలం నీళ్లే కాదు కదా! వాటితో దుమ్మూధూళీ, రసాయనాలు చేరతాయి. ఇక సూక్ష్మజీవులూ తోడైతే తలపై ఇన్‌ఫెక్షన్లు, కుదుళ్ల బలహీనమవడం వంటి సమస్యలొస్తాయి. దీంతో కురులూ రాలతాయి. గాల్లో ఉండే తేమకి జుట్టూ గడ్డిలా తయారవుతుంది. అందుకే పరిరక్షణ తప్పనిసరి. వర్షంలో తడిసేనత తలస్నానం తప్పనిసరి. సల్ఫేట్స్, పారాబెన్స్‌లేని, గ్లిజరిన్, హైలురోనిక్ యాసిడ్ ఉన్న మైల్డ్ షాంపూలనే వాడండి. అలాగే కండిషనర్, సీరమ్‌లనూ వాడుతోంటే కురులు పొడిబారవు. జుట్టు ఊరికే జిడ్డుగా పొడిబారుతుంది. దీంతో చుండ్రు సమస్య వేధిస్తుంది. అలాంటివారికి ఈ కాలంలో మరింత ఇబ్బంది. అలాంటివారు కీటోకొనజాల్ ఉన్న షాంపూలను వాడితే మేలు. తడిస్తే తలస్నానం తప్పనిసరి అన్నారు కదా అని అతిగా చేసినా ప్రమాదమే. తలపై సహజ నూనెలు కోల్పోయి చుండ్రుకు కారణమవుతాయి. కాబట్టి, వీలైనంతవరకూ తడవకుండా చూసుకోవడమే పరిష్కారం. అలాగే తలను పొడి ఉంచుకోండి. పూర్తిగా ఆరాకే జడ వేసుకోండి. ఇంకా.. వీలైనంతవరకే స్టైలింగ్ ఉత్పత్తులకు దూరంగా ఉంటేనే మంచిది. వాటిల్లోని వేడి కురులను మరింత పొడిబారేలా చేస్తుంది. డ్రై, కలరింగ్ వంటివీ చేయకపోతేనే మేలు. □

# శ్రీకృష్ణ ఆవిర్భావ మహోత్సవం

శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తన జన్మ కర్మలు దివ్యములని, వాటిని యథార్థముగా తెలిసుకున్నవాడు భగవద్ధామాన్ని చేరుకోవడానికి శీఘ్రమే యోగ్యుడవుతాడని తెలియజేసినాడు. భగవంతుని ఆవిర్భవము లేదా జన్మము సాధారణ మానవుని జన్మ వంటిది కాదు. సామాన్య మానవుడు గత కర్మలను అనుసరించి బలవంతముగా భౌతిక దేహాన్ని పొందవలసి ఉంటుంది. భగవానుడు తన ఇచ్ఛానుసారము ఆవిర్భవిస్తాడని అతని జన్మను గురించి రెండవ అధ్యాయములో చెప్పబడినది. భగవానుని ఆవిర్భవ సమయము అరుదెంచగానే నక్షత్రాలన్నీ పరమ మంగళకరము అయ్యాయి. రోహిణి నక్షత్ర ప్రభావం కూడ ప్రధానంగా ఉంది ఈ నక్షత్రము అత్యంత మంగళకరమైనదిగా భావించబడినదై నేరుగా బ్రహ్మ దేవుని పర్యవేక్షణలో ఉంటుంది. జ్యోతిష్గుణ ననుసరించి నక్షత్రాల సరియైన స్థితియే కాకుండ వివిధ గ్రహాల స్థానాలను బట్టి కూడ శుభాశుభ ఘడియలు ఇస్తాయి. శ్రీ కృష్ణ జనన సమయములో సమస్త గ్రహమండలము చక్కగా అమరి సమస్తాన్ని మంగళమయము చేస్తుంది. అన్ని దిక్కులలో అంటే తూర్పు పడమర ఉత్తర దక్షిణాలలో ప్రశాంత వాతావరణము నెలకొన్నది. శుభకర నక్షత్రాలు ఆకాశములో గోచరించాయి. సకల నగర గ్రామాలలో పచ్చిక బయళ్లలో ఎల్లరి మనస్సులలో శుభ చిహ్నాలు కనిపించాయి. నదులు జలపూర్ణముగా ప్రవహించాయి. సరోవరాలు కలువలతో సుందరంగా శోభిల్లాయి. అరణ్యాలు సుందరమైన పక్షులతో, నెమళ్లతో నిండిపోయాయి. అరణ్యాల్లోని పక్షులు తీయని గొంతులతో గానము చేయడము మొదలు పెట్టాయి. నెమ్మళ్ళు తమ జంటలతో నాట్యము చేయసాగాయి. వాయువు పుష్ప సౌరభాన్ని మోస్తూ మనోహరముగా వీచి సుఖస్పర్శను కలుగజేస్తుంది. బ్రహ్మణులు తమ గృహాలు యజ్ఞాలకు సుఖకరముగా అయినట్లుగా గమనించాయి.

**కృష్ణ భగవానుడి జననము ...** సర్వ జీవ హృదయాల్లో నివసించే విష్ణువు చీకటి రాత్రివేళ దేవత రూపిణియైన దేవకి ఎదుట ప్రకటితమయ్యాడు. ఆ సమయములో విష్ణు భగవానుని ఆవిర్భావాన్ని తూర్పు దిక్కున ఉదయించే పూర్ణ చంద్రోదయముతో పోల్చవచ్చును. శ్రీకృష్ణుడు కృష్ణపక్ష అష్టమి రోజు. శ్రీకృష్ణుడు చంద్రవంశములో ఆవిర్భవించాడని చెప్పడము దీనికి సమాధానము అవుతుంది. కనుక ఆ రేయి చంద్రుడు అసంపూర్ణముగా ఉన్నప్పటికీ తానే మూలపురుషుడైనట్టి చంద్రవంశములో భగవంతుని ఆవిర్భావ కారణముగా పరమానంద భరితుడయ్యాడు. కృష్ణానుగ్రహము వలన అతడు పూర్ణచంద్రుడిలాగా గోచరించాడు. చతుర్భుజములలో శంక చక్రగదాపద్మములను ధరించినవాడు,



**వసుదేవుడు బాలుడిని చూసి ఆశ్చర్యపోయినాడు:** ఆ బాలుని సాధారణ రూపాన్ని చూసి అతడు ఆశ్యర్య చికితుడయ్యాడు. అప్పుడే జన్మించిన బాలుడు అంతగా ఎట్లు అలంకృతుడు కాగలుగుతాడు? శ్రీకృష్ణుడు ఆవిర్భవించాడని వసుదేవుడు అర్థము చేసుకోగలిగాడు. భూలోకములో శిశువు ఎవ్వరు కూడా నాలుగు భుజములలతో, చక్కని వస్త్రభరణభూషితడై, సమస్త లక్షణముతుడై జన్మించలేదు. పుత్రుడినే పదే పదే చూస్తూ వసుదేవుడు ఆ శుభమయ ఘడియలలో ఎటువంటి పండగ చేసుకోవాలో ఆలోచించసాగాడు. నేను బందీనై ఉన్నప్పటికి భగవంతుడు నా ఇంటిలో జన్మించాడు. అటువంటప్పుడు ఈ శుభోత్సవాన్ని నేను కోట్లానుకోట్ల సార్లు చేయవలసి ఉంటుందో కదా! అని వసుదేవడు అనుకున్నాడు. దేవాదిదేవుని ఆదేశముతో వసుదేవుడు తన పుత్రుని సూతికా గృహము నుండి తీసికొని వెళ్లడానికి సిద్ధపడ్డాడు. సరిగ్గా అదే సమయములో నంద యశోదనలకు ఒక పుత్రిక కలిగింది. ఆమె యోగమాయ. వసుదేవుడు తన పుత్రుని వర్షములో తీసుకొని పోతుండగా ఆదిశేషుడు సర్ప రూపములో అతని తల పైన పడగలనెత్తిపెట్టి వర్షం వలన ఆటకము కలగకుండా చేశాడు. యమునా తీరం చేరగానే నది పొంగుతూ నరుగుతో కనిపించింది. అంతటి భయంకర రూపంలోని నది అతడు దాటడానికి మార్గం ఇచ్చింది.

**వసుదేవుడు యమునా నదిని దాటడము:** వసుదేవుడు యమునా నదిని దాటడము వసుదేవుడు యమునా నదిని దాటి గోకులంలో నంద మహారాజు ఇంటికి వెళ్లాడు. అక్కడ గోపులందరు గాఢ నిద్రలో ఉన్నారు. ఆ అవకాశాన్ని వినియోగించుకుని అతడు నెమ్మదిగా యశోద గృహములోకి ప్రవేశించి, అక్కడ అప్పుడే జన్మించిన ఆడ శిశువుని తీసుకొని ఆమె స్థానంలో తన పుత్రుని ఉంచాడు. బాలిక స్థానంలో బాలుని ఉంచిన తర్వాత అతడు తిరిగి కంసుని కారాగార గృహానికి తిరిగి వచ్చి ఆ బాలికను దేవకిదేవి ఒడిలో ఉంచాడు. బృందావనంలో కృష్ణ జన్మోత్సవములో బ్రాహ్మణులు బాలుడికి మంగళమును చేకూర్చడానికి స్వస్తి వచనములు పలికారు. సూత, మగధ, వందీ, బిరుదావళి అనే నానారకాలైన గానములు కూడా వినవచ్చాయి. మంత్రములు, గానముతోపాటు ఇంటా బయట భేరీ దుందుభులు మ్రోగించబడినాయి. ఈ సందర్భముగా ఆనంద తరంగాలు వృజమంతట ప్రతిధ్వనించాయి. తన పుత్ర జన్మోత్సవమును చేస్తున్నాడని వినగానే గోపులు ఆనంద పరవశులయ్యారు. విలువైన వస్త్రాలను కట్టుకొని, కర్ణకుండలములను కంఠాభరణములను ధరించి, పెద్ద తలపాగాలను పెట్టుకొని నానారకాలైన కానుకలతో నందుని ఇంటికి చేరారు. యశోదకు పుత్రుడు ఉదయించాడని వినగానే గోపవనితలు కూడా ఆనంద పరవశులయ్యారు. కానుకలను తీసుకొని అతి శీఘ్రముగా నంద మహారాజు ఇంటికి చేరారు.



వారి కర్ణములు రత్న పథకములతో అలంకరించబడి ఉన్నాయి. వారి పెదవులు అదర రాగములతో కన్నులు కాటుకతో తీర్చిదిద్దపడ్డాయి. వారి చేతులు బంగారు గాజులతో అలంకరించబడ్డాయి. ఇంటికి చేరి శిశువును దీవిస్తూ 'చిట్టితండ్రి! నీవు చిరకాలము మ్మ పాలించెదుము గాక అన్నారు. ఆ విధంగా దీవెనలు అందిస్తూ వారు పసుపు, తైలము, పెరుగు, పాలు, జలము కలిపిన మిశ్రమాన్ని ఆ బాలుని మీద, అంతె కాకుండా అక్కడ ఉన్న వారందరి మీద చల్లారు.

ఆ సమయంలో విచిత్రములైన వాయిద్యాలు మోగించబడ్డాయి. గొప్ప వనితలు వినోదాన్ని చూసిన గోపులు ఆనందించినవారై వారిపై పెరుగు, పాలు, వెన్న, నీళ్ల చల్లసాగారు. దానితో ఇరుపక్షాల వారు ఒకరిపై ఒకరు వెన్నను విసురుకున్నారు.

**బృందావన గ్రామములో సంబరాలు:** బృందావన గోపవనితలు వినోదాలను చూసి నంద మహారాజు ఎంతో సంతోషించాడు. అక్కడున్న గాయకులకు కానుకలను ఇచ్చాడు. ఆ గాయకులలో కొందరు ఉపనిషత్తులు, పురాణాల నుండి మంత్రోచ్ఛరణ చేశారు. కొందరు వంశచరిత్రను గానం చేశారు. మరికొందరు మధురమైన గానము చేశారు. అక్కడ విద్వాంసులైన బ్రహ్మణులు కూడా



ఉన్నారు. పరమ సంతుష్టుడైన నందుడు వారికి నానారకాలైన వస్త్రాభరణాలను, గోవులను దానమిచ్చాడు. గోరక్షణతోనే బృందావన వాసులు ఎంత సంపన్నులైనారో ఈ సందర్భంలో గమనించదగిన విషయము. గోపులందరు వైశ్యవర్ణాన్ని చెందినట్టివారు. కృషి, గోరక్షణమే వారి కార్యాలు. చిన్న గ్రామంలో ఉన్నప్పటికీని వారు సంపన్నులై ఉండే వారిని వారి వస్త్రాభరణములు బట్టి తెలుస్తుంది. నానా రకాలైన పాలపదార్థాలు వారి వద్ద ఎంత పుష్కలంగా ఉండేవంటే ఎటువంటి నిర్బంధము లేకుండా వారు వెన్నను ఒకరిపై ఒకరు విసురుకున్నారు. పాలు, పెరుగు, వెన్న, పాలపదార్థాలే వారి సంపద, వ్యవసాయోత్పత్తుల విక్రయము ద్వారా వారు నానా రకాలైన వస్త్రాభరణ సంపదను పొందారు. ఆ విధంగా నందుడు అక్కడకు చేరిన వారందరి కోరికలను సంపూర్ణంగా తీర్చాడు. అందరిని గౌరవంగా ఆదరించి వారు అడిగినది దానముగా ఇచ్చాడు. ఇంకా నందమహారాజు తన పుత్రుడు ఎల్ల ప్పుడూ ఆనందంగా ఉండాలని ఏకైక కోరికతో ఆ సందర్భంలో విష్ణువును ఆరాధించాడు. అక్కడున్న జనులందరూ సంతోషపెట్టడానికి ప్రయత్నించాడు. ఆ బాలుడు విష్ణువుకే మూలమన్న సంగతి తెలియక నందుడు అతని రక్షణార్థమై విష్ణువును ప్రార్థించాడు. బల రాముని తల్లి అయిన రోహిణి దేవి మహా భాగ్యశాలి. వసుదేవుని ఆమె తనభర్తకు దూరంగా ఉన్నది. అయినా పుత్రజన్మదిన సందర్భంగా నందుని అభినందించడానికి ఆమె చక్కగా వస్త్రధారణ చేసింది. పూలమాలలతో కంఠాభరణాలతో ఇతర ఆభరణాలతో అలంకరించుకొని ఆమె అటుఇటు హడావిడిగా తిరిగింది. వైదికపద్ధతి ప్రకారం వనిత తన భర్త ఇంటిలో లేనప్పుడు చక్కగా అలంకరించుకోకూడదు. కానీ రోహిణి తన భర్త దూరంగా ఉన్నప్పటికిని జన్మోత్సవ వైభవం సందర్భంలో చక్కగా తయారైంది. కృష్ణ జన్మోత్సవ వైభవం బట్టిఆ సమయంలో బృందావనం అన్ని విధాల సంపన్నమై ఉన్నదని స్పష్టపడుతున్నది.కృష్ణుడు నంద యశోద ఇంటిలో ఆవిర్భవించాడు. కనుక లక్ష్మీదేవి బృందావనంలో తన వైభవాన్ని ప్రదర్శించడం మొదలుపెట్టింది. అంటే బృందావనం అప్పటికే లక్ష్మీదేవి విహారస్థానంలో అయినట్లుగా గోచరిస్తుంది.

శ్రీరామ్ దాస్

# అందమైన భుజోడి

హుందాగా,
సంప్రదాయంగా కనిపించే చీరల్లో
'భుజోడి' హ్యాండ్‌లూమ్ శారీస్ గురించి ప్రత్యేకంగా
చెప్పుకోవాలి. బెంగాలీ కాటన్ చీరలను మరిపించే
భుజోడి చీరలు మృదువుగా, సౌకర్యంగా హాయిగొలిపే
లేత రంగుల్లో తయారవుతూ ఉంటాయి.
అన్ని కాలాలకూ తగిన భుజోడి చీరలు







**చెలి చిట్కా** మజ్జిగపై పేరిననీళ్లను వృధాగా పారపోయకుండా చపాతీలపిండిలో పోసి కలపండి రుచిగా ఉంటాయి. □

# సంతోషాన్ని ధరించండి . .

**మీ మనసు బాగోలేదా? ఏదో తెలియని వెలితిగా అనిపిస్తోందా? అసలేపనీ చేయాలనిపించట్లేదా? అయితే, ఓసారి డోపమైన్ నరడెస్సింగ్‌ను ప్రయత్నించండి. నూతనోత్సాహాన్ని తిరిగి పుంజుకుంటారు. అదెలా అంటే..**

మన చుట్టూ ఉన్న ప్రదేశాన్ని శుబ్ర పరచుకున్నప్పుడు మనసంతా తేలికపడుతుంది కదా! అలానే మూడ్ బాగోలేదనుకున్నప్పుడూ, సమయం రొటీన్‌గా గడిచిపోతుందనుకున్నప్పుడూ మనల్ని మనం అందంగా తయారు చేసుకోవాలి. రెడీ అవడమంటే నగానట్రా పెట్టుకోవాలని కాదు. మనదగ్గరున్న దుస్తుల్లో మంచి రంగు, డిజైన్ ఉన్నవి ఎంపిక చేసుకుని వేసుకోవడమన్నమాట. దానికి నప్పేట్టుగా చిన్న చిన్న యాక్సెసరీలను సిద్ధం చేసుకోవాలి. ఓ మంచి పర్‌ఫ్యూమ్‌నూ చల్లుకోండి.. ఇలా మనకంటూ ప్రత్యేకంగా కొంత సమయం కేటాయించుకుని తయారవడం వల్ల మనలో డొపమైన్ హార్మోన్ విడుదల వుతుంది. మన ఆత్మీయులు మనకు ఏదైనా బహుమతి ఇస్తే ఎంత ఆనందిస్తామో, అలానే మన మెదడు కూడా ఫీలవుతుందట. దానివల్ల మానిసిక స్థితి మెరుగుపడుతుంది. సంతోషం, ఆత్మవిశ్వాసాలూ పెరుగుతాయి. దాంతో మనం చూడడానికి బాగుండడమే కాదు, మనసుకీ బాగుంటుంది. కలర్ సైకాలజీ ప్రకరం, ఎరుపు రంగు దుస్తులు బేసుకుంటే ఆకర్షణీయంగా కనిపిస్తామట. ఇక తెలుపు రంగు దుస్తులు, ఆలోచనా సామర్థ్యాన్ని పెంచితే, ఆకుపచ్చ రంగువి మనలో సృజనాత్మకతను పెంచుతాయట. పసుపు వర్ణ దుస్తులు సంతోషాన్ని, ఉత్సాహాన్నీ పంఎచితే, నీలం రంగు ప్రశ్ఫాంతతను అందిస్తాయట. కాబట్టి, మీకు నచ్చిన రంగు దుస్తులు వేసుకుని మరుసటి రోజు కోసం మరింత ఉత్సాహంగా సిద్ధమైపోండి మరి . □

# అందరికి నచ్చే దొండకాయ

దొండకాయ కూర చాలామందికి నచ్చదు. దాన్ని తినిపించాలంటే కొబ్బరి తురుము, అల్లం మిర్చి పేస్టు లాంటివి వేస్తుంటాను. వంకాయ కూరలు ఉల్లికారంతో, మసాలా దినుసులతో.. రకరకాలుగా చేస్తాం కదా! దొండకాయలతో మాత్రం అలా ఎందుకు చేయకూడదు



అనిపించిందో రోజు. వెంటనే ప్రయత్నించా. బాగా కుదిరి, పిల్లలు ఇష్టంగా తిన్నారు. ఇదెంతో సులువు కూడా. ఎలా చేయాలంటే. అర కిలో దొండకాయలకు ఒక చిప్ప ఎండు కొబ్బరి, పావు కప్పు పల్లీలు, చారెడు జీలకర్ర తీసుకుని. నూనె లేకుండా వేయించాలి. కారం, ఉప్పు, పసుపు, వెల్లుల్లి రెబ్బలు జతచేసి నూరాలి. దొండకాయలను నింపుడు వంకాయల్లా చివర్లో తెగకుండా చీల్చినట్లు కోసి మరీ మెత్తగా అవ్వకుండా కాస్త ఉడికించి తీయాలి. సిద్ధం చేసుకున్న మసాలాని కాయల మధ్యలో కూరాలి. కడాయిలో కొద్దిగా నూనె వేసి సన్న సెగ మీద వేయించి, కొత్తిమీర చల్లితే సరి. ప్రత్యేకమైన రుచీ, సుమాసనలతో అందరికీ నచ్చేస్తుంది. □

# ఆరోగ్య భాగ్యం

# జీర్ణక్రియ మందగించడం -2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

తిన్న వెంటనే చల్లనీళ్ల, కూల్‌డ్రింక్స్, డైరీ (ప్రొడక్ట్స్) తీసుకోరాదు. అనవసర చింతలు వద్దు. రిలాక్సేషన్ చాలా అవసరం. ఎప్పటి కప్పుడు వండిన తాజా ఆహారం జీర్ణశక్తికి మంచిది. వేపుళ్ళు, అధిక నూనెవస్తువులు, జంక్‌ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోరాదు. జ్వరాలు, ఇన్ఫెక్షన్స్, ఆపరేషన్స్, ఆక్సిడెంట్స్, వ్యాధులు లోపం ఏర్పడుతుంది. రక్తహీనత, విటమిన్ల లోపం లేకుండా చూసుకోవాలి. జీర్ణశక్తి సరిగా లేకపోయినా, సమస్య ఉన్నా వెంటనే శరీరంపై తెలిసిపోతుంది. ఫుడ్ సెన్సివిటీని, ఎలర్జీని బట్టి వాటిని మానివేయాలి. ఉదా: వంకాయ, గ్రుడ్లు, చేపలు, గింజలు శరీరానికి ఎంత అయితే సరిపోతుందో అంతే ఆహారం తీసుకోవాలి. అవసరానికి మించి సంతృప్తి చెందిన తర్వాత కూడా తినడం జీర్ణశక్తిని మంచిది కాదు. కడుపునిండా తినరాదు. కడుపు సగం నిండేంత వరకు తిని, 1/4 భాగం నీళ్లు, 1/4 భాగం ఖాళీగా వదిలేయాలి. క్రింద కూర్చొని తినేవాళ్ల ప్రశాంతంగా కూర్చొని తినడం వల్ల కడుపు పై ప్రెషర్ పెరిగి త్వరగా జీర్ణ అవుతుంది. ఒకేసారి ఏది పడితే అది తినడం మంచిదికాదు. ఒకేసారి రెండు ఆహార పదార్థాలినన కలిపి తీసుకోవడం జీర్ణశక్తిపై ప్రభావం చూపుతాయి. ఉదా: పాలు+పండ్లు, చేపలు+పాలు, చల్లని+వేడి పదార్థాలు, అన్నం+చపాతి. ఆల్కహాల్, ధూమపానం, డ్రగ్స్, పాన్ పరాగ్‌లు, పొగాకు, కిళ్ళీలు ఎకునకవగా తీసుకోరాదు. బీన్స్,పప్పు ధాన్యాలు, గింజల్ని నానబెట్టి వండుకొని తినాలి. ఫైటిక్ ఆసిడ్ వల్ల త్వరగా జీర్ణం కావు. ఆపిల్, ఆరటి, పియర్స్, రాస్బ్రెరీలు, బొప్పాయి వంటి పండ్లు, పండ్ల రసాలు, సూప్స్, హెరబల్ టీ, పుదీనా, అల్లం, మసాలా టీ వంటివి తీసుకోవచ్చు. . ఆరోగ్యాన్ని చెడగొట్టే ఆహారాల్ని తింటే జీర్ణనరకియ పనితీరు దెబ్బతింటుంది. ఆహారం జీర్ణం కాక, తద్వారా శక్తి లభించక లేనిపోని అనారోగ్యాల వస్తాయి. ఎందుకంటే అందరికి అన్నీ అరగవు. ఒక్కొక్కరిలో జీర్ణక్రరియ ఒక్కో విధంగా ఉంటుంది.

**హోమియో చికిత్స :** చైనా: ఆకలి తక్కువగా ఉన్నా భోజనం దగ్గర కూర్చొని రెండు ముద్దలు తినగానే కడుపు నిండి పోతుంది. తిన్నది జీర్ణం కాక చిక్కిపోతుంటాయి.

**లైకో:** డయాబెటిస్, జీర్ణకోశ వ్యాధులున్నవారిలో కొంచెం తినగానే కడుపు నిండిపోతుంది. తిన్నది జీర్ణం కాక చిక్కిపోతుంటారు.

**లైకో:** డయాబెటిస్, జీర్ణకోశ వ్యాధులునన వారిలో కొంచెం తినగానే కడుపు నిండిపోతుంది. పొత్తికడుపులో పట్టేసినట్లు నొప్పి ఉంటుంది. పెద్ద శబ్దంతో అపాన వాయువులు వెళ్ళేవారికిది మంచి మందు.

**పల్స్:** కొంచెం తిన్నా అదే రుచి నోటిలో ఉంటుంది. కడుపులో బరువుగా ఉండి త్రేన్పులు వస్తుంటాయి.

**ఎబిస్ నైగ్రా :** తిన్న తర్వాత, టీ త్రాగిన తర్వాత కడుపులో బరువుగా గడ్డలాగా ఉన్నట్లుంటుంది.

కార్బొవూజ్: కడుపులో ఖాళీగా ఉండి కొంచెం తిన్నా గుండెలో మంట గ్యాస్ ట్రబుల్ , కడుపు నొప్పి ఎక్కువవుతుంది.

**ఇపికాక్ :** తిన్నా, చల్ల నీళ్ళు త్రాగినా పొట్ట వ్రేలాడి నట్టుండి వికారం, వాంతి వచ్చినట్లుంటుంది.

వక్స్ వామికా: మందులు ఎక్కువగా వాడేవారు, దురాల వాట్లున్నవారిలో, నిద్ర లేమిలో బాధపడే వారిలో ఆహారం జీర్ణం కాక ఇబ్బంది పడేవారికిది మంచి మందు. □

# 'మల్టీ టాస్కింగ్' పేరులో..

**అమ్మాయి లంటేనే.. మల్టీ టాస్కింగ్ తేలిగ్గా చేసేస్తారు అని చాలామంది భావన. మనమూ అదే అనుకుంటాం. వంట చేస్తూనే ఫోన్ చూడడం, ల్యాప్‌టాప్‌లో ఈమెయిల్ చెక్‌చేస్తూ, న్యూ వినడం వంటివీ చేస్తాం. అంతెందుకూ.. ఉద్యోగా ప్రకటనల్లోనూ మల్టీ**

టాస్కర్ అయి ఉండాలి అన్న నియమాన్నీ కొన్ని కంపెనీలు పెడుతుంటాయి. అదెంత గొప్పో అనుకుంటాం కానీ, దీనివల్ల మనం మరింత ఉచ్చులోకి వెళ్తున్నామని తెలుసా ! అసలు 'మల్టీ టాస్కింగ్' అన్న పేరులోనే సరైన భావం లేదంటున్నారు నిపుణులు.

మామూలుగా ఒకేసారి రెండు మూడు పనులు చేయడం కుదరదు. అయినా, చేసునతన్నామంటే అందులో ఏదో ఒక పనిపై పూర్తి శ్రద్ధ పెట్టట్లేదని. అర్థమట. సాధారణంగా మనం ఏదైనా పని చేయాలనుకున్నప్పుడు మెదడులోని కాగిననటివ్ కంట్రోల్ నెట్‌వర్క్ అంతా కలిసి ఆ పని ఎలా చేయాలో అనదాని గురించి సమాచారాన్ని సేకరిస్తుంది. ఉదాహరణకు వంట చేయాలని అనుకుంటే అందుకు ఏం కావాల? ఎలా చేయాలి? అన్న సమాచారమంతా మెదడు విశ్లేషిస్తుంది. ఒకవేళ మనం చాలా పనులు ఒకేసారి చేయాలనుకుంటే, వాటనినన్నంటికి సంబంధించిన సమాచారాన్నంతా ఒకేసారి విశ్లేషించలేక మెదడుపై తీవ్ర ఒత్తిడి పడుతుందట.

**మరింత నెమ్మదిస్తాం...** ఒకేసారి అనేక పనులు చేయాలనుకున్నప్పుడు మన పనిలో వేగం, కచినచతత్వం రెండూ తగ్గుతాయట. అంతేకాదు, కొన్ని పరిశోధనల ప్రకారం ఆ సమయంలో ఒత్తిడి మరింత పెరిగి, గుండె వేగం, రక్తపోటు, ఆందోళనలూ ఎరుగుతాయట. కుంగుబాటు, అధిక ఒత్తిడి కారణంగా భవిష్యత్తులో సెరిబ్రోవాస్క్యులర్ కాగ్నిటివ్ ఇంపెయిర్‌మెంట్ వంటివీ తలెత్తే అవకాశం ఉదంటున్నారు నిపుణులు సాధ్యమైనంత వరకూ ఒకసారి ఒకే పని చేయడానికి ప్రయత్నించండి. కనీసం 20 నిమిషాలపాటు అదే పనిలో ఉండేట్లు చూసుకోండి. . ఫోన్ నోటిఫికేషన్, ఈమెయిళ్లలాంటివి చెక్ చేసుకునేందుకు రోజులో ఒక నిర్ణీత సమయాన్ని పెట్టుకోండి. అనుకున్న పని పూరనతయ్యే వరకూ నోటిఫికేషన్లనుటర్న్ఆఫ్ చేసుకోండి. మన కళ్లెదురుగా పనికిరాని వస్తువులేమైనా కనిపిస్తున్నా కూడా దృష్టి వాటివైపు మళ్లుతుంటుంది. అలాకాకుండా ఉండాలంటే ఇంట్లో అనవసరపు వస్తువులను తీసేయండి. చుట్టూ వాతావరణం గజిబిజిగా లేకుండా ఉంటుంది. అప్పుడే చేసే పనిపై పూర్తి శ్రద్ధ పెట్టగలం. మల్టీటాస్కింగ్ చేయకుండా ఉంటాం. □



# టెస్టు క్రికెట్‌లో హీరోలు



## శ్రీలంకపై స్వల్ప ఆధిక్యతలో ఇంగ్లాండ్

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌జట్టు 23 పరుగుల స్వల్ప ఆధిక్యంలో కొనసాగుతోంది. ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. జేమీ స్మిత్ 72 పరుగులు, గస్ అట్కిన్సన్ 4 పరుగులతో క్రీజ్‌లో కొనసాగుతున్నారు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ 18 పరుగులు, డేనియల్ లారెన్స్ 30 పరుగులు, ఓలీ పోప్ 6 పరుగులు, జోరూట్ 42 పరుగులు, హ్యారీ బ్రూక్ 56 పరుగులు, క్రిస్ వోక్స్ 25 పరుగులు చేశారు. ఇక లంక బౌలర్లలో అశిత ఫెర్నాండో 3 వికెట్లు, ప్రభాత్ జయ సూర్య 2 వికెట్లు, విశ్వ ఫెర్నాండో ఒక వికెట్ పడగొట్టారు. అంతకు ముందుకు శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236 పరుగులకు ఆలౌట్ అయింది. నిషన్ మధుష్క 4 పరుగులు, కరుణ రత్నే 2 పరుగులు, కుసాల్ మెండీస్ 24 పరుగులు, చండీమల్ 17 పరుగులు, ధనంజయ డిసిల్వ 74 పరుగులు, కమిందు మెండిస్ 12 పరుగులు, ప్రభాత్ జయ సూర్య 10 పరుగులు, మిలన్ రత్నాయకే 72 పరుగులు, విశ్వ ఫెర్నాండో 13 పరుగులు చేయగా, ఏంజెలో మాథ్యూత్ ఒక్క పరుగు కూడా చేయకుండా నిష్క్రమించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, సోయబ్ బషీర్ తలో 3 వికెట్లు, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, మార్క్ వుడ్ ఒక వికెట్ పడగొట్టారు.

## జపాన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ షట్లర్ల పోరు

**న్యూఢిల్లీ:** జపాన్ సూపర్-750 బ్యాడ్మింటన్‌లో భారత్ షట్లర్లపై పెట్టుకున్న ఆశలు నీరిగారిపోయాయి. ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ షట్లర్ల పోరాటం అర్థంతరంగానే ముగిసిపోయింది. ఇప్పటికే ఈ టోర్నమెంట్‌లో భారత్ షర్లర్లు అందరూ పరాజయం పాలై ఇంటదారి పట్టగా, ఒక్కడుముందుకెళున్న నేపథ్యంలో భారత్ విజయం సాధిస్తుందని వేసుకున్న అంచనాలు కూడా తల్లకిందులయ్యాయి. ఈ టోర్నీలో భారతననుండి ప్రీక్వార్టర్స్ చేరిన ఏకైక యువ షట్లర్ సతీష్ కుమార్ పోరాడి చివరకు ఓటమి చెందాడు. పురుషుల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో సతీష్ 2118, 1821, 1821తో కంట ఫోన్ వాంగ్‌చరొయెన్ చేతిలో ఓడిపోయాడు.



### వరల్డ్ రికార్డు సృష్టించిన బ్యాట్స్‌మెన్ టాప్ 5లో ఇద్దరు భారత్ ఆటగాళ్లు

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం క్రికెట్ టెస్టు మ్యాచ్‌ల సీజను నడుస్తోంది. ఒక వైపు పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కాగా, మరోవైపు ఇంగ్లండ్, శ్రీలంక మధ్య టెస్టు సిరీస్ కూడా స్టార్టయింది. ఇక టీమిండియా కూడా వచ్చే నెల నుండి బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ప్రపంచంలోని ఐదుగురు బ్యాట్స్‌మన్స్ జాబితాలో ఇద్దరు భారత్ వెటరన్ ఆటగాళ్లు కూడా ఉండటం దేశానికే గుర్తింపు వచ్చినట్లయింది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా టీమిండియా గ్రేట్ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్ రికార్డు సృష్టించాడు. తన కెరీర్‌లో 200 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, 329 ఇన్నింగ్స్‌లో 15,921 పరుగులు చేశాడు. ఈ సమయంలో సచిన్ 51 సెంచరీలు, 68 హాఫ్ సెంచరీలు సాధించాడు. అలాగే ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో అత్యంత విజయవంతమైన కెప్టెన్ రికీ పాటింగ్ తన దేశం కోసం 1995 నుండి 2012 వరకూ క్రికెట్ ఆడాడు. ఈ కాలంలో పాటింగ్ 168 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో 287 ఇన్నింగ్స్‌లో అతని పేరు మీద 13,378 పరుగులు నమోదయ్యాయి. ఇందులో అతని అత్యధిక స్కోరు 257 పరుగులుగా రికార్డయింది. ఈ కాలంలో పాంటింగ్ 41 సెంచరీలు, 62 అర్థ సెంచరీలు చేశాడు. ఇక దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు జాక్వెస్ కల్లిస్ 1995 నుండి 2013 వరకూ తనదేశం తరపున క్రికెట్ ఆడాడు. ఈ కాలంలో కల్లిస్ 166 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 288 ఇన్నింగ్స్‌లలో 13,289 పరుగులు చేశాడు. ఈ సమయంలో కల్లిస్ బ్యాట్ నుండి 45 సెంచరీలు, 58 అర్థ సెంచరీలు నమోదయ్యాయి.

కాగా టీమిండియా మాజీ కెప్టెన్, ప్రధాన కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రవిడ్ టెస్టు క్రికెట్‌లోని గొప్ప ఆటగాళ్లలో ఒకరుగా ఉన్నాడు. భారత్ తరపున 164 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ద్రవిడ్ 286 ఇన్నింగ్స్‌ల్లో 13,288 పరుగులు చేశాడు. ఇందులోద్రవిడ్ 36సెంచరీలు, 63హాఫ్ సెంచరీలు చేశాడు. ఇక టెస్ట్ క్రికెట్‌లో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల టాప్ 5లో చివరి స్థానంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ నిలిచాడు. తన క్రికెట్ కెరీర్‌లో మొత్తం 161 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 291 ఇనిన్నింగ్స్‌లలో కుక్ 12,472 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుండి 33 సెంచరీలు, 57 అర్థ సెంచరీలు నమోదయ్యాయి.

## కెరీర్‌లో నీరజ్ చోప్రా అత్యుత్తమ ప్రదర్శన



### డైమండ్ లీగ్‌లో రెండో స్థానంలో స్టార్ త్రోయర్

**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా మరోసారి మెరిశాడు. తాజాగా జరిగిన లుసానె డైమండ్ లీగ్-2024లో రెండో స్థానంలో నిలిచాడు. ఈటెను 89.49 మీటర్లు విసిరిన నీరజ్ ఈ సీజనులోనే అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే ఎప్పటి లాగే ఈ సారి కూడా అతడి 90 మీటర్ల కల మాత్రం నెరవేర లేదు. గ్రెఎడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 90.61 మీటర్లు ఈటెను విసిరి ఈ లుసానె డైమండ్ లీగ్‌లో అగ్ర స్థానాన్ని దక్కించుకున్నాడు. జర్మన్ అథ్లెట్ వెబర్ జులియన్ 87.08 మీటర్ల దూరం విసిరి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. కాగా నీరజ్ చోప్రా రౌండ్‌ల వారీగా దూరాన్ని చూస్తే మొదటి రౌండ్‌లో 82.10 మీటర్లు ఈటెను విసిరి నాలుగో నిలిచాడు. ఆ తర్వాత వరుసగా 83.21 మీటర్లు, 83.13 మీటరులన, 62.34 మీటర్లు, 85.58 మీటర్ల ప్రదర్శన కనపరిచాడు. ఇక ఫైనల్ రౌండ్‌లో గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ జావెలిన్‌ను 90.61 మీటర్లు విసరగా, నీరజ్ చోప్రా తన శక్తినంతా ఉపయోగించి 89.49 మీటర్ల దూరం ఈటెను విసిరాడు. ఇది నీరజ్ కెరీర్‌లో రెండో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. అంతకు ముందు స్టాక్ హోమ్ డైమండ్ లీగ్-2022లో 89జ94 మీటర్లు ఈటెను విసిరాడు. ఇప్పటి వరకూ అతడి కెరీర్‌లో ఈ స్టాక్ హోమ్ డైమండ్ లీగ్ ప్రదర్శనే అత్యుత్తమంగా నమోదైంది. కాగా రీసెంట్‌గా జరిగిన పారిస్ విశ్వ వ్యాప్త క్రీడలైన ఒలింపిక్స్‌లో ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన నీరజ్ పసిడి పతకాన్ని సాధిస్తాడని యావత్ భారత్ ఆశలు పెట్టుకుంది. కానీ అతడు 89.45 మీటర్లు ఈటెను విసిరి సిల్వర్ మెడల్‌కు పరిమితమయ్యాడు.



## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ మహిళా రెజ్లర్ల పసిడి పంట

**న్యూఢిల్లీ:** సీనియర్ స్థాయిలోనే కాకుండా జూనియర్ స్థాయిలోనూ అంతర్జాతీయ వేదికపై భారత్ రెజ్లర్లు తమ పట్టు నిరూపించకుంటున్నారు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్‌కు పసిడి పతకాల పంట పండుతోంది. ఈ విభాగంగాలో జరిగిన ఫైనల్స్‌లో బరిలోకి దిగిన భారత్ అమ్మాయిలు ఎదురులేని విజయాలు సాధించి బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. 43 కేజీల విభాగంలో అదితి కుమారి, 57 కేజీల విభాగంలో నేహా, 65 కేజీల విభాగంలో పుల్కిత్, 73 కేజీల విభాగంలో మాన్సీ లాథెర్ ప్రపంచ ఛాంపియన్‌లుగా అవతరించారు. 45 కేజీల ఫైనల్లో అదితి 7-0తో గ్రీస్‌కు చెందిన మరియా లుజా జికికాపై గెలుపొనేహా టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో 10-0తో జపాన్ రెజ్లర్ సోసుత్సు యన్‌ను చిత్తు చేయడం విశేషం. 3 నిముషాల 59 సెకన్లలో నేహా జపాన్ రెజ్లర్‌పై 10 పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించింది. నిబంధనల ప్రకారం ప్రత్యర్థిపై 10 పాయింట్ల ఆధిక్యం సాధించిన వెంటనే ఆ రెజ్లర్‌ను టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో విజేతగా ప్రకటిస్తారు. ఇక 65 కేజీల విభాగంలో ఫైనల్స్‌లో పుల్కిత్ 6-3తో అంతర్జాతీయ తటస్థ రెజ్లర్ దరియా ఫ్రోలోవాపై నెగ్గింది. 73 కేజీల విభాగానికి సంబంధించి జరిగిన ఫైనల్స్‌లో మాన్సీ 5-0తో అంతర్జాతీయ తటస్థ రెజ్లర్ హనా పిర్స్‌కాయాపై గెలిచింది.

## 184కే భారత్ మహిళలు ఔట్

### 28 పరుగుల ఆధిక్యతలో ఆస్ట్రేలియా



**న్యూఢిల్లీ:** ఏకైక అనధికారిక టెస్టు, తొలి ఇన్నింగ్స్‌లో 184 పరుగులకే మహిళల టీమిండియా చాప చుట్టేయగా, ఆస్ట్రేలియా 28 పరుగుల ఆధిక్యత కొనసాగుతోంది. ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ కాగా, టీమిండియా 184 పరుగులు చేసింది. ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి, లెగ్ స్పిన్నర్ ప్రియా మిశ్రా మాయాజాలానికి ఆస్ట్రేలియా ఎ జట్టు బ్యాటర్లు నిలబడలేకపోయారు. భారత్ ఎ మహిళల జట్టుతో మొదలైన ఏకైక అనధికారిక టెస్టులో ఆస్ట్రేలియా ఎ తొలి ఇన్నింగ్సలో 65.5 ఓవర్లఓ 212 పరుగులకే ఆలౌట్ అయింది. కెప్టెన్ మిన్ను మణి 54 పరుగులిచ్చి 5 వికెట్లు, ప్రియా మిశ్రా 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. మరో వికెట్ ఎడమ చేతి వాటం స్పిన్నర్ మన్నత్ కశ్యప్ దక్కించుకుంది. ఆస్ట్రేలియా ఎ జట్టులో ఓపెనర్ జార్జియా వోల్ 71 పరుగులు, 12 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. మైట్లాన్ బ్రౌన్ 30 పరుగులు, 2 ఫోర్లు, గ్రేస్ పార్సన్స్ 35 పరుగులు, 3 ఫోర్లతో రాణించారు. అనంతరం బరిలోకి దిగిన భారత్ ఆస్ట్రేలియా కంటే ఘోరంగా 184 పరుగులకే చేతులెత్తేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో శ్వేత సెహ్రావత్ 40 పరుగులు, 3 ఫోర్లు, తేజల్ హసాబ్నిస్ 32 పరుగులు, 2 ఫోర్లతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేట్ పీటర్సన్ 5 వికెట్లు తీసి భారత్‌ను కోలులోలేని దెబ్బ కొట్టింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఏ జట్టు 28 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

# ‘అనిల్’పై సెబి ఐదేళ్ల నిషేధం..

### రూ.25 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. ‘రిలయన్స్ హోమ్ ఫైనాన్స్’లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపచేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. అనిల్ అంబానీపై సెబి రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌ను కూడా సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్ నిధులను మళ్లించారని సెబి తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్ఎఫ్‌హెచ్‌ఎల్ డైరెక్టర్ల బోరునడ నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ, వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబం ధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా, మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబి తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్ఎఫ్ హెచ్‌ఎల్ దివాలా తీసి ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణా ళికకు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొంది. తద్వారా పబ్లిక్ షేర్‌హెల్డర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వివరించింది. అనిల్ అంబానీతో పాటు మరికొందరు కీలక అధికారులపైనా సెబి భారీ జరిమానా విధించింది. మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల అపరాధ రుసుము చెల్లింపునకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించినందుకుగానూ వాటిపైచర్యలు




## లోటస్ చాక్లెట్ కంపెనీ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 23:** లోటస్ చాక్లెట్ కంపెనీలో అంబానీ పెట్టుబడుల తర్వాత చాక్లెట్ షేర్లలో బలమైన పెరుగుదల ఉంది. శుక్రవారం ఇంట్రాడేలో కంపెనీ షేర్లు ఏకంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.2,484.45కి చేరాయి. దీంతో కంపెనీ షేర్లు ఆల్ ట్రైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి. గత నెల కాలంలో కంపెనీ షేర్లఓ 191 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదు చేసింది. అయితే కంపెనీ షేర్లు యేడాది కనిష్ట ధర రూ.213గా ఉంది. దీర్ఘకాలిక పనితీరును పరిశీలిస్తే, గతమూడేళ్లలో లోటస్ చాక్లెట్ షేర్లు 6300శాతానికిపైగా పెరిగాయి. 2021 ఆగస్టు 20న స్టాక్ ధర కేవలం ఒక్కోటి రూ.38.80గా ఉంది. అలాగే గత యేడాది కాలంలో షేర్లు 713 శాతం పెరిగాయి. దీంతో ఆగస్టు 23, 2023న కంపెనీ షేర్లు రూ.305.75వద్ద ఉన్న కంపెనీ షేర్ల ధర ప్రస్తుతం భారీర్యాలీ తర్వాత రూ.2400 స్థాయికి చేరుకున్నాయి. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 2023 మే నెలలో చాక్లెట్ కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ అనేది ముఖేష్ అంబానీకి చెందిన అనుబంధ సంస్థ. లోటస్‌చాక్లెట్ కంపెనీ ప్రధానంగా చాక్లెట్లు, కోకో ఉత్పత్తులు, ఇతర సారూప్య ఉత్పత్తులను తయారు చేస్తోంది. అంబానీల కిందకు వచ్చిన తర్వాత చాక్లెట్ కంపెనీ వార్షిక లాభం రూ.4700 శాతం పెరిగింది. అలాగే కంపెనీఆదాయం 337.4 శాతం పెరుగుదలను చూసింది. మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.9.41కోట్లుగా నమోదైంది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో కంపెనీ లాభం కేవలం రూ.20 లక్షలుగా ఉంది. అలాగే మొదటి త్రైమాసి కంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.32.21 కోట్ల నుంచి రూ.141.31 కోట్లకు పెరిగింది.



## టిపిసి ఇన్ఫోటెక్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 23:** టిపిసి ఇన్ఫోటెక్ కంపెనీ లిస్టింగ్ సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ.290 వద్ద జాబితా అయ్యాయి. బంపర్ లిస్టింగ్ తర్వాత గత నెలలో షేర్లు భారీ పెరుగుదలను చూశాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తుతం కంపెనీ షేర్ ధర 550శాతానికిపైగా పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చేసింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు తమ యేడాది గరిష్ట ధర రూ.760కి చేరువలో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ప్రముఖభారతీయ పెట్టుబడిదారుడు విజయ్ కేడియా కంపెనీలో 11,47,500 షేర్లు ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీలో కేడియాకు దాదాపు 3.65 శాతం వాటా ఉందని తెలుస్తోంది. ఈ సమాచారం ఏప్రిల్ 3 వరకు ఉన్న షేర్ హోల్డింగ్ ప్యాట్రన్ ప్రకారంగా ఉంది. ఐపిఓ సమయంలో ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందనను పొందిన ఐపిఓలో రిటైల్‌న ఇన్వెస్టర్ల కోటా 433.80 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో 768.89 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 141.29 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ప్రస్తుతం ఐపిఓ తర్వాత కంపెనీ షేర్లలో విపరీతమైన పెరుగుదలతో చాలా మంది ఇన్వెస్టర్లు పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.



# వాణిజ్యం

## కళ తగ్గిన బులియన్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** అమెరికా ఫెడ్‌రేట్ల తగ్గింపు ఊహాగానాలతో పెరిగిన గోల్డ్ సిల్వర్ ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ క్రమంలో శ్రావణ మాసంలో శుభకార్యాలు జరుగుతున్న వేళ ప్రజలు విరివిగా పసిడి, వెండి కొనుగోళ్లను కొనసాగిస్తున్నారు. షాపింగ్ చేసేముందు తప్పక రిటైల్ విక్రయ ధరలను అందరూ తెలుసుకోవడం ముఖ్యం. శుక్రవారం 22 క్యారెట్ల 100 గ్రాములకు ఏకంగా రూ.2000 తగ్గింపును నమోదు చేశాయి. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను గమనిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.6660, కేరళలో రూ.6660, ఢిల్లీలో రూ.6675, కోల్‌కతాలో రూ.6660, బెంగళూరులో రూ.6660, కేరళలో రూ.6660, వడోదరలో రూ.6665, జైపూర్‌లో రూ.6675, మంగళూరులో రూ.6660, నాసిక్‌లో రూ.6663, అయోధ్యలో రూ.6675, బళ్లారిలో రూ.6660, గురుగావ్‌లో రూ.6675, నోయిడాలోరూ.6675 వద్ద కొనసాగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు రూ.2200 తగ్గింపును నమోదు చేసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన విక్రయ ధరలను గమనిస్తే గ్రాముకు చెన్నైలో రూ.7265, ముంబైలో రూ.7265, ఢిల్లీలో రూ.7280, కోల్‌కతాలో రూ.7265, బెంగళూరులో రూ.7265, కేరళలో రూ.7265, వడోదరలో రూ.7270, జైపూర్‌లో రూ.7280, మంగళూరులో రూ.7265,నాసిక్‌లో రూ.7268, అయోధ్యలో రూ.7280, బళ్లారిలో రూ.7265గా నమోదయ్యాయి. ఇక



హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.6660గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7265గా ఉన్నాయి. అయితే వెండి కిలో రూ.300 తగ్గి రూ.91,700గా ఉన్నాయి.

## ఎయిరిండియాకు రూ.90 లక్షల పెనాల్టీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఎయిరిండియా విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శుక్రవారం పెద్దమొత్తంలో జరిమానా విధించింది. రోస్టరింగ్ విధానంలో లోపాల కారణంగా అర్హత లేని సిబ్బందితో విమాన సర్వీసులు నడిపినందుకుగానూ ఆ సంస్థకు రూ.90 లక్షల జరిమానాను విధిస్తున్నట్లు డిజిసిఎ తెలిపింది. దీంతో పాటు ఎయిరిండియా ఆపరేషన్స్ డైరెక్టర్‌కు రూ.6 లక్షలు, ట్రైనింగ్ డైరెక్టర్‌కు రూ.3 లక్షలు జరిమానా విధించింది. ఈ లోపాలపై సంస్థ ఇచ్చిన స్వచ్ఛంద నివేదికను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిజిసిఎ ఓ ప్రకటనలో వెల్లడించింది. జులై 9వ తేదీన ఎయిరిండియా ముంబై నుంచి రియాద్‌కు ఓ విమానం నడిపింది. ఆ విమానంలో ఓ ట్రైనింగ్ కెప్టెన్‌తో కలిసి ట్రైనీ పైలట్ విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే ట్రైనింగ్ కెప్టెన్ అనారోగ్యానికి గురికావడంతో రోస్టరింగ్ విధానంలో నార్మల్ లైన్ కెప్టెన్ విధుల్లోకి వెళ్లారు. ట్రైనీ పైలట్‌కు శిక్షణ ఇచ్చే అర్హత ఈ కెప్టెన్‌కు లేదు. సిబ్బంది నిర్వహణ వ్యవస్థలో లోపాల కారణంగా ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన ట్రైనీ పైలట్, కెప్లెన్ స్వచ్ఛందంగా బేస్ మేనేజర్‌కు రిపోర్ట్ చేశారు. అనంతరం ఎయిర్‌లైన్ దీనిపై డిజిసిఎకు వాలంటరీగా నివేదిక సమర్పించింది. దీన్ని పరిశీలించిన ఏవియేషన్ రెగ్యులేటరీ, ఎయిరిండియాకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాం తాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపించాయి. దీనికి తోడు ఐటి రంగ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలను ఒత్తిడికి గురిచేశాయి. దీంతో ఆద్యంతం తీవ్ర ఒడుదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు చివరకు స్వల్పంగా లాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 33.02 పాయింట్లు పెరిగి 81,086.21 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 11.65 పాయింట్లు పెరిగి 24,823.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.89గా ముగిసింది. ఆటోమొబైల్ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఐటి, లోహ, రియాల్టీ, మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 0.5శాతం నుంచి 2.5 శాతం మేర కుంగాయి.




నిఫ్టీలో బజాజ్ ఆటో, కోల్ ఇండియా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడగా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.